RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 02.03.2024 | సంపుటి : 10 సంచిక : 232 | పేజీలు : 12 వెల: రూ. 4/- | Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

మేడిగడ్డను రిపేర్ చెయ్యండి

కాళేశ్వరాన్ని కాపాడండి.. బీఆర్ఎస్ డిమాండ్

బ్యారేజీలో చిన్న సమస్యను భూతద్దంలో చూపి రాజకీయం చేస్తున్నారు

మాపై కోపం ఉంటే కక్ష తీర్చుకోండి ● రాష్ట్రం, రైతులపై పగ వద్దు

కామధేనువు లాంటి కాళేశ్వరాన్ని కాపాడుకోవాలి ● మేడిగడ్డ సందర్శనలో కేటీఆర్

మహదేవ్‌పూర్(జనంసాక్షి): రైతులు, రాష్ట్రంపై పగ పట్టవద్దు.. పగ, కోపం ఉంటే రాజకీయంగా తమపై తీర్చుకుంటే ఇబ్బంది లేదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డకు సంబంధించి 1.6 కిలోమీటర్ల బరాజ్‌లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉందని తెలిపారు. ఇలాంటివి గతంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు మాట్లాడడం సరికాదు. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయి. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజ్‌లు వచ్చాయి. సాగర్, శ్రీశైలంలో వచ్చిన లీకేజ్‌లను తాము రాజకీయం చేయలేదు. నిపుణుల సలహాలు తీసుకుని మేడిగడ్డను పునరుద్ధరించాలని కోరుతున్నాం అని పేర్కొన్నారు. మేడిగడ్డలో చిన్న సమస్యను

మిగతా 2లో..

బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం:హరీశ్‌రావు

రైతుల కంటే రాజకీయ ప్రయోజనాలకే కాంగ్రెస్ ప్రాధాన్యత ఇస్తోందని ఆగ్రహం

మహదేవ్‌పూర్(జనంసాక్షి): రాష్ట్రంలో రైతు ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు.

మిగతా 2లో..

రైతు భరోసా అర్హులపై

రైతు, విద్యా కమిషన్‌లు

కౌలు రైతుల రక్షణపై అఖిలపక్ష సమావేశం

సామాజిక, పౌర సంఘాల ప్రతినిధులతో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్‌బ్యూరో(జనంసాక్షి): త్వరలోనే రాష్ట్రంలో రైతు కమిషన్, విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో విద్యా విధానం ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కమిషన్ నిర్ణయిస్తుందన్నారు. రైతులు, కౌలుదారుల సమస్యలు, సంక్షేమం, వ్యవసాయరంగ సంస్కరణలపై రైతు కమిషన్ సూచనలు ఇవ్వనుందని సీఎం తెలిపారు. సచివాలయంలో పలువురు సామాజిక, పౌర సంఘాల ప్రతినిధులతో సీఎం చర్చించారు. కౌలు రైతుల రక్షణపై అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అందరి సూచనలు తీసుకొని కౌలు రైతుల రక్షణకు చట్టం తీసుకొచ్చే ఆలోచనలో ఉన్నట్లు సీఎం తెలిపారు. పంట పెట్టుబడి కోసం రైతు భరోసా ఎవరికి ఇవ్వాలనే దానిపై విస్తృత చర్చ జరగాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. నిస్సహాయులకు, నిజమైన లబ్ధిదారులకు అవసరమైతే చెప్పిన దానికంటే ఎక్కువ సాయం చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో పంట మార్పిడి పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన

మిగతా 2లో..

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్టు ఆధారంగానే చర్యలు

కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించే ప్రసక్తే లేదు : మంత్రి ఉత్తమ్

హైదరాబాద్‌బ్యూరో(జనంసాక్షి): మేడిగడ్డ విషయంలో భారాస తీరు హాస్యాస్పదమని మంత్రి ఉత్తమ్‌కు మార్ రెడ్డి విమర్శించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. 'మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై సత్వర విచారణ జరగాలి. ప్రాజెక్టుల విషయంలో గత ప్రభుత్వం భారీ తప్పులు చేసింది. కమీషన్ల కోసం రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టింది. కొన్ని రిపోర్టులను ప్రభుత్వం ఇవ్వలేదని ఎన్డీఎస్ఏ పేర్కొంది. విజిలెన్స్ నివేదికపై న్యాయ సలహా తీసుకుని కేసులు నమోదు చేస్తాం' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. చలో మేడిగడ్డ బయ లుదేరిన బీఆర్ఎస్ కాన్వాయ్‌లోని ఓ బస్సు టైర్ పగడంతో చిన్న అపశృతి చోటు చేసుకుంది. ఈ ఘటనపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లా డుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళ్తున్న బస్సు టైర్ పగిలింది అని చూశా. కారు టైర్లు అన్నీ మిగిలి పోయాయి. ఇక షెడ్డుకు పోవాల్సిందే' అంటూ మంత్రి సెటైరికల్ కామెంట్స్ చేశారు. 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ కుంగిపోయిం దని.. తాము అధికారంలోకి వచ్చేవరకు కేసీఆర్ నోరు మెదపలేదన్నారు. నల్లగొండ సభలో ఏం మాట్లా డలని కేసీఆర్ వెళ్లారని ప్రశ్నించారు. తెలం గాణని నాశనం చేసి మళ్లీ ఇష్టారాజ్యంగా మాట్లాడుతు న్నారని

మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మా ణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిం చలేద న్నారు. మేడిగడ్డపై ఎన్‌డీఎస్ఏకు పూర్తిగా సహక రిస్తామని తెలిపారు. మేడిగడ్డ దగ్గరకి బ్యారేజీ తరలించేం దుకే తుమ్మిడిహెట్టి దగ్గర నీటి లభ్యత తక్కువ అని కేసీఆర్ చెప్పారని.. సీడబ్ల్యూసీ చెప్పిం దని కేసీఆర్ అబద్ధం చెప్పారని కేంద్రం చెప్తోందని అన్నారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక త్వరలో వస్తుందని.. బాధ్యుల పేర్లతో సహా నివేదిక వస్తుందని

మిగతా 2లో..

నిమిషం నిబంధన సడలింపు

5 నిమిషాల ఆలస్యానికి అనుమతి ● ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

హైదరాబాద్(జనంసాక్షి): ఇంటర్ పరీక్షల్లో నిమిషం నిబంధన కారణంగా కొందరు విద్యార్థులు పరీక్షలు రాయలేకపోతున్నారు. దీంతో తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఆ నిబంధనను సడలించింది.

మిగతా 10లో..

బెంగళూరులో భారీ పేలుడు

రామేశ్వరం కేఫ్‌లో పేలిన బాంబు ● 9 మందికి గాయాలు

బ్యాగులో ఉంచి పదార్థాలతో విస్ఫోటనం

రంగంలోకి దిగిన ఎన్ఐఏ ● అది బాంబు పేలుడే..

రామేశ్వరం కేఫ్ ఘటనపై సీఎం సిద్ధరామయ్య

బెంగళూరు(జనంసాక్షి): బెంగళూరులో భారీ పేలుడు సంభవించింది. ఒక్కసారి జరిగిన ఘటనతో నగరం ఉలిక్కిపడింది. రాజాజీనగర్ ప్రాంతంలోని రామేశ్వరం కేఫ్‌లో మధ్యాహ్న భోజనం సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ పేలుడులో 9 మందికి గాయాలయ్యాయి. వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. రెస్టారెంట్‌లోని ఓ బ్యాగ్‌లో ఉంచిన వస్తువుకు పేలుడు స్వభావం ఉందని, అది పేలిపోయి ఉంటుందని భావిస్తున్నారు. సమచారం అందుకున్న బాంబ్ స్క్వాడ్ సిబ్బంది స్పాట్ కు చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తు న్నారు. మరోవైపు.. నగరంలోని 44 ప్రైవేట్ పాఠశాలలకు శుక్రవారం ఉదయం ఇ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. పాఠశాల ఆవరణలో పేలుడు పదార్థాలు అమర్చినట్లు ఇ-మెయిల్ లో పేర్కొన్నారు. వైట్‌ఫీల్డ్, కోరమంగళ, బన్నేర్‌ఘట్టనగర్, యలహంక, సదాశివనగర్ సహా బాంబు

మిగతా 2లో..

రైతులకు దన్నుగా నిలవడమే ధ్యేయం

ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజనలోకి తిరిగి తెలంగాణ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌బ్యూరో(జనంసాక్షి): రైతులకు దన్నుగా నిలుస్తూ సాగు రంగాన్ని బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సాగు రంగంలోని ప్రతికూలతలు తట్టుకుంటూ రైతులకు రక్షణగా నిలిచేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎ ఫ్‌బీవై)లో రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చేరింది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పీఎంఎఫ్‌బీవై సీఈవో, కేంద్ర సంయుక్త కార్యదర్శి రితేష్ చౌహాన్ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పీఎంఎఫ్ బీవైలో 2016 నుంచి 2020 వరకు తెలంగాణ ఉన్న విషయం, ఆ తర్వాత నాటి ప్రభుత్వం దాని నుంచి ఉప సంహరించుకున్న తీరుపై చర్చ జరిగింది. పీఎంఎఫ్‌బీవైలోకి రాష్ట్ర ప్రభుత్వం తిరిగిచేరడంతో వచ్చే పంట కాలం నుంచి రైతులు ఈ పథకం నుంచి పంటల బీమా పొందనున్నారు. పీఎంఎఫ్ బీవైతో రైతులకు ప్రయోజనం కలుగుతుందని, పంటలు నష్టపోయినప్పుడు సకాలంలోనే పరిహారం అందుతుందని

మిగతా 10లో..

జహీరాబాద్ భారాసీ ఎంపీ జంప్

బీబీ పాటిల్ బీజేపీ తీర్థం

న్యూఢిల్లీ(జనంసాక్షి): పార్లమెంట్ ఎన్నికల ముంగిట బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. గులాబీ పార్టీకు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ రాజీనామా చేశారు. ఇప్పటికే నాగర్ కర్నూలు ఎంపి రాములు బిజెపిలో చేరారు. తాజాగా మరో ఎంపి చేరారు. ఢిల్లీలోని బీజేపీ జాతీయ కార్యాలయంలో కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సమక్షంలో ఎంపీ బీబీ పాటిల్ కాషాయ కండువా కప్పుకున్నారు. పార్టీ ప్రాథమిక

మిగతా 2లో..

ఎలివేటేడ్ కారిడార్లకు కేంద్రం అనుమతి

ఉత్తర తెలంగాణ దిశగా రవాణా మార్గాల అభివృద్ధికి మార్గం సుగమం

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ - కరీంనగర్ రాజీవ్ రహదారితో పాటు హైదరాబాద్ నాగ్పూర్ జాతీయ రహదారిపై ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతి ఇచ్చిన కేంద్ర రక్షణ శాఖ హైదరాబాద్లోని డిఫెన్స్ భూముల మీదుగా ఎలివేటేడ్ కారిడార్ల నిర్మాణానికి లైన్ క్లియర్ అయింది. ఇటీవలే ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి డిఫెన్స్ భూముల మీదుగా ఎలివేటేడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతించాలని లేఖను అందించారు. స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఎలివేటేడ్? కారిడార్ల నిర్మాణానికి శుక్రవారం ఉదయం అనుమతులు జారీ చేసింది. . ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోడీకి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, రక్షణ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎనిమిదేండ్లుగా అపరిష్కృతంగా

మిగతా 10లో..

దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చారు

కృష్ణాజలాలు సీమకు తరలించినా పట్టని కెసిఆర్

రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరుకే వెన్నుపోటు

కాంగ్రెస్ నేతల విమర్శలు

మహబూబ్‌నగర్(జనంసాక్షి): బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరు జిల్లాను తీవ్ర అన్యాయం చేశారని, కృష్ణాజలాలను ఆంధ్ర పాలకులు దోచుకుపోతుంటే దద్దమ్మలా కేసీఆర్ చూస్తుండిపోయారని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు వంశీచంద్ రెడ్డి విమర్శించారు. అధికారంలో ఉండగా ఒకనీతి, ఇప్పుడో నీతి అనుసరిస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మహబూబ్‌నగర్‌లో మీడియాతో

మిగతా 2లో..

గాజా ఘటనపై ప్రపంచ దేశాల ఆగ్రహం

సైనికులపై దాడి చేయడంతోనే కాల్పులు సమర్థించుకున్న ఇజ్రాయెల్

గాజా స్ట్రిప్ (జనంసాక్షి): గాజా నగరంలో మానవతా సాయం కోసం ఎదురు చూస్తున్న వారిపై గురువారం ఇజ్రాయెల్ దాడి చేయడాన్ని ప్రపంచ దేశాలు తప్పుపట్టాయి. ఈ దాడి కారణంగా ఒక్కసారిగా ప్రజలు ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీయడంతో జరిగిన తొక్కిసలాటలోనూ కొందరు చనిపోయారు. చాలా అంశాల్లో ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఉన్న దేశాలు కూడా ఈ ఘటనపై ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేశాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దీనిపై స్పందించారు. ఇలాంటి ఘటనలు కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలను మరింత జఠిలం చేస్తాయన్నారు. అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి

మిగతా 2లో..

ప్రధాని మోదీతో దీదీ భేటీ

మర్యాదపూర్వకంగా కలిశానని మమత వెల్లడి

కోల్‌కతా(జనంసాక్షి): బంగాల్ రాజధాని కోల్‌కతాలో ప్రధాని నరేంద్ర మోదీని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మర్యాదపూర్వకంగా కలిశారు కేవలం ప్రోటోకాల్ భేటీనే, ఎటువంటి రాజకీయ పరమైన చర్చలు ఈ సమావేశంలో జరగలేదు' అని సమావేశం అనంతరం ఆమె మీడియా ముఖంగా స్పష్టం చేశారు. మరోవైపు బంగాల్? సందేశ్ ఖాలీలో మహిళలపై జరిగిన వేధింపుల గురించి సంఘ సంస్కర్త రాజా రామ్మోహన్? రాయ్‌కు తెలిస్తే ఆయన ఆత్మ ఘోషించేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. హుగ్లీ జిల్లా ఆరంబాగ్‌లో జరిగిన ర్యాలీలో పాల్గొన్న

మిగతా 2లో..

ఈసారి ప్రచండభానుడే..

అత్యధిక ఉష్ణోగ్రతలు తప్పవంటున్న ఐఎండి

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఈ ఏడాది 2024 లో సూర్యుడు తన విశ్వరూపాన్ని చూపించనున్నాడు. చలికాలంలో వెచ్చదనాన్ని పంచాల్సిన భానుడు భగభగలాడిస్తున్నాడు. ఇందుకు సంకేతంగానే

మిగతా 2లో..

గ్యారెంటీలు గ్యారెంటీ

హామీలు అమలు చేసి చూపుతాం : డిప్యూటీ సీఎం భట్టి

ఖమ్మం(జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పిందే చేస్తాం.. చేయగలిగేదే చెప్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ముదిగొండ మండల సీతారాంపురం సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... తనను ఈ స్థాయిలో ఉంచింది మధిర నియోజకవర్గ ప్రజలే అని.. సీతారపురం గ్రామస్థులు చల్లగా ఉండాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని.. పనుల విషయంలో అధికారులు పర్యవేక్షణ తప్పని సరి అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యాంలో ఆరు గ్యారెంటీలు తప్పక అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో పేదలకు 2 వందల యూనిట్లు విద్యుత్, 5 వందలకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలిపిస్తున్నామన్నారు. పేదల కోసం రూ.10 లక్షలతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలుచేయ బోతున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గ ప్రజల ఓటుకు గౌరం తెచ్చే విధంగా పనిచేస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ప్రభుత్వంలో మంత్రులుగా

మిగతా 2లో..

కేంద్రంలోని కీలక పదవుల్లోకి

ప్రైవేటు రంగ నిపుణులు 25 మందికి అవకాశం

దిల్లీ(జనంసాక్షి): కేంద్ర ప్రభుత్వంలోని కీలక పదవుల్లోకి 25 మంది ప్రైవేటు రంగ నిపుణులు చేరనున్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ ఇటీవల ఈ నియామకాలకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో ముగ్గురు జాయింట్ సెక్రటరీలు, 22 డైరెక్టర్లు/ డిప్యూటీ సెక్రటరీలను నియమించాలని నిర్ణయించారు. ప్రభుత్వ పాలనను మెరుగు పరిచే ఉద్దేశంతో మోదీ సర్కారు

మిగతా 10లో..

JANAMSAKSHI DAILY

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
02.03.2024

బెంగళూరులో భారీ పేలుడు

బెదిరింపు వచ్చిన అన్ని పాఠశాలలకు బాంబు స్క్వాడ్‌లను పంపించారు. విద్యార్థులను, సిబ్బందిని వెంటనే పాఠశాల నుంచి ఖాళీ చేయించారు. మేము ఇ-మెయిల్ లో పేర్కొన్న విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. తనిఖీ చేసేందుకు అవసరం అయిన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అయితే ఇంకా అనుమానాస్పద వస్తువులను స్వాధీనం చేసుకోలేదని అని కర్ణాటక హోంమంత్రి జి పరమేశ్వర్ వెల్లడించారు. 24 గంటల్లో మెయిల్ పంపిన వారిని పట్టుకుంటామని, ఈ ఘటనను సైబర్ క్రైమ్ పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు ఉన్నతాధికారులు వివరించారు. టెక్నాలజీ హబ్ బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ లో జరిగిన ఘటనకు బాంబు పేలుడే కారణమని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య న్నారు. కేఫ్ ఆవరణలో ఒక కస్టమర్ వదిలివెళ్లిన బ్యాగ్‌లోని పేలుడు పదార్థమే ఇందుకు కారణమని, సిలెండర్ పేలుడు కాదని రామేశ్వరం కేఫ్ వ్యవస్థాపకుడు నాగరాజ్ తనకు తెలిపినట్టు చెప్పారు. ఈ ఘటనలో కేఫ్ సిబ్బంది ఒకరు గాయపడ్డారన్నారు. ఇది చాలా స్పష్టంగా బాంబు పేలుడు కేసుగా తెలుస్తోందని, దీనికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమాధానం చెప్పాలని తేజస్వి సూర్య డిమాండ్ చేశారు. బెంగళూరు సౌత్ నియోజకవర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లంచ్ సమయంలో జరిగిన పేలుడు ఘటనలో ముగ్గురు కేఫ్ సిబ్బంది సహా తొమ్మిది మంది గాయపడ్డారు. దీంతో ఘటనా స్థలికి పోలీసు టీమ్‌తో పాటు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) చేరుకుంది. ఫోరెన్సిక్ టీమ్ కూడా రంగంలోకి దిగింది. పేలుడు అనంతరం ఎలాంటి మంటలు చెలరేగకపోవడంతో గ్యాస్ సిలిండర్ పేలినట్టు కనబడటం లేదని చెబుతున్నారు. పేలుడుకు ఐఈడీనే కారణమా అనే విషయంపై శాంపిల్స్ సేకరిస్తున్నామని, కేఫ్‌లో ఉంచిన బ్యాంగులోనే ఐఈడీ ఉంచారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని కర్ణాటక పోలీస్ చీఫ్ అలోక్ మోహన్ తెలిపారు. దీనిపై హోం డిపార్ట్‌మెంట్ అధికారికంగా సమాచారం ఇస్తుందని చెప్పారు. కాగా, పది సెకెండ్ల వ్యవధిలో రెండు పేలుళ్లు జరిగిన తనకు సమాచారం వచ్చినట్టు కేఫ్ కో-వ్యవస్థాపకురాలు దివ్య రాఘవేంద్రరావు తెలిపారు. వంటగదిలో ఎలాంటి పేలుడు జరగలేదన్నారు. కస్టమర్స్ చేతులు వాష్ చేసుకునే ప్రాంతంలో పేలుడు జరిగిందని, బహుశా అక్కడ ఉంచిన బ్యాగ్‌లో పేలుడు పదార్థం ఉండొచ్చని చెప్పారు. గాయపడిన వ్యక్తులకు ఎలాంటి ప్రమాదం లేదని కూడా ఆమె తెలిపారు. కాగా, మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో పేలుడు జరగ్గానే అక్కడకు చేరుకున్నామని, నల్లటి పొగ కనిపించిందని, ఐదారుగురు గాయపడటంతో వారిని సమీప ఆసుపత్రికి తరలించారని సబరీష్ కుండలి అనే స్థానికుడు తెలిపారు.

అది బాంబు పేలుడే.. :సీఎం సిద్ధరామయ్య!

బెంగళూరు: కర్ణాటక రాజధాని బెంగళూరులో రామేశ్వరం కేఫ్‌లో చోటుచేసుకున్న పేలుడులో తొమ్మిది మంది గాయాలపాలయ్యారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ..అది బాంబు పేలుడేనని (ఐఈడీ) స్పష్టం చేశారు. ఓ వ్యక్తి కేఫ్‌లోకి వచ్చి ఓ బ్యాగు పెట్టి వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజీలో కనిపించిందన్నారు. బ్యాగులో ఉన్న వస్తువు పేలడంతోనే ఆ ఘటన జరిగిందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నప్పటికీ.. ఫోరెన్సిక్ బృందం నివేదిక కోసం వేచి చూస్తున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. 'రామేశ్వరం కేఫ్‌లో పేలుడు సంభవించినట్లు మధ్యాహ్నం 12.30కి సమాచారం వచ్చింది. అక్కడో బ్యాగు కూడా ఉంది. అది పేలుడు పదార్థం (ఐఈడీ) అని తెలిసింది. తక్కువ తీవ్రత కలిగిందని తెలుస్తోంది. కేఫ్‌లోకి వచ్చిన ఓ వ్యక్తి బ్యాగును అక్కడ పెట్టి కౌంటర్‌లో టోకెన్ తీసుకున్నాడు. పోలీసులు క్యాషియర్‌ను ప్రశ్నిస్తున్నారు' అని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. మైసూరులో విలేకరులతో మాట్లాడిన ఆయన.. పోలీసులు సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారన్నారు. ఈ ఘటనలో హోటల్ సిబ్బందితోసహా మొత్తం తొమ్మిది మందికి గాయాలయ్యాయని చెప్పారు. ఐఈడీ కారణంగానే ఆ పేలుడు సంభవించిందా అన్న విషయాన్ని నిర్ధరించేందుకు నమూనాలు సేకరిస్తున్నారని రాష్ట్ర హోంమంత్రి పరమేశ్వర వెల్లడించారు. గ్యాస్ లీక్ కారణంగా పేలుడు జరిగిందని వచ్చిన అనుమానాలను తోసిపుచ్చిన అగ్నిమాపక సిబ్బంది.. ఓ మహిళ హ్యాండ్‌బ్యాగ్ అక్కడ లభించిందన్నారు.కేఫ్‌లో పేలుడు విషయం తెలిసిన వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు మొదలుపెట్టారు. అగ్నిమాపక సిబ్బంది, జాతీయ దర్యాప్తు సంస్థ (ఔఎం)తోపాటు బాంబుస్క్వాడ్, ఐబీ, ఫోరెన్సిక్ నిపుణులూ రంగంలోకి దిగారు. మరోవైపు ఈ ఘటనపై కేఫ్ వ్యవస్థాపకుడు నాగరాజ్‌తో మాట్లాడినట్లు బెంగళూరు దక్షిణ ఎంపీ తేజస్వీ సూర్య తెలిపారు. గ్యాస్ సిలిండర్ వల్ల కాదని.. ఓ వినియోగదారుడు వదిలివెళ్లిన బ్యాగ్ వల్లే పేలుడు సంభవించిందని ఆయన తనకు తెలియజేసినట్లు చెప్పారు. ఇది బాంబు పేలుడు కేసేనని, దీనిపై సీఎం సమాధానం చెప్పాలని 'ఎక్స్' వేదికగా డిమాండ్ చేశారు.

దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చారు

మాట్లాడు తూ.. కృష్ణ బేసిన్ నీటిని పెన్నా బేసిన్‌కు ఆంధ్ర నాయకులు తీసుకుపోతున్నా కేసీఆర్ అడ్డుపడలేదని ఆరోపించారు. మూడేళ్ళలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారని, తొమ్మిదేళ్లయినా పనులు పూర్తి కాలేదన్నారు. ప్రాజెక్టు పొడవునా నాసిరకం పనులు జరుగుతున్నాయని, కేసీఆర్ దక్షిణ తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపించారని విమర్శించారు. కృష్ణా నదిలో తెలంగాణకు రావలసిన వాటాపై పోరాటం చేయలేదన్నారు. నాడు కేసీఆర్ స్థానంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే 299 టీఎంసీలకు బదులుగా 577 టీఎంసీల వాటా వచ్చేదన్నారు. కేసీఆర్ డిజైన్ చేసిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంగిపోయిందన్నారు. ఉత్తర తెలంగాణలో లక్షల కోట్ల అవినీతి చేసి మేడిగడ్డను బొందల గడ్డగా మార్చారని, దక్షిణ తెలంగాణను మోసం చేశారని వంశీచంద్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల ఆరున పాలమూరుకు రానున్నారు.. జిల్లా కేంద్రంలో బహిరంగసభ నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అధికారికంగా ప్రకటన ఇంకా రాకపోయినా పార్టీశ్రేణులు మాత్రం దాదాపుగా ఖరారు అయినట్లుగానే చెబుతున్నారు. ఇందుకోసం ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు స్థల పరిశీలన చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నిక ఉన్నందున ముఖ్యమంత్రి భారీ సభ నిర్వహించాలని నిర్ణయించిన ట్లు తెలిసింది. అదేరోజు ప్రముఖ పారిశ్రామిక వేత్త మన్నె జీవన్‌రెడ్డి, ఆయన అనుచరులు పెద్దఎత్తున సీఎం సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు సమాచారం. మరోవైపు సీఎం పర్యటన నేపథ్యంలో పోలీస్‌శాఖ అప్రమత్తమైంది. సభ నిర్వహించే స్థలం ఫైనల్ అయితే బందోబస్తు పరంగా చర్యలు తీసుకోకున్నారు.

ఈసారి ప్రచండభానుడే..

మార్చి చివర్లో రావాల్సిన ఎండలు ఫిబ్రవరి మొదట్లోనే వచ్చేశాయి. దీంతో రాబోయే రోజులు ఎలా గడుస్తాయోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో ఐఎండీ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఈ వేసవికాలంలో భానుడు తన ప్రతాపాన్నంతా చూపిస్తాడని పేర్కొంది. ఎల్‌నినో పరిస్థితులు బలహీనపడ్డ ప్పటికీ అవి ఇంకా చురుగ్గానే ఉన్నాయని, వాటి ప్రభావం మే వరకు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో మార్చి నుంచి మే వరకు పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. వాయువ్య ప్రాంతంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశం మొత్తం కఠినమైన వేసవిని ఎదుర్కొనే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. కోస్తా తీర భారతం, ఈశాన్య, పశ్చిమ, మధ్య, వాయువ్య ప్రాంతాలలో మార్చిలో నెలవారీ గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి. తూర్పు, తూర్పు-మధ్య భారతదేశంలోని చాలా ప్రాంతాలు, వాయువ్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణం నుంచి సాధారణం కంటే తక్కువ గరిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశం ఉంది. హిమాలయ ప్రాంతాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతల్లో మార్పులు ఉండకపోవచ్చని ఐఎండీ అంచనా వేసింది. దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ వేడిగాలులు వీచే అవకాశం ఉంది. బలహీనపడిని ఎల్‌నినో పరిస్థితులు మే వరకు కొనసాగుతాయని అధికారులు భావిస్తున్నారు. ఎల్‌నినో కారణంగా సాధారణం కంటే ఎక్కువ వేడి ఉంటుంది కాబట్టి ఈ ఏడాది సైతం ఎక్కువ ఎండలు ఉండవచ్చని తాము భావిస్తున్నట్లు ఐఎండీ డైరెక్టర్ జనరల్ మోహపాత్ర చెప్పారు.

రైతు భరోసా అర్హులపై రైతు, విద్యా కమిషన్‌లు

అవసరముందని, అన్ని పంటలు విస్తరించేలా రైతులు సరికొత్త విధానాలను అనుసరించాలన్నారు.రాష్ట్రంలో విద్యాలయాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలను ఒకే చోట ఉండేలా సుమారు 25 ఎకరాల్లో సమీకృత భవన సముదాయం నిర్మించనున్నట్లు చెప్పారు. పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో ఇంటిగ్రేటేడ్ క్యాంపస్ నెలకొల్పి దశల వారీగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామన్నా రు. అన్ని గురుకులాలు ఒకే చోట ఉండటం వల్ల కుల, మత వివక్ష తొలగడంతో పాటు విద్యార్థుల్లో ప్రతిభా పాఠవాలు, పోటీతత్వం పెరుగుతాయన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం హయాంలో ఏర్పడిన చిక్కుముడులు తొలగించి ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రూప్ 1, మెగా డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదలయ్యాయని యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ ద్వారా నియామకాలు చేపడతామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్?ను పునరుద్ధరించామని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు ప్రజా భవన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్న రేవంత్ రెడ్డి, ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించినట్లు వివరించారు. మహిళలు, నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేశామని రైతులు, నిరుద్యోగులకు ప్రయోజనాలు చేకూరేలా మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, యోగేంద్ర యాదవ్, కోదండరాం, హరగోపాల్, విశ్వేశ్వర్ రావు, రమ మేల్కొటే, రియాజ్, పురుషోత్తం, గాదె ఇన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్టు ఆధారంగానే చర్యలు

తెలిపారు. నివేదిక అనుగుణంగా బాధ్యులపై చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల రోజున ఏపీ ప్రభుత్వం సాగర్‌పై పోలీసులను మోహరించిన విషయాన్ని ఉత్తమ్‌కుమార్ రెడ్డి గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత నదీ జలాల విషయంలో తెలంగాణకు న్యాయం జరుగుతుందని అంతా ఆశించామని, అయితే రోజుకు 3 టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలించుకు వెళుతుందని ఆరోపించారు. పదేళ్ల పాటు ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 219 టీఎంసీలకు గత బీఆర్ఎస్ సర్కార్ ఒప్పుకుందని వివరించారు. బీఆర్ఎస్ పాలకులది అవగాహన లోపమో, అసమర్థతో అర్థం కావడం లేదని మంత్రి ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో 70 శాతం హక్కు పొందేందుకు తెలంగాణకు పూర్తి అర్హత ఉందని చెప్పారు. కానీ 512:219 టీఎంసీల కేటాయింపును ఏపీ శాశ్వతం చేస్తోందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, స్వతంత్ర భారతంలో ఎప్పుడూ జరగలేదని విమర్శించారు. ఈ క్రమంలోనే కేసీఆర్? చాలా గొప్పవారని ఏపీ అసెంబ్లీలో జగన్? పొగిడారని, తెలంగాణ జలాలను సైతం ఏపీకి ఇస్తున్నారని జగన్? చెప్పారని ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.కాగా ఉమ్మడి నీటి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదని ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం తీర్మానం చేసిన విషయం తెలిసిందే. ఈ తీర్మానం తాజాగా కేంద్ర జల్?శక్తి శాఖకు చేరింది. కృష్ణా జలాలపై చేసిన తీర్మానం నేపథ్యంలో నీటి పారుదల శాఖ కార్యదర్శి కేఆర్ఎంబీకి లేఖ రాయగా, ఈ మేరకు కేఆర్?ఎంబీ కేంద్ర జల వనరుల శాఖ సంయుక్త కార్యదర్శికి లేఖ రాసింది.కృష్ణా ప్రాజెక్టులు, కేఆర్ఎంబీ సంబంధిత అంశాలపై ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం తరఫున నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్?కుమార్? రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. పవర్ పాయింట్ ద్వారా ఆ విషయాలను శాసనసభ్యుల వివరించారు. షరతులు అంగీకరించకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు అప్పగించే ప్రసక్తే లేదని మంత్రి తేల్చి చెప్పారు.

మేడిగడ్డను రిపేర్ చెయ్యండి

భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టే నిష్ఫలమైందని, దీని ద్వారా రూ. లక్ష కోట్లు కొట్టుకుపోయాయని దుష్ప్రచారం చేయడం సరికాదు. తమపై ఏదైనా కోపం, రాజకీయ వైరం ఉంటే తీర్చుకోండి. మేడిగడ్డను మరమ్మతులు చేయొచ్చని నిపుణులు చెప్పారు. అధికారులు, నిపుణులతో కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. వరదలు వచ్చేలోగా మేడిగడ్డలో దిద్దుబాటు చర్యలు చేపట్టి, దాన్ని సురక్షితమైన స్థితికి తేవాలన్నారు. మేడిగడ్డ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. సాగునీరు లేక ఇప్పటికే కరీంనగర్‌తో పాటు ఇతర జిల్లాల్లోనూ పంటలు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయి. వానాకాలం లోగా రిపేర్లు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

కామధేనువు లాంటి కాళేశ్వరాన్ని కాపాడుకోవాలి : కేటీఆర్

రాబోయే రోజుల్లో పంటలు ఎండిపోకూడదంటే.. కామధేనువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడుకోవాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. మేడిగడ్డలో కుంగిన మూడు పిల్లలను సరి చేయకుండా.. కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని కేటీఆర్ మండిపడ్డారు. అన్నారం బరాజ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ నాయకులు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు వాస్తవాలు తెలియజేసేందుకు చలో మేడిగడ్డ పర్యటనకు వచ్చామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా మేడిగడ్డ, అన్నారం బరాజ్‌ను సందర్శించాం. కాళేశ్వరం ప్రాజెక్టు యొక్క సమగ్ర స్వరూపాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా తెలియజేస్తామని పేర్కొన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మేడిగడ్డ బరాజ్ అన్నట్టు కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మూడు బరాజ్‌లు, 15 రిజర్వాయర్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 273 కిలోమీటర్ల టన్నెల్స్, 1500 కిలోమీటర్ల కెనాల్స్ కలిపితే కాళేశ్వరం అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లాభం జరగబోయే ఆయకట్టు రైతాంగానికి వాస్తవాలు చెప్పాల్సిన అసవరం ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం. 1.6 కి.మీ. మేడిగడ్డ బరాజ్‌లో 83 పిల్లర్లు ఉన్నాయి. అందులో మూడు పిల్లర్లు వద్ద సమస్య వస్తే మొత్తం కాళేశ్వరం వృథా అయిందని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గంగా ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల పక్షాన ప్రధాన ప్రతిపక్షంగా పోరాడుతాం. మేడిగడ్డ బరాజ్‌కు మరమ్మతులు చేసి నీళ్లు విడుదల చేయాలి. బీఆర్ఎస్‌పై బురద జల్లాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని కేటీఆర్ పేర్కొన్నారు.

గ్యారెంటీలు గ్యారెంటీ

కంకణ బద్ధులై పనిచేస్తున్నామన్నారు. ఉద్యోగులను గత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని... కాంగ్రెస్ ప్రభుత్వం వారిని తిరిగి ఆదుకుంటుందని తెలిపారు. ప్రతి మాట.. ప్రతి వాగ్దానం నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలను అందజేస్తామన్నారు. నిరుద్యోగులు గత ప్రభుత్వంలో ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడ్డారన్నారు. రూ.2.75 కోట్ల బడ్జెట్ రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కరించాలనే ఉదేశ్యంతో ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అతికొద్ది రోజుల్లోనే గ్రూప్ 1నోటిఏ ్కేషన్ కూడా విడుదల చేశామన్నారు. రాష్ట్రంలో ప్రతి బిడ్డ చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనేదే ఈ ప్రభుత్వా లక్ష్యమన్నారు. ఈ రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాట.. ప్రతి వాగ్దానం నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఎవరిని మోసం చేయాలని ఆలోచన తమకు లేదన్నారు. పదేళ్లు ప్రజలకు భ్రమలు కల్పించి పబ్బం కడుపుకోవాలనే ఆలోచన అంతకన్నా లేదన్నారు. వందేళ్ళ చరిత్ర కలిగిన ఈ పార్టీ మరో వందేళ్లు రాష్ట్రాన్ని, దేశాన్ని పాలన సాగించి ప్రజలకు అందగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి పాలన సాగిస్తే రానున్న రోజులు ఇంటికి పంపిస్తారని.. ప్రజలకు అంకితమై పని చేయాలన్నది కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

జహీరాబాద్ భారాస ఎంపీ జంప్

సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు పంపించారు. ఆయన బీజేపీలో చేరడంతో సంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 2014, 2019 ఎన్నికల్లో రెండుసార్లు పాటిల్ ఎంపీగా గెలుపొందారు. గత కొంతకాలంగా బీఆర్ఎస్ హై కమాండ్‌పై బీబీపాటిల్ అసంతృప్తితో ఉన్నారు. కేసీఆర్ తీరుపై కూడా ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కాషాయ పార్టీలో చేరితేనే తనకు రాజకీయంగా భవిష్యత్తు ఉంటుందని భావించిన బీబీపాటిల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కాగా.. బీబీ పాటిల్ బీజేపీలో చేరడంపై ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ స్పందించారు. బీబీ పాటిల్ బీజేపీలో చేరడాన్ని స్వాగతిస్తున్నానని లక్ష్మణ్ అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి మోడల్ నచ్చి నేతలు బీజేపీలో చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నుంచి రోజుకో వికెట్ కోల్పోతుందని చెప్పారు. ఆ పార్టీ రెక్కలు తెగిన పక్షిలా తయారైందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు బయటకు కత్తులు దుస్తున్నట్లు నటిస్తూ బీజేపీ బలోపేతన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. రెండు పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బీజేపీ బలోపేతన్ని అడ్డుకోలేవని చెప్పారు.

గాజా ఘటనపై ప్రపంచ దేశాల ఆగ్రహం

మాథ్యూ మిల్లర్ మాట్లాడుతూ దీనిపై అదనపు సమాచారం పంపించాలని తాము కోరినట్లు వెల్లడించారు. ఈ ఘటనకు బాధ్యులు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు.ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ 'ఆహారం కోసం వచ్చిన ప్రజలపై కాల్పులు జరపడాన్ని ఏమాత్రం సమర్థించుకోలేరు' అని అన్నారు. పెద్ద ఎత్తున పాలస్తీనా వాసులు ఆహార కొరత, అనారోగ్యంతో బాధపడుతున్నారన్నారు. అంతర్జాతీయ చట్టాలకు ఇజ్రాయెల్ కట్టుబడి ఉండటంతోపాటు.. సాయం ట్రక్కులను వెళ్లనీయాలన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానియేల్ మేక్రాన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. పౌరులను ఇజ్రాయెల్ సైన్యం లక్ష్యంగా చేసుకుందని మండిపడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టెల్‌అవీవ్ చర్య ఏమాత్రం ఆమోద యోగ్యం కాదని ఐరోపా సమాఖ్య పేర్కొంది. ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెర్రస్ ఇజ్రాయెల్ చర్యను ఖండించారు. గాజా వాసులకు తక్షణమే సాయం అందించాలని ఆయన ప్రతినిధి తెలిపారు. అక్కడ దాదాపు వారం రోజుల నుంచి తమ సిబ్బంది పనిచేయలేకపోతున్నారన్నారు.తుర్కియే ప్రభుత్వం స్పందిస్తూ.. మానవత్వంపై పాల్పడ్డ నేరంగా దీనిని అభివర్ణించింది. "ఇజ్రాయెల్ ఉద్దేశపూర్వకంగానే అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొంది" అని ఆ దేశ విదేశాంగశాఖ పేర్కొంది. టెల్‌అవీవ్‌తో ఉన్న ఆయుధ కొనుగోలు ఒప్పందాలను సస్పెండ్ చేస్తున్నట్లు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ప్రకటించారు. గాజాలో చర్యలను నరమేధంగా అభివర్ణించారు. "ఆహారం అడిగిన 100 మందిని మీరు చంపారు నెతన్యాహు" అని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఖతార్, సౌదీ దేశాలు కూడా టెల్‌అవీవ్ తీరును తప్పుపట్టాయి.ఈ ఘటనను ఇజ్రాయెల్ ధ్రువీకరించింది. అయితే సైనికులపై దాడి చేసేందుకు ప్రయత్నించడంతో కాల్పులు జరపాల్సి వచ్చిందని వివరణ ఇచ్చింది. ఆహారం కోసం జరిగిన తోపులాట, తొక్కిసలాటతోపాటు జనంపై నుంచి ట్రక్కులు వెళ్లడంతో డజన్ల మంది మరణించారని పేర్కొంది. జనాన్ని చెదరగొట్టేందుకు సైన్యం కాల్పులు జరిపిందని, దీంతో చాలా మంది కార్ల కింద దాక్కున్నారని, తూటాల వర్షం నిలిచిపోయాక మళ్లీ ఆహార సంచుల కోసం ఎగబడ్డారని, దీంతో మరోసారి కాల్పులు జరిగాయని ప్రత్యక్ష సాక్షులు వివరించారు. ఈ ఘటనను మారణ హోమంగా గాజా ఆరోగ్యశాఖ పేర్కొంది.

మోదీతో దీదీ భేటీ

ఆయన, అధికార తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. సందేశ్‌ఖాలీలో సోదరీమణులకు టీఎంసీ ఏం చేసిందో దేశం మొత్తం చూసిందంటూ ప్రధాని విమర్శించారు. ఈ ఘటనపై ఇప్పటి వరకూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎందుకు స్పందించలేదన్న ఆయన సందేశ్‌ఖాలీ నిందితుడు షాజహాన్ షేక్ తన పరిధులను దాటాడని దుయ్యబట్టారు. కానీ బీజేపీ నేతలు సందేశ్‌ఖాలీ మహిళల గౌరవం కోసం పోరాడారని వెల్లడించారు.'టీఎంసీ ప్రభుత్వం పేదలు, రైతులు, యువత, మహిళల సాధికారతకు అతిపెద్ద అడ్డంకిగా ఉంది. ఈ నాలుగు వర్గాలు సాధికారత సాధించనంత వరకు బంగాల్ అభివృద్ధి చెందదు. బీజేపీ ప్రభుత్వమే లోక్‌సభ, శాసనసభల్లో మహిళలకు కోటా కల్పించింది.

మేడిగడ్డను సరిచేయండి:నిరంజన్‌రెడ్డి

మహదేవ్‌పూర్(జనంసాక్షి):కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బరాజ్‌లో కుంగింది మూడు పిల్లర్లు మాత్రమే అని, వాటిని సరిచేసి వ్యవసాయానికి నీళ్లు ఇవ్వాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. వ్యవసాయాన్ని రాజకీయాలతో ముడిపెట్టి.. రైతుల పొలాలను ఎండబెట్టొద్దు.. రైతాంగం ఉసురు పోసుకోవద్దు అని నిరంజన్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ బరాజ్ సందర్శన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.మేడిగడ్డ బరాజ్ విషయంలో తప్పులు జరిగి ఉంటే ఉన్నతస్థాయి విచారణ జరిపి శిక్షలు

రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరుకే వెన్నుపోటు

- కృష్ణాజలాలు సీమకు తరలించినా పట్టని కెసిఆర్
- కాంగ్రెస్ నేత వంశీచంద్ రెడ్డి ఘాటు విమర్శలు

మహబూబ్‌నగర్, మార్చి 1 (జనంసాక్షి) : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరు జిల్లాను తీవ్ర అన్యాయం చేశారని, కృష్ణాజలాలను ఆంధ్ర పాలకులు దోచుకుపోతుంటే దద్దమ్మలా కేసీఆర్ చూస్తుండిపోయారని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు వంశీచంద్ రెడ్డి విమర్శించారు. అధికారంలో ఉండగా ఒకనీతి, ఇప్పుడో నీతి అనుసరిస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మహబూబ్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కృష్ణ బేసిన్ నీటిని పెన్నా బేసిన్‌కు ఆంధ్ర నాయకులు తీసుకుపోతున్నా కేసీఆర్ అడ్డుపడలేదని ఆరోపించారు. మూడేళ్ళలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారని, తొమ్మిదేళ్లయినా పనులు పూర్తి కాలేదన్నారు. ప్రాజెక్టు పొడవునా నాసిరకం పనులు జరుగుతున్నాయని, కేసీఆర్ దక్షిణ తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపించారని విమర్శించారు. కృష్ణా నదిలో తెలంగాణకు రావలసిన వాటాపై పోరాటం చేయలేదన్నారు. నాడు కేసీఆర్ స్థానంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే 299 టీఎంసీలకు బదులుగా 577 టీఎంసీల వాటా వచ్చేదన్నారు. కేసీఆర్ డిజైన్ చేసిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంగిపోయిందన్నారు. ఉత్తర తెలంగాణలో లక్షల కోట్ల అవినీతి చేసి మేడిగడ్డను బొందల గడ్డగా మార్చారని, దక్షిణ తెలంగాణను మోసం చేశారని వంశీచంద్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల ఆరున పాలమూరుకు రానున్నారు.. జిల్లా కేంద్రంలో బహిరంగసభ నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అధికారికంగా ప్రకటన ఇంకా రాకపోయినా పార్టీశ్రేణులు మాత్రం దాదాపుగా ఖరారు అయినట్లుగానే చెబుతున్నారు. ఇందుకోసం ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు స్థల పరిశీలన చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నిక ఉన్నందున ముఖ్యమంత్రి భారీ సభ నిర్వహించాలని నిర్ణయించిన ట్లు తెలిసింది. అదేరోజు ప్రముఖ పారిశ్రామిక వేత్త మన్నె జీవన్‌రెడ్డి, ఆయన అనుచరులు పెద్దఎత్తున సీఎం సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు సమాచారం. మరోవైపు సీఎం పర్యటన నేపథ్యంలో పోలీస్‌శాఖ అప్రమత్తమైంది. సభ నిర్వహించే స్థలం ఫైనల్ అయితే బందోబస్తు పరంగా చర్యలు తీసుకోకున్నారు.

తెలుగు సాహితీ వనం కథా పురస్కారాలు - 2024 ఫలితాలు వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) : తెలుగు సాహితీ వనం కథా పురస్కారాలు - 2024 కోసం నిర్వహించిన కథల పోటీ ఫలితాలను తెలుగు సాహితీ వనం టీమ్ సభ్యులు ప్రకటించారు. ఈపోటీకి రచయితల నుంచి సుమారు 150 కథలు వచ్చాయని, నలుగురు సభ్యుల ప్రాథమిక వడపోత అనంతరం శ్రీ ఆడెపు లక్ష్మీపతి, శ్రీ సత్యాజీ కథలను పరిశీలించి, పురస్కార కథలను ఎంపిక చేశారమని తెలిపారు. విజేతలు నలుగురికీ జూలై నెలలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే తెలుగు సాహితీ వనం ఏడవ వార్షికోత్సవ సభలో పురస్కారాలు అందజేస్తామని, రూ. 2116 నగదు బహుమతితో పాటు సభ ముఖ్య అతిథులచే సన్మానం ఉంటుందని తెలిపారు. విజేతలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరై పురస్కారాన్ని తీసుకోవాలని కోరారు. ఈ కథల ఎంపికలో ఆడెపు లక్ష్మిపతి, సత్యాజీ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారని తెలిపారు.

పురస్కార గ్రహీతలు : డా. ఎం. సుగుణారావు -విశాఖపట్నం(స్పర్శ), ఎం. సూర్య ప్రసాదరావు - ఖమ్మం(పంచప్రాణాలు) పులిపాక సీతాలక్ష్మి -గుంటూరు(మనసెరిగిన అత్తగారు), సుధాకళ్యాణి ఆచంట - సికింద్రాబాద్ (జనులా పుత్రుని పొగడగ),

పురస్కార ప్రదాతలు : డా. విజయలక్ష్మి పండిట్, డా. గడ్డం శ్యామల, డా. పాతూరి అన్నపూర్ణ, శ్రీనివాస్ తొడుపునూరి

వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ దృక్పథం పెంపు

- మంచిర్యాల డిఇఓ ఎస్.యాదయ్య

మంచిర్యాల, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) : వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని డిఇఓ ఎస్ యాదయ్య, ఎంఇఓ జె పోచయ్యలు తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని మదర్ థెరిస్సా ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించి,విద్యార్థుల ప్రదర్శనలు తిలకించారు. ఈ కార్యక్రమానికి పొన్నారం పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు పి శ్రీనివాస్, రాంపాల్ రెడ్డి లు వ్యవహరించారు. అనంతరం హయ్యర్, ప్రైమరీ విభాగాల్లో ఉత్తమ ప్రదర్శనలకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే భువనేశ్వరి ఎన్జీవో, కరస్పాండెంట్ కె దేవరాజ్ మాధవన్ ఎన్జీవో, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా జరగాలి

- జాతర విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి
- జాతరలో పరిశుభ్రత పై దృష్టి పెట్టాలి
- ప్రజాప్రతినిధులను, అధికారులను ఆదేశించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి, మార్చి 01 (జనంసాక్షి) : శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా జరగాలని, జాతర విజయవంతానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశించారు. ఈనెల 7 నుండి 11 వరకు జరిగే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల విజయవంతానికి శుక్రవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ మేరకు భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అనారోగ్యంతో వచ్చే భక్తులకు మందులు అందజేసి, వైద్యులతో పాటు వైద్య సిబ్బంది, 108 వాహనాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. భక్తులకు తాగునీరు 24 గంటలు అందించాలన్నారు. ఆలయం లోపల, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. నిరంతర అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం 24 గంటలు బస్సులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బావుల వద్ద కంచెలు, పెయింట్ వేసి ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. బెల్ట్ షాపులను మూసివేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. చలువ పందిళ్ళు, భక్తుల రద్దీ దృష్ట్యా ప్రసాదం కౌంటర్లు అదనంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం 32 సీసీ కెమెరాలతో బ్రహ్మోత్సవాల పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. వీఐపీ దర్శనాల కోసం ఒక్కరికీ 1000 రూపాయలు చెల్లించాలని అన్నారు. అనంతరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ సెక్రెటరీ బొబ్బల రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంగాల మల్లారెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఆర్డిఓ డివిఎస్ వెంకన్న, వర్ధన్నపేట ఎసిపి అంబటి నరసయ్య, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపీడీవో రాములు, ఈఓ లక్ష్మీ ప్రసన్న, పాలకుర్తి, దేవరుప్పుల ఎస్ఐలు మోదం సాయి ప్రసన్న కుమార్, నక్కల చెన్నకేశవులు తో పాటు వివిధ శాఖల డీఈలు, ఏఈలు జీవన్ కుమార్, సంధ్య, శ్రీనివాస్, ప్రశాంతి, రణధీర్ రావు, ఎక్సైజ్ శాఖ సిఐ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌ఫోర్స్ విమానంలో సాంకేతిక లోపం

- రెండుగంటలపాటు ఆకాశంలో చక్కర్లు

హైదరాబాద్, మార్చి1 (జనంసాక్షి) : నగరంలో షాకింగ్ పరిణామం చోటు చేసుకుంది. టెక్నికల్ సమస్య తలెత్తడంతో ఓ విమానం ల్యాండింగ్ సంక్లిష్టంగా మారింది. దాదాపు అరగంట ఉత్కంఠ తర్వాత విమానం సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. బేగంపేట విమానాశ్రయం పరిసరాల్లో దాదాపు అరగంటపాటు చక్కర్లు కొట్టిన తర్వాత సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానానికి ఈ పరిస్థితి ఎదురైంది. విమానం పైలెట్లు ఎమర్జెన్సీ ల్యాండింగ్ కోసం విశ్వప్రయత్నాలు చేసి చివరికి విజయవంత మయ్యారు. కాగా ల్యాండింగ్ కోసం ప్రయత్నిస్తుండగా టైర్లలో ఈ సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో ఫ్లైట్ ల్యాండింగ్ విషయంలో కొద్దిసేపు ఉత్కంఠ కొనసాగుతోంది.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

- బిజెఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ బ్యూరో, మార్చ్ 1 (జనంసాక్షి) : జర్నలిస్టుల సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రాబోయే అసెంబ్లీ సమావే శాలలో జర్నలిస్టుల సమ స్యలపై బిజెపి తరపున పోరాటం చేస్తామని బిజె ఎల్పీ నేత నిర్మల్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం టియుడబ్ల్యూజె ఐజేయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొండూరి రవీందర్, వెంక గారి భూమయ్య ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బిజె ఎల్పీ నేతగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యోగేష్ శర్మ, జిల్లా ఉపాధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్, గుమ్ముల అశోక్, దాసరి వేణుగోపాల్, మనోజ్, జిల్లా సహ కార్యదర్శిని పోశెట్టి, కార్యవర్గ సభ్యులు రవి కుమార్, ప్రసాద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్కార్‌కు చిప్పచేతికిచ్చిన బిఆర్ఎస్

- కాళేశ్వరంపై విమర్శలే తప్ప చర్యలేవీ?
- మాజీ ఎంపీ, బిజెపి నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, మార్చి1 (జనంసాక్షి) : కొత్త ప్రభుత్వం చేతిలో బీఆర్ఎస్ సర్కార్ చిప్ప పెట్టిపోయిందని, బీజేపీ నేత కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఎఫ్ఆర్‌బీఎం పరిధి మించిపోయినా కొత్తగా అప్పు తీసుకునేందుకు మోదీ అవకాశం ఇచ్చారని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా నడుస్తోందంటే కారణం ప్రధానేనని, పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకి ఓటేయాలని మేము గర్వంగా అడుగుతామన్నారు. కాళేశ్వరంపై చర్చ చేస్తున్నారు.. కానీ చర్యలు తీసుకోవడం లేదని, కాళేశ్వరం మొత్తం వదిలేసి కేవలం మేడిగడ్డను పట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌ను కాపాడుతోందని, బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తులు ఉండవని.. మేము ఎవరితోనూ పొత్తు పెట్టుకోమని కొండా విశ్వేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. గ్రామీణ అభివృద్ధి కూడా మోదీ వల్లనే జరుగుతోందని, రూ. 9 వేల కోట్ల అప్పు ఇవ్వలేకపోతే రాష్ట్రం చీకట్లోకి వెళ్ళేదని కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు. కాంగ్రెస్ వాళు ళ రాహుల్ గాంధీకి ఓటేయాలని అడగలేరని, తెలంగాణలో బీజేపీకి ఎక్కువ సీట్లు ఇస్తే నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుందన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డి ని కలిస్తే కాంగ్రెస్‌లో చేరతున్నారని దుష్ప్రచారం చేశారని, సీఎం, మంత్రులు మోదీని కలిసినందున.. వారు కూడా బీజేపీలో చేరతారా? అని ప్రశ్నించారు. చేవెళ్లలో బీజేపీ 2 లక్షల మెజారిటీ ఓట్లతో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతల మాటలను ఆ పార్టీ అధిష్టానం వినడం లేదని, కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని అంటున్నా.. కాంగ్రెస్ జాతీయ నాయకత్వం ఒప్పుకోవడం లేదన్నారు. తనకు చేవెళ్ళ టికెట్ వచ్చినా.. రాకపోయినా పార్టీ కోసం పనిచేస్తానని.. టికెట్ ఇస్తామని తనకు కూడా ఎవరూ ఎలాంటి గ్యారెంటీ ఇవ్వలేదని కొండా విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. 65 శాతం మంది ముస్లింలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పథకాలతో లబ్ది చేకూరుతుందని విశ్వేశ్వరరెడ్డి వ్యాఖ్యానించారు.

'పది' పరీక్షలకు సన్నద్ధం

నిజామాబాద్, మార్చి1 (జనంసాక్షి) : ప్రత్యేక శ్రద్ధపెడితే తప్ప ఈ యేడాది పదిగండం విద్యార్థులు గట్టెక్కడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్యార్థులను అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నామని డీఈవో అన్నారు. జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల కోసం విద్యార్థులను అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అయితే కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉంది. ఎక్కడైతే ఉపాధ్యాయులు లేరో అక్కడికి ఇతర పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను కేటాయిస్తున్నాం. విద్యా వలంటీర్ల నియామకం విషయంలో ప్రభుత్వ ఆదేశాల కోసం చూస్తున్నామని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యేలా కసరత్తు చేస్తున్నామన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల చదువులు వెనకబడ్డాయి. గతంలో కరోనా కారణంగా పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహించకుండానే పాస్ చేశారు. అయితే ఈ విద్యాసంవత్సరం మాత్రం పదో తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలో పదో తరగతి విద్యార్థులు మాత్రం ఇంకా సిలబస్ పూర్తికాకపోవడం, పరీక్షలకు ఇంకా రెండు నెలల గడువే ఉండడంతో ఏవిధంగా పాస్ అవుతామోనన్న ఆందోళన చెందుతున్నారు. దసరా సెలవులు, ముందస్తు సంక్రాంతి సెలవులతో చదువులు అంతంతమాత్రంగానే జరిగాయి. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీల నేపథ్యంలో వార్షిక పరీక్షల షెడ్యూల్ సమీపిస్తున్న వేళ ఫలితాలు ఏవిధంగా వస్తాయోనన్న ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు. కరోనా కారణంగా జూన్ 1న మొదలుకావాల్సిన విద్యాసంవత్సరం ఆన్‌లైన్ బోధనకు పరిమితైంది. ఉపాధ్యాయులు బదిలీలతో బిజీగా ఉండడంతో బోధన అంత సవ్యంగా జరగలేదు. బదిలీలు, ముందస్తు సంక్రాంతి సెలవులతో దాదాపు నెలపాటు విద్యార్థులు విద్యాబోధనకు దూరంగా ఉండగా జనవరిలోనే పూర్తి కావాల్సిన సిలబస్ ఇంకా పూర్తికాలేదు. 70 శా తం కూడా సిలబస్ పూర్తికాక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వార్షిక పరీక్షల గడువు సమీపిస్తున్న వేళ అటు విద్యాశాఖ, ఇటు జిల్లా యంత్రాంగం పదో తరగతివిద్యార్థుల విషయంలో ఎలా ముందుకు వెళతారన్న ఆందోళన నెలకొంది.

ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ కాళేశ్వరం

- కుంగిన పిల్లర్లను సరిచేయడమే సాంకేతికత
- నీటిని ఉపయోగించుకకుండా విమర్శలు సరికాదు
- మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చి1 (జనంసాక్షి) : ప్రపంచంలోనే అతి గొప్ప లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. 5 వందలు 6 వందలు మీటర్ల లోతునుంచి నీళ్లను లిఫ్ట్ చేసే గొప్ప పథకం అని.. ప్రాజెక్టులు పూర్తి చేసి వలసలు ఆపినట్లు తెలిపారు. 86 పిలర్లలో 3 పిలర్లు కుంగాయని.. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులో కూడా సంకేతిక లోపాలు ఉంటాయి సరిదిద్దుకోవాలంటూ కోరారు. కాంగ్రెస్‌కి కౌంటర్‌గా చలో మేడిగడ్డ చేపట్టింది బీఆర్ఎస్. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి మేడిగడ్డకు బయల్దేరి వెళ్లింది బీఆర్ఎస్ బృందం. కేటీఆర్, హరీష్‌తోపాటు రెండు వందల మందికి పైగా ముఖ్యనేతలు, ఇరిగేషన్ నిపుణులు ఈ టీమ్‌లో ఉన్నారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను పరిశీలించనున్న బీఆర్ఎస్ బృందం.. అక్కడే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ..కాళేశ్వరంలో మొత్తం196 స్కీంలు.. ఉన్నాయి మూడు పిలర్లు కుంగితే భూతద్దంలో పెట్టి చూస్తున్నారన్నారు. కల్వకుర్తి ప్రాజెక్టు అసంపూర్తిగా ఉన్నా తామెన్నడు బ్లేమ్ చేయలేదన్నారు. కడియం ప్రాజెక్టు రెండు మార్లు తెగిందని.. అలా అని ఇప్పుడు మెడిగడ్డ కేవలం కుంగింది.. తెగలేదంటూ వివరించారు. రాజకీయాల కోసం రాజకీయ పబ్బం గడపడానికి రైతులను ఫణంగా పెట్టొద్దన్నారు. వచ్చే వర్ష కాలం కల్లా సుందిళ్ళ, అన్నారం, ఎల్లంపల్లి, కొండపోచమ్మ, మల్లన్న సాగర్లో నీటిని నింపాలంటూ డిమాండ్ చేశారు. గతం లో 40 ఏండ్లు అయినా ఒక్కో దగ్గర ప్రాజెక్టులు పూర్తి కాలేదు.. కానీ తాము కాళేశ్వరం మూడు ఏండ్లలో పూర్తి చేసినట్లు తెలిపారు. రైతు బంధు గతి లేదు ఇప్పటికి మూడు సార్లు పెండింగ్ లో పెట్టారంటూ కాంగ్రెస్‌పై ఫైర్ అయ్యారు. నిజాలను నిగ్గుతేల్చి.. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడమే తమ లక్ష్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డ పర్యటనకు ముందు కేటీఆర్ తెలంగాణ భవన్ దగ్గర మాట్లాడారు. మేడిగడ్డను కూల్చాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందంటూ పేర్కొన్నారు. రిపేర్లు చేస్తే సరిపోయేదానికి ఇంత రాద్ధాంతం ఎందుకు? వర్షాకాలంలో ప్రాజెక్ట్ కొట్టుకుపోవాలని కాంగ్రెస్ అనుకుంటుందా? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే రిపేర్లు మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బాధ్యత మరచి రాజకీయాలు చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. వాస్తవాలు చెప్పడానికే మా ఈ చలో మెడిగడ్డ పర్యటన అన్న కేటీఆర్.. రైతు ప్రయోజనం ముఖ్యం కాదు రాజకీయ ప్రయోజనం కాంగ్రెస్ పార్టీకి కావాలంటూ ఫైర్ అయ్యారు. ఇవ్వాల చేస్తున్న మొదటి పర్యటన తర్వాత అన్ని ప్రాజెక్టు లు పర్యటిస్తామన్నారు.

పేలిన బస్సు టైర్

- బిఆర్ఎస్ నేతల కాన్వాయ్‌కు తప్పిన ప్రమాదం

జనగామ, మార్చి 1 (జనంసాక్షి) : చలో మేడిగడ్డ పర్యటనలో భాగంగా కాళేశ్వరం బయలుదేరిన బీఆర్ఎస్ నేతల కాన్వాయ్‌కు పెను ప్రమాదం తప్పింది. జనగామ మండలం నెల్లుట్ల సమీపంలో బీఆర్ఎస్ నేతల కాన్వాయ్‌లో ఓ బస్సు టైర్ పేలింది. దీంతో బస్సును పక్కకు నిలిపివేశారు. ఆపై బస్సులోని బీఆర్ఎస్ నేతలంతా కార్లలో బయలుదేరారు. బస్సులో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే కాంతికిరణ్ సహా పలువురు నేతలు ఉన్నారు. అయితే పెను ప్రమాదం తప్పడంతో గులాబీ నేతలు ఊరిపీల్చుకున్నారు. మరోవైపు బీఆర్ఎస్ నేతల బస్సు యాత్ర జనగామ చేరుకుంది. మేడిగడ్డ సందర్శనకు బయలుదేరిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బృందానికి పెంబర్తి ఆర్చి వద్ద జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీమంత్రి దయాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్వాగతం పలికారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
02 మార్చి 2024

గాజాలో నరమేధాన్ని నిలువరించాలి

9గత ఐదు నెలలుగా ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజానీకంపై నరమేధాన్ని నిరాటకంగా కొనసాగిస్తూనే ఉంది. గాజాలో భీకర పోరు సాగిస్తూ భారీగా పౌర మరణాలకు ఇజ్రాయిల్ కారణమవుతూనే ఉంది. యుద్ధ నేరాలకు పాల్పడుతోంది. యావత్ ప్రపంచం ఆక్షేపిస్తున్నా కూడా ఏకపక్షంగా ముందుకెళుతోంది. హమాస్ అంతమే లక్ష్యమని మారణహోమాన్ని సమర్థించుకుంటోంది. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద బాంబు దాడులతో నేడు గాజా ఒక 'మృత్యుకూపం'గా మారిపోయింది. లక్షలాది మంది ప్రజానీకం అనేక సమస్యలతో విలవిలలాడుతుండడం హృదయవిదారకరం. శాంతిభద్రతా పరిస్థితులు రోజురోజుకు మరింతగా క్షీణిస్తుండడంతో నేడు గాజా అంతటా అమానవీయవీయ విషమ పరిస్థితులు నెలకొని ఉండడం కడు విషాదకరం. గాజాలో 2023, అక్టోబరు 7 నుండి నేటి వరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 30 వేల మందికి పైగా పాలస్తీనియన్ ప్రజలు చనిపోగా 70 వేల మందికి పైగా ప్రజలు గాయపడడం ఇజ్రాయిల్ నరహంతక యుద్ధోన్మాదానికి నిదర్శనంగా నిలుస్తుంది. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు మరియు బాలలు ఉండడం గమనార్హం. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద క్రూరత్వాలకు గాజా ప్రజలు బలి కావడం కడు విషాదకరం.

'గాజాలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. చాలామంది ప్రజలు గాయపడ్డారు. అనేకంగా ప్రజలు తప్పిపోయారు. గాజా స్ట్రిప్ అంతటా తీవ్రమైన పోషకాహార లోప సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయి. గాజా భూభాగం చాలా వరకు నాశనం చేయబడింది. ఇప్పుడు అంతిమంగా గాజా డెత్ జోన్ గాను మారింది' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఆవేదనను వ్యక్తం చేయడం గమనార్హం. అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ మరింతగా పెట్రేగిపోయి గాజాను 'డెత్జోన్'గా మార్చడం అత్యంత హేయమైన చర్యగా పేర్కొనవచ్చు. ఈ రకంగా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో రగిలిపోతూ గాజాను 'డెత్జోన్'గాను మార్చడం ఏమాత్రం సహేతుకం కాదు. 'ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధం మూలంగా నేడు గాజాలో పరిస్థితులు అత్యంత దయనీయంగా ఉన్నాయి. అక్కడ సాగుతున్న విధ్వంసకాండ వల్ల మరణాలు ప్రపంచాన్ని నివ్వెరపరుస్తున్నాయి. ఈ యుద్ధం సరిహద్దులు దాటి కూడా విస్తరిస్తోంది. అంతిమంగా గాజాలో సాగుతున్న నరమేధం చిన్నాభిన్నమైన ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్తుంది' అని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటానియో గుటెరస్ మ్యునిక్ భద్రతా సమావేశంలో ప్రస్తావించడం గాజా కడు దుర్భర పరిస్థితులకు అద్దం పడుతుంది అని చెప్పవచ్చు. ఇజ్రాయిల్ యుద్ధం నుండి వెనక్కు తగ్గకపోవడంతో మిలియన్ల మంది శరణార్థులు తీవ్ర విపత్తుకర పరిస్థితులను ఎదుర్కొవాల్సి రావడం కడు విచారకరం.

'గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలి' అని కోరుతూ ఇటీవల అరబ్ దేశాల మద్దతుతో అల్జీరియా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మండలిలోని మెజార్టీ దేశాలు బలపరచగా అమెరికా తన వీటో అధికారాన్ని ఉపయోగించి అడ్డుకోవడం అంతర్జాతీయ సమాజాన్ని తీవ్ర నిరాశకు గురిచేసింది అని చెప్పవచ్చు. ఈ రకంగా అమెరికా వైఖరి అంతిమంగా అంతర్జాతీయ వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బకొట్టింది అని చెప్పవచ్చు. ఒక రకంగా ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధంలో అమెరికా కూడా ఒక పాత్రధారి అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అమెరికా వీటో చర్యను ఫ్రాన్స్, నార్వే, రష్యా, కతార్, సౌదీ అరేబియా, ఈజిప్టు, సిరియా, జోర్డాన్, తదితర దేశాలు తీవ్రంగా విమర్శించడానికి సృష్టంగా గమనించవచ్చు. 'యుద్ధోన్మాదాన్ని నరనరాన జీర్ణించుకున్న బైడెన్ ప్రభుత్వం .భద్రతా మండలిలో ఈ తీర్మానాన్ని అడ్డుకోవడం ద్వారా తన యుద్ధోన్మాద రక్కసిని బహిర్గతపరచుకుంది' అని చెప్పవచ్చు. గాజాపై ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధం ప్రకటించినప్పటి నుండి కాల్పుల విరమణ తీర్మానాన్ని అమెరికా ఇలా అడ్డుకోవడం ఇది మూడవసారి కావడం గమనార్హం. ఐక్యరాజ్యసమితి 1945 లో స్థాపించబడినప్పటి నుండి భద్రతా మండలి నుండి ఇజ్రాయెల్ను రక్షించడానికి యునైటెడ్ స్టేట్స్ 40 కంటే ఎక్కువ సార్లు వీటోను ఉపయోగించడాన్ని సైతం సునిశితంగా గమనించవచ్చు.

'కాల్పుల విరమణని పాటించి నరమేధాన్ని ఆపాలి' అని అంతర్జాతీయం గాను ఒత్తిడి వస్తున్ననూ కూడా వాటన్నింటిని తోసిపుచ్చుతూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు దుందుకుడుగా వ్యవహరించడం ఏమాత్రం సరైనది కాదు. ఆ విధంగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు ఒక పక్క యుద్ధాన్ని కొనసాగిస్తూనే మరోపక్క 'యుద్ధానంతర ప్రణాళిక' ప్రతిపాదించి 'వెస్ట్బ్యాంక్, గాజా, జోర్డాన్ పశ్చిమ భాగం' తమ ఆధీనంలోకి వస్తాయి అని, గాజా – ఈజిప్టు సరిహద్దులోనూ ఇజ్రాయెల్ ఉనికి ఉంటుంది అని, ఐరాస నేతత్వంలోని పాలస్తీనా శరణార్థి ఏజెన్సీని కూడా మూసివేయాలి అని ప్రతిపాదించడం తద్వారా పాలస్తీనాను ప్రత్యక్ష దేశంగా గుర్తించేందుకు నిరాకరిస్తున్నాడు అని అని చాలా సృష్టంగా వెల్లడి అవుతుంది అని చెప్పవచ్చు. పాలస్తీనా రాజ్య ఏర్పాటును అడ్డుకునేందుకే నెతన్యాహు ప్లాన్ వేసినట్లు పాలస్తీనా అథారిటీ సైతం పేర్కొనడాన్ని సృష్టంగా గమనించవచ్చు.

'గాజాలో మానవ హననానికి స్వస్తి పలకాలి' అని అంతర్జాతీయ న్యాయస్థానం ఇజ్రాయిల్ను అదేశించిననూ ఆ ఆదేశాన్ని పెడచెవిన పెట్టడం ఏమాత్రం సరైనది కాదు. పాలస్తీనా ప్రజలపై అన్యాయంగా నరమేధానికి పాల్పడుతూ దురాక్రమిస్తున్న ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని నిలువరించే లక్ష్యంగా ఇజ్రాయిల్కు మద్దతిచ్చే పశ్చిమ దేశాలపై ఒత్తిడిని పెంచే విధంగా మార్చి 2 నాడు అంతర్జాతీయ స్థాయిలో నిరసనలు చేపట్టే దిశగా పాలస్తీనా ప్రజలు ఉద్యుక్తులు కావడం యుద్ధ విరమణకు ఒక గొప్ప ముందడుగుగా చెప్పవచ్చు. ఏది ఏమైననూ ఆంతిమంగా గాజాలో నరమేధాన్ని నిలువరించేంత వరకు అంతర్జాతీయంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు నిరవధికంగా ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది.

జేజేసీపీ బాబూరావు
రీసెర్చ్ స్కాలర్,
9493319690

'గోది' మీడియాపై నిఘా టైట్!

కేంద్ర ప్రభుత్వ ఒడిలో (గోది) మీడియా చేస్తున్న ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమాల మీద, దేశంలోని జాతీయ ఛానల్స్ లో మెజారిటీ ఛానల్స్ మీద ఇప్పుడు న్యూస్ బ్రాడ్ కాస్టింగ్ అథారిటీ (ఎన్బిడి ఎస్ ఏ) కర్రు కాల్చి వాత పెట్టే పనికి శ్రీకారం చుట్టింది. గతంలో ఒకసారి ఒకరి వద్ద లంచం తీసుకుంటు పట్టుబడి, 15 రోజుల పాటు జైలు లో ఉండి వచ్చిన సుధీర్ చౌదరి తో పాటు అమిష్, అమన్ లాంటి నలుగురి మీద వారి రెచ్చగొట్టే కార్యక్రమం ల మీద, ఒక సామాజిక వర్గం ను టార్గెట్ చేసి మాట్లాడడం మీద నగదు ఫైన్ వేయడమే కాకుండా, వారి కార్యక్రమాలను తొలగించాలని జస్టిస్ సిక్రి ఆదేశించారు.

ముకేష్ అంబానీ ఛానల్లో!

ముకేశ్ అంబానీ లాంటి వారి ఛానల్స్ లోను ఇలాంటి ఒక వర్గం, సామాజిక వర్గం ను పదే, పదే బ్లేమ్ చేసే కార్యక్రమం లను చేయడం ను ఏమనాలి? గతంలో ఇలాగే కరోనా వ్యాప్తికి తబ్లిక్ జమాత్ వారి మీద ఆరోపణలు చేయడం జరిగింది. అప్పుడు కోర్టులు నిజం కాదని ఆ కేసులను, ఆరోపణలను, విచారణ అనంతరం కొట్టేసారు. ఇది జగమెరిగిన సత్యం! అలాగే బీజేపీ లోనూ హిందూ, ముస్లిం వివాహాలు ఉన్న చోట కూడ, కుల, మతాలకు అతీతంగా పరిస్థితులు బలపడుతున్న సందర్భంగా కూడ లవ్ జిహాద్ అంటూ బీజేపీ, ఆర్ఎస్ఎస్, ల లొల్లి, దానికి అనుకూలంగా టీవీ లలో కార్యక్రమం లు వస్తుంటాయి. గతంలో ఒకసారి బీహార్ లో తేజస్వి యాదవ్ మాట్లాడుతూ నీకు అనారోగ్యం అయితే మందిర్ కు వెళ్లి కూర్చుంటావా? ఆసుపత్రికి వెలుతావా? అని ప్రశ్నిస్తే, తేజస్వి హిందూ వ్యతిరేకి అంటూ, ఒక టీవీ యాంకర్ తాను అనారోగ్యానికి గురి అయితే మందిర్ కు వెలుతానని మాట్లాడుతాడు!దీనిని జనం లో ఎలాంటి సందేశంను ఇవ్వాలని, ఈ యాంకర్లు అనుకుంటున్నారు?ఈ రెచ్చగొట్టే ప్రోగ్రాం లు నడిపే యాంకర్ల కు మహిళలు అంటే గౌరవం లేదు! బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ దేశంలోని మహిళా పెహెల్వాన్ ల మీద లైంగిక వేధింపులు చేసాడని ఆరోపణలు వచ్చినపుడు, మహిళలు ఆందోళనకు దిగినపుడు అయితే ఈ యాంకర్లు ఒక్క కార్యక్రమం చేయలేదు.

దాష్టీకాలు కనిపించవా!

పైగా ఇలాంటి విషయాలు బయటికి వచ్చినపుడు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీ ల మీద దాష్టికాల విషయం వచ్చినపుడు ఎన్నడూ వీళ్ళు, వీళ్ళ వైపు నిలబడి కార్యక్రమాలు చేయరు!చేసిన దాఖలాలు లేవు!బుల్ డోజర్ల తో అమాయక జనం ఇండ్లు కూల్చినపుడు కూడ బాధితుల వైపు వీరు నిలబడలేదు. 41 మంది కార్మికులను కాపాడిన వ్యక్తి ఇల్లు కూల్చివేసినా ఆ వార్త కనబడదు. రైతుల డిమాండ్ మీద ఆందోళన, వారి మీద కాల్పులు జరిపినా,డ్రోన్ లతో టియర్ గ్యాస్ వదిలి కొందరి కళ్ళు పోయినా ఆ వార్తలు ఈ గోది మీడియా కు కనిపించవు. నిరుద్యోగుల ఆందోళనలు, వలస కూలిల కష్టాలు, పేపర్ లీక్ లు, మణిపూర్ లో జరుగుతున్న హింస, మహిళల మీద అత్యాచారాలు ఈ మీడియా యాంకర్ లకు కనిపించవు. పైగా సిగ్గు లేకుండా ప్రభుత్వ అనుకూలంగా, నేరం చేసిన వారి పక్షం లో నిల్చుండి మాట్లాడుతారు!

విద్వేషాలు పెంచి పోషిస్తున్నారు!

ఇలాంటి విద్వేషాలను పెంచి, పోషించే విధంగా, ఒక వర్గం ప్రజల మానసిక స్థితి నుంచి శాంతిని లేకుండా, వారి జీవితాలతో ఆడుకునే వారు అసలు ఎలా? జర్నలిస్టులు అవుతారు. సంప్రదాయ, ఉన్మాద విషం ను ఒక వర్గం చెవుల్లో వేసినట్టు చేస్తున్నారు. ఈ విధానం అస్సలు సరికాదు! హిందూ ధర్మం వాసుదేవ కుటుంబకం, సర్వసంభావన ను మర్చి పోయారు. మొత్తం పై టీవీ ల యాంకర్ లు ఒకే ఎజెండా పెట్టుకున్నారు, అది జనాన్ని రెచ్చగొట్టడం, అలాంటి వారిని ఆ వృత్తి నుంచి తొలగించాలి.కుల, మతాలకు అతీతంగా జీవిస్తున్న సమాజాన్ని విడదీసి ఒక మతోన్మాద పార్టీ పక్షం వహిస్తున్న టీవీ లను జనం చూడడం బంద్ చేయాలి! ఎన్బి డిఎస్ఏ చర్యలు హర్షనీయం! మరింత కఠినంగా వ్యవహరించాలి!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

స్థిరమైన వ్యవసాయ విధానం భవిష్యత్ తరాల ఆహార ఉత్పత్తికి దోహదం!

1907లో, అమెరికన్ రచయిత ఫ్రాంక్లిన్ హెచ్. కింగ్ తన ఫార్మర్స్ ఆఫ్ ఫార్టీ సెంచరీస్ అనే పుస్తకంలో సుస్థిర వ్యవసాయం ప్రయోజనాల గురించి చర్చించారు. భవిష్యత్తులో వ్యవసాయానికి ఇటువంటి పద్ధతులు చాలా ముఖ్యమైనవని హెచ్చరించారు. 'స్థిరమైన వ్యవసాయం' అనే పదబంధాన్ని ఆస్ట్రేలియన్ వ్యవసాయ శాస్త్రవేత్త గోర్డాన్ మెక్క్లెమాంట్ రూపొందించారు. ఈ పదం 1980ల చివరలో ప్రజాదరణ పొందింది. 2002లో టొరంటోలో జరిగిన ఇంటర్నేషనల్ హార్టికల్చరల్ కాంగ్రెస్లో ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ హార్టికల్చరల్ సైన్స్ ద్వారా హార్టికల్చర్లో స్థిరత్వంపై అంతర్జాతీయ సింపోజియం జరిగింది. 2006లో సియోల్లో జరిగిన ఈ క్రింది సమావేశంలో, సూత్రాలు మరింత చర్చించబడ్డాయి. 1800ల ప్రారంభంలో ఆంగ్ల రాజకీయ ఆర్థికవేత్త థామస్ మాల్థస్ నుండి ప్రపంచ జనాభాను పోషించడంలో ఈ సంభావ్య భవిష్యత్ అసమర్థత ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల ఇది చాలా ముఖ్యమైనది. ఇరవయ్యవ శతాబ్దపు చివరి నుండి , ఇరవై ఒకటవ శతాబ్దాల ప్రారంభంలో, ఈ సమస్య వేగంగా పెరుగుతున్న ప్రపంచ జనాభా యొక్క పెరుగుతున్న ఆందోళనల కారణంగా యూఎస్లో విస్తృతంగా చర్చించబడింది. వ్యవసాయం చాలా కాలంగా ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద పరిశ్రమగా ఉంది , గణనీయమైన భూమి, నీరు, కార్మికుల ఇన్పుట్లు అవసరం. ఇరవై ఒకటవ శతాబ్దం ప్రారంభంలో, నిపుణులు జనాభా పెరుగుదలకు అనుగుణంగా పరిశ్రమ సామర్థ్యాన్ని ప్రశ్నించారు. ఈ చర్చ ప్రపంచ ఆహార అభద్రత మరియు "ఆకలిని పరిష్కరించడం" పై ఆందోళనలకు దారితీసింది.

సుస్థిర వ్యవసాయం అనేది ప్రస్తుత లేదా భవిష్యత్తు తరాల వారి అవసరాలను తీర్చే సామర్థ్యాన్ని రాజీ పడకుండా, సమాజం యొక్క ప్రస్తుత ఆహారం ,వస్త్ర అవసరాలకు అనుగుణంగా స్థిరమైన మార్గాల్లో వ్యవసాయం చేయడం. ఇది పర్యావరణ వ్యవస్థ సేవలపై అవగాహనపై ఆధారపడి ఉంటుంది. వ్యవసాయం స్థిరత్వాన్ని పెంచడానికి అనేక పద్ధతులు ఉన్నాయి. స్థిరమైన ఆహార వ్యవస్థలలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తున్నప్పుడు, సౌకర్యవంతమైన వ్యాపార ప్రక్రియ, వ్యవసాయ పద్ధతులను అభివృద్ధి చేయడం ముఖ్యం. వ్యవసాయం అపారమైన పర్యావరణ పాదముద్రను కలిగి ఉంది, వాతావరణ మార్పులకు (ఆహార వ్యవస్థలు మానవజన్య గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలలో మూడింట ఒక వంతుకు బాధ్యత వహిస్తాయి), నీటి కొరత, నీటి కాలుష్యం, భూమి క్షీణత, అటవీ నిర్మూలన , ఇతర ప్రక్రియలకు కారణమవుతాయిబీ అదిఏకకాలంలో పర్యావరణ మార్పులకు కారణమవుతుంది. ఈ మార్పుల ద్వారా ప్రభావితమవుతుంది. స్థిరమైన వ్యవసాయం అనేది మానవ లేదా సహజ వ్యవస్థలకు నష్టం లేకుండా పంటలు లేదా పశువుల ఉత్పత్తిని అనుమతించే పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను కలిగి ఉంటుంది. నేల, నీరు, జీవవైవిధ్యం, చుట్టుపక్కల లేదా దిగువ వనరులపై–అలాగే పొలంలో లేదా పొరుగు ప్రాంతాలలో పని చేసే లేదా నివసించే వారికి ప్రతికూల ప్రభావాలను నిరోధించడం ఇందులో ఉంటుంది. స్థిరమైన వ్యవసాయం యొక్క మూలకాలు పెర్మాకల్చర్, అగ్రోఫారెస్ట్రీ, మిశ్రమ వ్యవసాయం, బహుళ పంటలు, పంటల భ్రమణాన్ని కలిగి ఉంటాయి. నీడ–పెరిగిన కాఫీ, సహజ పర్యావరణ వ్యవస్థల అనుకరణలో పాలీకల్చర్ ఒక రూపం (స్థిరమైన వ్యవసాయానికి ఉదాహరణ). చెట్లు కాఫీ మొక్కలకు నీడ, పోషకాలు, నేల నిర్మాణం వంటి వనరులను అందిస్తాయిబీ రైతులు కాఫీ, కలపను పండిస్తారు.

స్థిరమైన ఆహార వ్యవస్థలను అభివృద్ధి చేయడం మానవ జనాభా స్థిరత్వానికి దోహదం చేస్తుంది. ఉదాహరణకు, వాతావరణ మార్పులను తగ్గించడానికి ఉత్తమ మార్గాలలో ఒకటి స్థిరమైన వ్యవసాయం ఆధారంగా స్థిరమైన ఆహార వ్యవస్థలను రూపొందించడం. మారుతున్న పర్యావరణ పరిస్థితులలో పెరుగుతున్న జనాభాకు ఆహారం అందించడానికి వ్యవసాయ వ్యవస్థలను ఎనేబుల్ చేయడానికి స్థిరమైన వ్యవసాయం సంభావ్య పరిష్కారాన్ని అందిస్తుంది. స్థిరమైన వ్యవసాయ పద్ధతులతో పాటు, స్థిరమైన ఆహారాలకు ఆహార మార్పులు పర్యావరణాన్ని గణనీయంగా తగ్గించడానికి ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్న మార్గంప్రభావాలు. సేంద్రీయ ధృవీకరణతో సహా అనేక స్థిరత్వ ప్రమాణాలు , ధృవీకరణ వ్యవస్థలు ఉన్నాయి.

"శాశ్వతంగా ఉత్పత్తి చేయగల" వ్యవసాయ క్షేత్రం, ఇంకా పర్యావరణ నాణ్యతపై ప్రతికూల ప్రభావాలను కలిగి ఉంటుంది, ఇది స్థిరమైన వ్యవసాయం కాదు. ఒక గ్లోబల్ వీక్షణకు హామీ ఇవ్వబడే సందర్భానికి ఉదాహరణగా ఎరువులు లేదా ఎరువును ఉపయోగించడం, ఇది వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరుస్తుంది కానీ సమీపంలోని నదులు మరియు తీర జలాలను కలుషితం చేస్తుంది (యూట్రోఫికేషన్) ఇతర తీవ్రత కూడా అవాంఛనీయమైనది, ఎందుకంటే నేలలోని పోషకాలు క్షీణించడం వల్ల తక్కువ పంట దిగుబడి సమస్య వర్షాధార విధ్వంసానికి సంబంధించినది. ఆసియాలో, సుస్థిర వ్యవసాయానికి అవసరమైన నిర్దిష్ట మొత్తం భూమి దాదాపు 12.5 ఎకరాలు, ఇందులో పశు గ్రాసం కోసం భూమి, నగదు పంటగా తృణధాన్యాల ఉత్పత్తి మరియు ఇతర ఆహార పంటలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో, ఆక్వాకల్చర్ యొక్క చిన్న యూనిట్ చేర్చబడుతుంది (ఏఏఆర్ఐ–1996).నైట్రేట్లను ఎరువుగా వ్యవసాయంలో విస్తృతంగా ఉపయోగిస్తారు. దురదృష్టవశాత్తూ, వ్యవసాయంతో ముడిపడి ఉన్న ఒక ప్రధాన పర్యావరణ సమస్య పర్యావరణంలోకి నైట్రేట్లను లీచ్ చేయడం.సూత్రప్రాయంగా, నిరవధికంగా అందుబాటులో ఉండే నైట్రేట్ల సంభావ్య వనరులు: పంట వ్యర్థాలు మరియు పశువులను రీసైక్లింగ్ చేయడం లేదా మానవ ఎరువును శుద్ధి చేయడం,రైజోబియా అని పిలువబడే నైట్రోజన్–ఫిక్సింగ్ బ్యాక్టీరియాతో సహజీవనాన్ని ఏర్పరుచుకునే వేరుశెనగ లేదా అల్ఫాల్ఫా వంటి పప్పుధాన్యాల పంటలు , మేతలను పెంచడం.

హేబర్ ప్రక్రియ ద్వారా నత్రజని పారిశ్రామిక ఉత్పత్తి హైడ్రోజన్ను ఉపయోగిస్తుంది, ఇది ప్రస్తుతం సహజ వాయువు నుండి తీసుకోబడింది (కానీ ఈ హైడ్రోజన్ బదులుగా పునరుత్పాదక విద్యుత్తును ఉపయోగించి నీటి విద్యుద్విశ్లేషణ ద్వారా తయారు చేయబడుతుంది) జన్యు ఇంజనీరింగ్ (పప్పుధాన్యాలు కాని) పంటలు నత్రజని–ఫిక్సింగ్ సహజీవనాలను ఏర్పరుస్తాయి లేదా పరిష్కరించబడతాయి సూక్ష్మజీవుల చిహ్నాలు లేని నత్రజని, చివరి ఎంపిక 1970లలో ప్రతిపాదించబడింది, కానీ క్రమంగా మాత్రమే సాధ్యమవుతోంది.భాస్వరం , పొటాషియం వంటి ఇతర పోషక ఇన్పుట్లను భర్తీ చేయడానికి స్థిరమైన ఎంపికలు మరింత పరిమితంగా ఉంటాయి. ఇతర ఎంపికలలో దీర్ఘకాలిక పంట భ్రమణాలు, సహజ చక్రాలకు తిరిగి రావడం, ఏటా సాగు చేసిన భూములను ముంచెత్తడం (కోల్పోయిన పోషకాలను తిరిగి ఇవ్వడం) నైలు నది వరదలు, బయోచార్ను దీర్ఘకాలికంగా ఉపయోగించడం , పంట , పశువుల భూభాగాలను ఉపయోగించడం వంటివి ఉన్నాయి. వంటి ఆదర్శ పరిస్థితుల కంటే తక్కువతెగుళ్లు, కరువు లేదా పోషకాల కొరత.అధిక స్థాయిలో నేల పోషకాలు అవసరమయ్యే పంటలను తగిన ఎరువుల నిర్వహణ పద్ధతులతో మరింత స్థిరమైన పద్ధతిలో సాగు చేయవచ్చు.

నేల: నీటి ప్రవాహాన్ని నివారించడానికి నిర్మించిన గోడలు, ఆంధ్ర ప్రదేశ్, భారతదేశంభూమి క్షీణత తీవ్రమైన ప్రపంచ సమస్యగా మారుతోంది. వాతావరణ మార్పుపై ఇంటర్గవర్నమెంటల్ ప్యానెల్ ప్రకారం: "భూమి మంచు రహిత భూభాగంలో నాలుగింట ఒక వంతు మానవ ప్రేరిత క్షీణతకు (మధ్యస్థ విశ్వాసం) లోబడి ఉంటుందివ్యవసాయ క్షేత్రాల నుండి నేల కోత ప్రస్తుతం నేల ఏర్పడే రేటు (మధ్యస్థ విశ్వాసం) కంటే 10 నుండి 20 రెట్లు (పంట లేదు) నుండి 100 రెట్లు (సాంప్రదాయ సాగు) ఎక్కువగా ఉంటుందని అంచనా వేయబడింది.భూమిపై దాదాపు సగం భూమి ఉంది. పొడి భూమితో కప్పబడి ఉంటుంది, ఇది క్షీణతకు గురవుతుందిదక్షిణ ఆఫ్రికాలోని ఒక బిలియన్ టన్నుల మట్టి ఏటా కోతకు గురవుతోంది, ఇది కొనసాగితే ముప్పై నుండి యాభై సంవత్సరాలలో పంట దిగుబడి సగానికి తగ్గిపోతుంది. సరికాని నేల నిర్వహణ తగినంత ఆహారాన్ని పండించే సామర్థ్యాన్ని బెదిరిస్తోంది. ఇంటెన్సివ్ వ్యవసాయం మట్టిలో కార్బన్ స్థాయిని తగ్గిస్తుంది, నేల నిర్మాణం, పంట పెరుగుదల మరియు పర్యావరణ వ్యవస్థ పనితీరును దెబ్బతీస్తుంది మరియు వాతావరణ మార్పును వేగవంతం చేస్తుంది. వ్యవసాయ పద్ధతులను సవరించడం అనేది కార్బన్ సీక్వెస్ట్రేషన్ యొక్క గుర్తింపు పొందిన పద్ధతి, ఎందుకంటే మట్టి ప్రభావవంతమైన కార్బన్ సింక్గా పని చేస్తుంది నేల నిర్వహణ సాంకేతికతలలో నాటు వ్యవసాయం, కీలైన్ డిజైన్ మరియు గాలి కోతను తగ్గించడానికి విండ్బ్రేక్లు, మట్టిలో సేంద్రియ పదార్థాన్ని తిరిగి కలపడం, మట్టిని తగ్గించడం వంటివి ఉన్నాయి

ప్రపంచ జనాభా పెరగడం, ఆహారం కోసం డిమాండ్ పెరగడంతో, వనరుగా భూమిపై ఒత్తిడి ఉంది. భూ–వినియోగ ప్రణాళిక మరియు నిర్వహణలో, నేల కోత వంటి కారకాలపై భూ–వినియోగ మార్పుల ప్రభావాలను పరిగణనలోకి తీసుకుంటే దీర్ఘకాలిక వ్యవసాయ స్థిరత్వానికి తోడ్పడుతుంది, మధ్యప్రాచ్యంలోని రైతులు పశువులను మేపుకునే పొడి ప్రాంతం వాడి జిక్లాబ్ అధ్యయనం ద్వారా చూపబడింది. మరియు ఆలివ్, కూరగాయలు , ధాన్యాలను పండించండి.20వ శతాబ్దాన్ని తిరిగి చూస్తే, పేదరికంలో ఉన్న ప్రజలకు, అనేక సంక్లిష్టమైన మరియు సవాలుతో కూడిన జీవన పరిస్థితుల కారణంగా పర్యావరణ అనుకూలమైన భూ పద్ధతులను అనుసరించడం ఎల్లప్పుడూ ఆచరణీయమైన ఎంపిక కాదు. ప్రస్తుతం, అభివృద్ధి చెందుతున్న దేశాలలో పెరిగిన భూ క్షీణత గ్రామీణ ప్రాంతాలతో ముడిపడి ఉండవచ్చుచిన్నకారు రైతుల మధ్య పేదరికం అవసరం లేకుండా స్థిరమైన వ్యవసాయ పద్ధతులకు బలవంతం చేయబడినప్పుడు భూమి ఉపరితలం యొక్క పెద్ద భాగాలను వ్యవసాయానికి మార్చడం తీవ్రమైన పర్యావరణ,ఆరోగ్య పరిణామాలను కలిగిస్తుంది. ఉదాహరణకు, ఇది మానవులు , జంతువుల మధ్య సహజ బఫర్ల క్షీణత, జీవవైవిధ్యాన్ని తగ్గించడం మరియు జన్యుపరంగా సారూప్య జంతువుల పెద్ద సమూహాలను సృష్టించడం వల్ల జూనోటిక్ వ్యాధి (కరోనావైరస్ వ్యాధి 2019 వంటివి) పెరగడానికి దారితీస్తుంది.

భూమిపై భూమి ఒక పరిమిత వనరు. వ్యవసాయ భూమి విస్తరణ జీవవైవిధ్యాన్ని తగ్గిస్తుంది మరియు అటవీ నిర్మూలనకు దోహదం చేసినప్పటికీ, చిత్రం సంక్లిష్టంగా ఉంటుంది. ఉదాహరణకు, ఉత్తర అట్లాంటిక్లోని ఫారో దీవులకు నార్స్ సెటిలర్లు (వైకింగ్స్) గొర్రెలను ప్రవేశపెట్టడాన్ని పరిశీలించిన ఒక అధ్యయనం, కాలక్రమేణా జరిమానా విధించినట్లు నిర్ధారించిందిభూమి ప్లాట్ల విభజన మట్టి కోతకు మేత కంటే క్షీణతకు ఎక్కువ దోహదపడింది.ఐక్యరాజ్యసమితి యొక్క ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ అంచనా ప్రకారం రాబోయే దశాబ్దాలలో, చిత్తడి నేలల పునరుద్ధరణ అడవులను సాగులోకి మార్చడంతో పాటుగా పారిశ్రామిక పట్టణ అభివృద్ధికి పంట భూములు కోల్పోవడం కొనసా గుతుంది, ఫలితంగా జీవవైవిధ్యం నేల పెరుగుతుందికోత.

ఆధునిక వ్యవసాయంలో, వ్యవసాయంలో యాంత్రీకరణ, ఆహార ప్రాసెసింగ్, నిల్వ రవాణా ప్రక్రియలలో శక్తి ఉపయోగించబడుతుంది. అందువల్ల శక్తి ధరలు ఆహార ధరలతో దగ్గరి సంబంధం కలిగి ఉన్నాయని కనుగొనబడింది. వ్యవసాయ రసాయనాలలో నూనెను ఇన్పుట్గా కూడా ఉపయోగిస్తారు. అంతర్జాతీయ ఎనర్జీ ఏజెన్సీ శిలాజ ఇంధన వనరులు క్షీణించడం వల్ల పునరుత్పాదక ఇంధన వనరులపై అధిక ధరలను అంచనా వేసింది. పునరుత్పాదక శక్తితో సహా 'శక్తి–స్మార్ట్' వ్యవసాయ వ్యవస్థల వైపు తరలింపుతో, ఆహార ఉత్పత్తి నుండి శిలాజ ఇంధన శక్తిని 'విడదీయడానికి' చర్య తీసుకోకపోతే ప్రపంచ ఆహార భద్రత తగ్గవచ్చు. పాకిస్తాన్లో సౌరశక్తితో నడిచే నీటిపారుదల వినియోగం కోసం క్లోజ్డ్ సిస్టమ్వ్యవసాయ నీటి నీటిపారుదల.

ప్రజలు స్థానిక ఉత్పత్తులను ఉపయోగించినట్లయితే పర్యావరణ రవాణా ఖర్చును నివారించవచ్చు. నీరు: కొన్ని ప్రాంతాలలో పంటల పెరుగుదలకు తగినంత వర్షపాతం అందుబాటులో ఉంది, అయితే అనేక ఇతర ప్రాంతాలకు నీటిపారుదల అవసరం. నీటిపారుదల వ్యవస్థలు నిలకడగా ఉండాలంటే, వాటికి సరైన నిర్వహణ అవసరం (లవణీకరణను నివారించడానికి) సహజంగా తిరిగి నింపగలిగే దానికంటే ఎక్కువ నీటిని వాటి మూలం నుండి ఉపయోగించకూడదు. లేకపోతే, నీటి వనరు సమర్థవంతంగా పునరుత్పాదక వనరుగా మారుతుంది. నీటి బావి డ్రిల్లింగ్ సాంకేతికత సబ్మెర్సిబుల్ పంపులలో మెరుగుదలలు, బిందు సేద్యం అల్పపీడన పివోట్ల అభివృద్ధితో కలిపి, వర్షపాతంపై మాత్రమే ఆధారపడటం గతంలో విజయవంతమైన

ట్యాంకర్ డెలివరీలో ఆలస్యం వద్దు

- డిమాండ్‌ను బట్టి డెలివరీ టైమింగ్స్ పెంచాలి
- ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎండీ సుదర్శన్ రెడ్డి

సిటీ బ్యూరో మార్చి 01 (జనం సాక్షి)

జలమండలి పరిధిలో ఉన్న పలు ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఎండీ సుదర్శన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జూబ్లీహిల్స్ వెంకట గిరి, కొండాపూర్, మాదాపూర్‌లో పలు ఫిల్లింగ్ స్టేషన్ల ఎండీ శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా వెంకట గిరి ఫిల్లింగ్ స్టేషన్‌కు వెళ్లిన ఎండీ. ట్యాంకర్ బుకింగ్, డెలివరీ తదితర వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. బుకింగ్ టైమింగ్స్, ఏ సమయానికి డెలివరీ ప్రారంభిస్తున్నారు అనే విషయాలు కనుక్కున్నారు. ట్యాంకర్ డెలివరీకి సంబంధించిన ఇన్ అండ్ ఔట్ లాగ్ బుక్స్ పరిశీలించారు. లాగ్ బుక్స్ సక్రమంగా నిర్వహించాలని.. అందులో టైమింగ్స్ తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. ట్యాంకర్ డెలివరీలో ఆలస్యం లేకుండా చూడాలన్నారు. బుక్ చేసిన వెంటనే.. ట్యాంకర్ డెలివరీ

చేయడానికి ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. పెండెన్సీని తగ్గించుకోవడానికి.. స్థానిక అధికారులు వాళ్ల పరిధిలో ప్లాన్ చేసుకోవాలని వివరించారు. బుకింగ్ ఎక్కువ వస్తూ.. డెలివరీలు పెండింగ్‌లో ఉన్న కేంద్రాల్లో రెండు షిఫ్టుల్లో పని చేయడానికి తగిన సిబ్బందిని సమకూర్చుకోవాలని సూచించారు. డిమాండ్‌ను బట్టి.. డెలివరీ టైమింగ్స్ ను కూడా పెంచుకోవాలని వివరించారు. ట్యాంకర్లలో నింపుతున్న నీటి శాంపిల్ తీసుకుని పరీక్షించారు. ఫలితాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. పంపు రూమ్ లను, క్లోరినేషన్ రూమ్ లను కూడా పరిశీలించారు.

ట్యాంకర్ డ్రైవర్లతో ఎండీ ఇంటరాక్షన్

ట్యాంకర్ డ్రైవర్లతో ఎండీ సుదర్శన్ మాట్లాడారు. ట్యాంకర్ డెలివరీల్లో ఏవైనా ఇబ్బందులున్నాయా? అని ఆరా తీశారు. ట్రాఫిక్ జామ్ సమయాల్లో ట్యాంకర్ డెలివరీ ఆలస్యమవుతుందని ఎండీ గుర్తించారు.ట్యాంకర్ ఇన్ ఛార్జులతో మాట్లాడి ఈ పాస్ మిషన్, స్మార్ట్ కార్డుల పనితీరును అడిగి తెలుసుకున్నారు.

సీసీ కెమెరాల పనితీరు పరిశీలన

ఫిల్లింగ్ స్టేషన్లలోని సీసీ కెమెరాలు సక్రమంగా పని చేస్తున్నాయో లేదో పరిశీలించారు. ఇప్పటికే అన్ని స్టేషన్ల కెమెరాలు ప్రధాన కార్యాలయానికి అనుసంధానమై ఉన్నాయని.. నిరంతరం వాటి ద్వారా అక్కడి పరిస్థి తిని పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, సీజీఎం విజయరావు, సంబంధిత జీఎం, డీజీఎం, మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలాలను గుర్తించి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు

జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 01 (జనం సాక్షి)

మల్కాజ్గిరి, కూకట్ పల్లిలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల భవన నిర్మాణానికి స్థలము గుర్తించి త్వరలోనే నిర్మాణము జరుగునట్లు తగిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేటులోని విసి సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ అండ్ రివ్యూ కమిటీ, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్‌లతో కలిసి డిగ్రీ కళాశాలలలో మౌలిక వసతులు, నిర్వహణ పై

సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. మల్కాజ్గిరి, కూకట్ పల్లి మండలాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి, అవసరమైన స్థలాలను గుర్తించి త్వరలోనే నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్కాజ్గిరిలో ఒకే భవనంలో జూనియర్, డిగ్రీ కళాశాలలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు సరిపడా స్థలం, వాడుకునేందుకు నీటి వసతి లేదని ప్రిన్సిపాల్ తెలుపగా, కళాశాల నిర్మాణానికి స్థలం గుర్తిస్తామని, మౌలిక వసతులు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో ఈ విద్యాసంవత్సరం లో జరిగిన ప్రవేశాల గురించి ప్రిన్సిపల్స్‌ను అడిగి తెలుసుకున్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో అన్ని డిగ్రీ కోర్సు లలో విద్యార్థుల శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్స్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ అలివేలు మంగమ్మ, శైలజ, సునీత, సుమలత, కళాశాలల కో ఆర్డినేటర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

హోంగార్డ్ కుటుంబానికి 30 లక్షల చెక్ అందజేత

శేరిలింగంపల్లి, మార్చి 01 (జనంసాక్షి) :

విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఓ హోంగార్డ్ కుటుంబానికి 30 లక్షల రూపాయల చెక్కును సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జోయల్ డేవిస్ శుక్రవారం అందజేశారు. ఈ మేరకు సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో హోంగార్డ్ విభాగం అడిషనల్ డిసిపి రవి చంద్రన్ రెడ్డి, కార్ హెడ్ క్వార్టర్స్ ఏడిసిపి శామీర్, ఏసిపి కృష్ణ హెచ్డిఎఫ్సి బ్యాంక్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ కందికొండ సత్యనారాయణ తదితరులతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గతేడాది నవంబర్ 7న మేడ్చల్ జోన్ పరిధి రావల్ కోల్ కమాన్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ విధులను కొనసాగిస్తున్న మారుతి అనే హోంగార్డ్ అకస్మాత్తుగా దూసుకొచ్చిన ట్రక్ ప్రమాదం వల్ల తీవ్రంగా గాయపడి ఆస్పత్రికి తరలిస్తుండగానే దుర్మరణం చెందాడని జాయింట్ సిపి జోయల్ డేవిస్ తెలిపారు. హోంగార్డు నెలవారి వేతనం ఖాతాలు హెచ్డిఎఫ్సి బ్యాంకులో కొనసాగిస్తున్న నేపథ్యంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన సదరు ఉద్యోగికి ప్రత్యేక పాలసీ విధానం ద్వారా 30 లక్షల రూపాయల బీమాను వర్తింపజేయడం జరుగుతుందని, ఇందులో భాగంగానే 30 లక్షల రూపాయల మొత్తాన్ని హెచ్డిఎఫ్సి డిప్యూటీ వైస్

ప్రెసిడెంట్ కందికొండ సత్యనారాయణ, గచ్చిబౌలి డిఎల్ఎఫ్ హెచ్డిఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ శర్మిష్ఠ, రీజనల్ మేనేజర్ శ్రేయ సోని, సీనియర్ మేనేజర్ రాజేష్ తంగుడు తదితరులు మారుతి కుటుంబానికి చెక్కు రూపంలో అందించడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో భాగంగా దుర్మరణం చెందిన మారుతి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తూ ఆయన అంకితభావానికి నిదర్శనంగా తమ వంతు సహకారాన్ని అందించడం జరిగిందని జాయింట్ సిపి జోయల్ డేవిస్ తెలిపారు. మారుతికి భార్య భాగ్యలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారని, హెచ్డిఎఫ్సి అందజేసిన చెక్కు ద్వారా వారి కుటుంబానికి కొంత లబ్ధి చేకూరుతుందని భావిస్తున్నామని ఆయన తెలిపారు.

కార్మికులు బాగుంటేనే కార్పొరేషన్ బాగుంటుంది

మేయర్ జక్కా

సదా సీదాగా పిర్జాదిగూడ సర్వసభ్య సమావేశం

మేడిపల్లి మార్చి 01 జనం సాక్షి:

మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే కార్మికులు బాగుంటేనే కార్పొరేషన్ బాగుంటుంది అని మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశం నిర్వహించారు.అనంతరం 23 అంశాలతో కూడిన తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2024-25 సంవత్సర అంచనా బడ్జెట్ మరియు 2023-24 సంవత్సర సవరణ బడ్జెట్ ను సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

31-03-2025 నాటికి మిగులు అంచనా నిల్వ 72.48 లక్షలు.. అనంతరం విలేకరుల సమావేశంలో మేయర్ మాట్లాడుతూ.. పిర్జాదిగూడ కార్పొరేషన్ లో పనిచేసేటువంటి కార్మికులకు ఏమైనా జరుగుతే వారికి 5 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.. మంచినీటి సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నటువంటి వినియోగదారులకు క్యాన్ నెంబర్ లేనిచో సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులను కలిస్తే క్యాన్ నెంబర్ను పొందవచ్చని తెలిపారు. పీర్జాదిగూడ నగరాన్ని మోడల్ సిటీగా మార్చాలనే లక్ష్యంతో ప్రజలకు నాలుగు సంవత్సరాల నుండి పారదర్శక పాలన అందిస్తూ మెరుగైన మౌళిక సదుపాయలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సంబంధిత అధికారులు తమకు

అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేసి అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని దిశానిర్దేశం చేయడం జరిగింది అని నగర పరిధిలో ప్రజలకు అవసరమైన తాగునీరు, సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ ఇతర సమస్యలు లేకుండా చూస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్, మేనేజర్ లతోపాటు కార్పోరేటర్లు సుభాష్ నాయక్, శారద, అనంతరెడ్డి, హరి శంకర్ రెడ్డి యుగంధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,బండి రమ్య లతోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పద్దుల వివరాలు

01-04-24 అంచనా ప్రారంభ నిలువ (మున్సిపల్ సాధారణ నిధులు) రూ 40.29 లక్షలు
2024-2025 పన్నులపై ఆదాయంఅంచనా-2010.00లక్షలు
ఇతర పన్నులపై ఆదాయం అంచనా-2652.00లక్షలు
మొత్తం 4702.00లక్షల
నాన్ ప్లాన్ గ్రాంట్లపై అంచనా ఆదాయం-695.80లక్షలు
ప్లాన్ గ్రాంట్ల పై అంచనా ఆదాయం-15.00లక్షలు
ఇతర గ్రాంట్లపై అంచనా ఆదాయం-360.00లక్షలు
మొత్తంొ 5773.09 లక్షలు 2024-25
అంచనా వ్యయం (గ్రాంట్లు కలుపుకొని)
5700.61 లక్షలు

గృహజ్యోతి జీరో బిల్లుల పంపిణీ ప్రారంభం

సంతోషంలో లబ్ధిదారులు

ఎల్బీనగర్, మార్చి1(జనం సాక్షి)

కొత్తపేట డివిజన్‌లో పలు ప్రాంతాలలో శుక్రవారం విద్యుత్ జీరో బిల్లు లు పంపిణీ ప్రక్రియ ప్రారంబించారని కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ అధికారులు 200 యూనిట్స్ లోపు ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి సున్నా బిల్లులు ఇచ్చినారని ఈ కార్యక్రమన్నీ స్థానిక నాయకులు లింగాల కిషోర్ గౌడ్ దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఎల్బి నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్ ఆదేశాల మేరకు నిత్యం ప్రజల కు అందుబాటులో ఉంటామని తెలియజేసారు. అదేవిదంగా ఎవరికీ ఐతే రేషన్ కార్డు ఉండి కూడా ఈ పథకం ఇంకా రాని వారు బాధ పడవద్దు అని మరలా అప్లై చేసికోవచ్చు అని తెలిపారు. మండల ఆఫీస్‌కీ తెలపండి అని స్థానికులకు తెలియజేసారు. దింతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేసిన ప్రజలు..

చోరీలకు పాల్పడితే కఠిన చర్యలు

త్వరితగతిన కేసును ఛేదించిన సిబ్బందికి అభినందనలు

డిఎస్పి బాలకృష్ణారెడ్డి

తాండూరు మార్చి 1(జనం సాక్షి)

చోరీలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డిఎస్పి బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ సీఐ సంతోష్ కుమార్ డీఎస్పీ బాలకృష్ణారెడ్డి కలిసి మీడియాతో మాట్లాడుతూ..గత నెల 16న మధ్యాహ్నం తాండూరు ఆర్టీసీ బస్ స్టేషన్ లో నారా నాగప్ప తండ్రి మణికయ్యప్ప, చించొలి, గుల్బర్గా జిల్లా తాండూర్ నుండి హైదరాబాద్ వెళ్లుచుండగా బస్ ఎక్కే సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన జేబులో నుండి 49000 రూపాయలు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినారని పిర్యాదు రాగ క్రైం. నంబర్ 50/2023 యుఎస్ 379 ఐపిసి నందు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహించారు. కేసు దర్యాప్తులో భాగంగా శుక్రవారం ఉదయం 7 గంటలకు బస్ స్టేషన్‌లో అనుమానంగా ఇద్దరు వ్యక్తులు తిరుగుతున్నారని సమాచారం రాగా వారిని పట్టుకుని విచారించగా వారి పేర్లు వానర్చే చంద్రయ్య తండ్రి ఆంజనేయులు అదేవిధంగా వానర్చే బద్రయ్య తండ్రి ఆంజనేయులు నివాసం కృష్ణ జిల్లా ఆంధ్ర ప్రదేశ్ అని తెలిపారు. వారిని పిఎస్‌కు తీసుకుని వచ్చి విచారించగా 17 రోజుల క్రితం బస్టాండ్ ఏరియాలో బస్సు ఎక్కే సమయంలో ఒక వ్యక్తి జేబులో నుంచి దొంగతనం చేయడం జరిగింది అని ఒప్పుకోవడం జరిగింది. వారి వద్ద నుండి 18,000 రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ నేర పరిశోధన ప్రతిభ కనబరిచిన సిబ్బంది అంజద్, శివ, షబీల్ మరియు సాయప్పలను డిఎస్పి అభినందించారు. ఈ సమావేశంలో సబ్ ఇన్స్పెక్టర్ కాశీనాథ్, క్రైమ్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పంజాగుట్ట స్మశాన వాటికలో అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలి

కమిషనర్ రోనాల్డ్ రోస్

హైదరాబాద్, మార్చి 01 జనం సాక్షి:

పంజాగుట్ట స్మశాన వాటికలో అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కార్పొరేటర్ మన్నే కవిత తో కలిసి కమిషనర్ పంజాగుట్ట స్మశాన వాటిక, వేంకటేశ్వర కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను కార్పొరేటర్ కమిషనర్ దృష్టి కి తెచ్చారు. స్మశాన వాటికలో కొత్తగా అభివృద్ధికి కోసం చేపట్టిన అసంపూర్తి పనులకు అనుమతి ఇస్తూ నేటి నుండే పనులను చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. అంతేకాకుండా ఆఫీస్ గది మిగిలిన పనులకు కూడా కమిషనర్ మంజూరు చేస్తూ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సింగిడి కుంట నాలా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా నాలాబాక్స్ డ్రైన్ పునర్నిర్మాణానికి బీట్ వైజ్ మంజూరు చేశారు అంతేకాకుండా క్యాచ్ పిట్స్, రోడ్డు మరమ్మత్తులు, వెంటనే టెండర్ పూర్తి చేసి వచ్చే వర్ష కాలం నాటికి నాలా బాక్స్ డ్రైన్ పనులు ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. బంజారా హిల్స్ రోడ్డు నంబర్ 10లో గల డిస్పూట్ స్థలంలో మల్టీ లెవెల్ పార్కింగ్ నిర్మాణానికి అదేవిధంగా తట్టి ఖాన రిజర్వాయర్ సైట్ వద్ద కుద్ద కూడా మల్టీ లెవెల్ పార్కు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని

టౌన్ ప్లానింగ్ అధికారులను అదేశించారు. అంతకు ముందు కమిషనర్ జెవిఆర్ పార్క్‌లో చేపట్టి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. టాయిలెట్ మరమ్మత్తులు, గ్రీనరి అభివృద్ధి, ఎలక్ట్రికల్ ఇంప్రూవ్ మెంట్, ఎస్‌టిపి సీవరేజ్ ట్రీట్మెంట్ పొంట్ పరిశీలించి కెపాసిటీ పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు. దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఎంటమాలజి అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రే, ఎస్.ఈ రత్నాకర్, యుబిడి అదనపు కమిషనర్ డాక్టర్ సునంద తదితరులు పాల్గొన్నారు.

కుళ్ళిన ఆహారంతో ప్రజలకు ప్రాణ సంకటం

రాజేంద్రనగర్, మార్చి 1(జనం సాక్షి)

రాజేంద్రనగర్ అత్తాపూర్‌లోని ఎస్వీఎం వెంగమాంగ హోటల్లో జిహెచ్ఎంసి అధికారుల తనిఖీలో వారం రోజులుగా కుళ్ళిన ఆహార పదార్థాలు పట్టు పడడంతో నువ్వేర పోయిన స్థానిక ప్రజలు. శుక్రవారం అత్తాపూర్‌లోని ఎస్వీఎం వెంగమాంగలో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కమిషనర్ కె.రవి కుమార్ తనిఖీలో భాగంగా వారం రోజులుగా ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన కుళ్ళిపోయిన చికెన్, తందూరి చికెన్లను గుర్తించి రూ.50 వేలు పెనాల్టీ వేసిన అధికారులు.ఈ కుళ్ళిపోయిన ఆహార విషయంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అక్కడికి చేరుకొని ఆధారాలు సేకరిస్తున్న తరుణంలో మీడియాపై చిత్రీకరించొద్దంటూ చిందులు వేసిన యాజమాన్యం. ఇక ఈ వ్యవహారంపై జిహెచ్ఎంసి అధికారులను వివరణ కోరగా రూ.50వేలు జరిమానా విధించామని తెలియజేశారు. దీనిపై స్థానికులు మాట్లాడుతూ ఇంతటి కుళ్ళిన ఆహార పదార్థాలలో కేవలం 50, వేలు ఫైన్ వేయడం సమంజసం కాదని, గతంలో కూడా ఈ హోటల్‌పై ఫిర్యాదు చేసిన జిహెచ్ఎంసి అధికారులు స్పందించలేదని వారు వాపోయారు. ఇప్పుడు ప్రత్యక్షంగా కుళ్ళిపోయిన ఆహార పదార్థాలు పట్టుబడిన కూడా కేవలం రూ.50 వేలు పైన్ విధించడం ఏంటని వారు ప్రశ్నిస్తూ ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న హోటల్ యాజమాన్యంపై ఉన్నతాధికారులు స్పందించాలని తగిన చర్యలు చేపట్టాలని వారి కోరారు.

ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా, మార్చి 01 (జనం సాక్షి)

ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ధరణి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 వ తేదీ నుండి 9 వరకు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శామీర్ పేటలోని తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. నిర్ణీత గడువు లోపు ధరణి పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాల పనితీరును పరిశీలించారు. రికార్డులను పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పెట్ తహశీల్దార్ యాదగిరిరెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్

ఎల్బీనగర్, మార్చి1 (జనం సాక్షి)

హస్తినాపురం డివిజన్ పరిధిలోని కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించనున్నట్లు కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. డివిజన్ పరిధిలోని ఇంద్రప్రస్థ కాలనీ ఫేస్ 2 కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు శుక్రవారం కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాయితి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించి కృషి చేయనున్నట్లు తెలిపారు. కాలనీలో పది లక్షల చే బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టినందుకు కార్పొరేటర్ కు కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే సంబంధిత అధికారులను వివరించి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. హస్తినాపురం డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ప్రణాళికలు తయారుచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

కాప్రా, మార్చి ఒకటి (జనంసాక్షి)

కుషాయిగూడ చాకలి బస్తీలో సీసీ రోడ్ల పనులు అధికారులతో కలిసి శుక్రవారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు. కుషాయిగూడ చాకలిబస్తిలో 8 నుండి 10 గల్లీల లో 600 మీటర్ల పొడవున సిసి రోడ్ల పనులు పరిశీలించారు. సిసి రోడుల పనులు నాణ్యత లోపం లేకుండా వేగవంతంగా పూర్తిచేసి త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. చాకలి బస్తీలోని కాలనీవాసులు సంతోషం వ్యక్తం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చర్లపల్లి డివిజన్‌లో అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులు ప్రారంభిస్తూ, ప్రజల కు ఇబ్బందులు కలగకుండా, ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ,ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధి వైపు కార్పొరేటర్ శ్రీదేవి సారధ్యంలో అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ కీర్తి, వర్క్ఇన్స్పెక్టర్ ప్రవీణ్, కుషాయిగూడ అసోసియేషన్ ప్రతినిధులు బత్తుల శ్రీకాంత్ యాదవ్, వెంకటేష్, క్రాంతి, సాకేత్ గౌడ్, చరణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారాం రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, బాల్ రెడ్డి, యాదగిరి, అంజి రెడ్డి, కెవిఎల్ఎన్ రావు, గోపాల్ యాదవ్, అల్లూరయ్య, సతీష్ గౌడ్ కరీం, వంశీ, సర్ఫారాజ్, హీరా లాల్ నాయక్, లింగం నాయక్, ఖదీర్, బాల్ నర్సింహ, భాను, వెంకట్ రెడ్డి, మూస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
02 మార్చి 2024

జిల్లాలో 30, 30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు

డిఎస్పీ ఎన్ లింగయ్య

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ఈ నెల రోజులు మార్చ్ 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని డిఎస్పీ ఎన్. లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారులకు ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిదులు, ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండాపై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

పెండింగ్ రెవిన్యూ సమస్యల పరిష్కారానికి మూడు టీంల ఏర్పాటు

శివ్వంపేట మార్చి 1 జనం సాక్షి :

ధరణిలో పెండింగ్ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం మన మండలంలో మూడు టీంలను ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ శ్రీనివాస్ చారి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే మండల కేంద్రమైన శివంపేటలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ అధికారులతో తహసిల్దార్ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ధరణి పెండింగ్ సమస్యలపై మండల రెవెన్యూ అధికారులు కులంకశంగా చర్చించారు. మండల రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసం మూడు టీంలను ఏర్పాటు చేశారు. ఒకటి తాసిల్దార్ ధి, రెండవది ఉప తాసిల్దార్‌ధి, ఇద్దరు ఆర్ఐతో కలిపి మూడవ టీంను ఏర్పాటు చేశారు. ప్రధానంగా పెండింగ్ రెవెన్యూ దరఖాస్తులను ఈ టీంలు పరిశీలించి, పై అధికారులకు నివేదిక సమర్పిస్తారు. మండల స్థాయి తహసిల్దార్ ద్వారా డిజిటల్ సంతకం, క్యాస్ట్, జండర్, పౌతీ విరాసత్ తహసిల్దార్ పరిధిలో పరిష్కరించబడతాయన్నారు. వ్యవసాయ భూమిని వ్యవసాయతర భూమిగా మార్చిన నాలా కన్వర్షన్లు అన్ని తహసిల్దార్ పరిశీలించి, సంబంధిత ఆర్డీవోకు రేఫర్ చేయడం జరుగుతుందని తహసిల్దార్ శ్రీనివాస్ చారి తెలిపారు. మిగతా దరఖాస్తులు అన్ని యధావిధిగా జిల్లా కలెక్టర్‌కు పంపించడం జరుగుతుందని తహసిల్దార్ అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఉప తాసిల్దార్ షఫీయోద్దిన్, ఆర్ఐలు కిషన్, సునీల్ చౌహాన్, ఇతర రెవెన్యూ కిందిస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



సఫాయి ఖర్మచారిని సన్మానించిన బిజెపి నేతలు

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట మున్సిపాలిటీలో 60 ఏళ్ల పాటు సఫాయి కర్మచారినిగా పని చేసిన మ్యాతరి తప్ప రిటైర్మెంట్ అయిన సందర్భంగా శుక్రవారం బిజెపి నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నాగు రావు నామాజీ మాట్లాడుతు సఫాయి కార్మికులు తాము మురుగులో మునిగి ప్రజల ఆరోగ్యం కాపాడి వారి జీవితాలను మెరుగు పరిచారని అన్నారు. అలాంటి వారికి మనమంతా రుణపడి ఉండాలని అన్నారు. కర్మచారులకు ప్రధాని నరేంద్రమోడీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చి వారి సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. దేశంలో ఖర్మ చారుల కాళ్ళు కడిగి గుర్తించింది ప్రధాని నరేంద్రమోడీ ఒక్కరేనని అన్నారు.వారికి గౌరవ మర్యాదలు ఇవ్వాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్ పాండు రెడ్డి, ప్రధాకార్యదర్శి రఘు రామయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో జీరో కరంటు బిల్ ప్రారంభం

వనపర్తి బ్యూరో మార్చి 01 (జనం సాక్షి)

వనపర్తిలో గృహ జ్యోతి కార్యక్రమం ప్రారంభమైంది. వనపర్తిలోని 33వ వార్డులో టిఎస్ఎస్పిడిసిఎల్ లైన్ మెన్ సుదర్శన్ రెడ్డి మీటర్ రీడింగ్ తీశారు. సీనియర్ విలేకరి పోలిశెట్టి బాలకృష్ణకు చెందిన విద్యుత్ గృహ మీటర్ నంబర్ 1543 రీడింగ్ స్కాన్ చేశారు. గృహ జ్యోతి ఉచిత కరంటు బిల్ లో 45 యూనిట్లు ఉంది. బిల్లులో జీరో ఉంది.వనపర్తిలో జీరో కరంటు బిల్ అమల్లోకి వచ్చింది. వనపర్తి జిల్లాలో విద్యుత్ సరఫరా బాగుందని విద్యుత్ ఎస్ఇ నాగేందర్ కుమార్, డిఇ నరేందర్ చెప్పారు. సమస్య ఉంటే తెలుపాలని వారు ప్రజలను కోరారు.

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీగా నిఘా ఉంచాలి

- **అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలి**
- **జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

వనపర్తి బ్యూరో మార్చి 01 (జనం సాక్షి)

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద చీఫ్ సూపరింటెండెంట్లు పకడ్బందీగా నిఘా ఉంచాలని, ఎవరైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ శుక్రవారం చీఫ్ సూపరింటెండెంట్లతో వెబెక్స్ సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లదే కీలక బాధ్యత అని ఆదేశించారు. పరీక్షల ప్రశ్నాపత్రాల్ని, సమాధాన పత్రాల్ని చీఫ్ సూపరింటెండెంట్ సమక్షంలోనే తరలించాలని, అది కూడా క్లోజ్డ్ వాహనాల్లోనే తరలించాలని సూచించారు. ఇందుకోసం తహసీల్దార్లతో చీఫ్ సూపరింటెండెంట్లు సమన్వయం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా తహసీల్దార్లు తమ పరిధిలోని పరీక్ష కేంద్రాలను విజిట్ చేయాలని చెప్పారు. పరీక్ష కేంద్రానికి కనీసం వంద మీటర్ల దూరంలో పార్కింగ్ ఉండేలా చూడాలని సూచించారు. సెల్ ఫోన్‌తో మాత్రం ఎగ్జామ్ చీఫ్ సుపరింటెండెంట్‌తో సహా ఏ ఒక్కరూ పరీక్ష కేంద్రం లోపలికి తీసుకెళ్లడానికి అనుమతి లేదని సూచించారు. ఒకవేళ ఎవరైనా తీసుకెళితే వారిపై కేసు నమోదు చేయాలని సూచించారు. పరీక్షల్లో కాపీయింగ్‌కు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆకాశం ఇవ్వరాదని పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థులంతా నిర్దేశిత సమయం కంటే అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒక రెండు మూడు నిమిషాలు ఆలస్యం అయినా కానీ విద్యార్థి సరైన కారణం చూపించగలిగితే అట్టి విద్యార్థికి పరీక్ష కేంద్రంలో అనుమతించాలని సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీయే

బిజెపి నాయకులు భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

కొమురవెల్లి మార్చి 01జనం సాక్షి:

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, మూడోసారి దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని చేయాలని భువనగిరి మాజీ ఎంపీ బుర్ర నర్సయ్య గౌడ్ ప్రజలను కోరారు. శుక్రవారం కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ తలపెట్టిన విజయ సంకల్ప యాత్ర ప్రచార రథానికి కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో పూజలు నిర్వహించి యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసయ్య గౌడ్ మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో ప్రారంభమైన ఈ యాత్ర పార్లమెంటు పరిధిలో మొత్తం కొనసాగుతుందని అన్నారు.నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ఒక్క భువనగిరి పార్లమెంటు పరిధిలో తను ఎంపీగా ఉన్నప్పుడు 9 వేల 36 కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేశామన్నారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉండడంతోనే ఇది సాధ్యమైందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీపై పోరాటం చేసింది, భారతీయ జనతా పార్టీ ఒక్కటేనని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి, ప్రజలు చరమ గీతం పాడారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడం తప్ప చేసేదేమీ లేదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మూడోసారి దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ అవుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జనగామ బిజెపి అధ్యక్షులు, గంగాడి మోహన్ రెడ్డి, ఆరుట్ల దేశమంత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, నియోజకవర్గ కో కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు భైరవభట్ల చక్రధారి, జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్, బొంగుని సురేష్ గౌడ్, నాయకులు బూర్గోజు నాగరాజు, కొయ్యడ మల్లేశం, గణబోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

శాఖ పరమైన ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించాలి

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

శాఖ పరంగా కొనసాగే ప్రగతి పనుల పై ప్రత్యేక దృష్టి సాధించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తన చాంబర్లో వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, మత్స్య సహకార శాఖ జిల్లా అధికారులతో శాఖా పరమైన ప్రగతి పనులు, నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్షించారు. శాఖల వారిగా జరిగే అభివృద్ధి పనులు, చేయాల్సిన పనులపై కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయలని ఆదేశిం చారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, మత్స్యశాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

త్వరలో ఇందిరమ్మ గ్రామ కమిటీ వేస్తాం

చేర్యాల మార్చి 01 (జనం సాక్షి):

త్వరలో ఆకునూరు గ్రామ ఇందిరమ్మ కమిటీ వేయనున్నట్లు కాంగ్రెస్ గ్రామ నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షుని ఎన్నిక చేసినట్లు కొంతమంది ప్రచారం చేసుకుంటున్నారని ఈ ప్రచారాన్ని తాము ఖండిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు వెలుగల రఘవీర్, జంబూల వెంకటరెడ్డి అన్నారు. త్వరలో అందరి సమక్షంలో ఒక నిర్ణయం తీసుకొని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతపురి సత్యం, తాడికొండ రాములు, కోయినేని నర్సయ్య, శిగుళ్ల బాలరాజు, కంతుల ఐలయ్య, గ్రామ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

చల్లా వంశీచంద్ రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయండి

మారేపల్లి సురేందర్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డి ఈ నెల 4న మహబూబ్ నగర్, హన్వాడ మండలాల్లో నిర్వహించే పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఈ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్, హన్వాడ మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలను దౌర్జన్యాలను ప్రజలకు వివరించేందుకే ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల వలే పని చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బీద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలంగాణ అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో పనిచేసిన విధంగానే ఎంపీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్పి వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, మహబూబ్ నగర్ మండల్ అధ్యక్షుడు మల్లు నర్సింహా రెడ్డి, హన్వాడ మండల అధ్యక్షుడు బి మహేందర్, మండల జనరల్ సెక్రెటరీ రాజు నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భగలాముఖీ శివాలయంలో హరీష్ రావు ప్రత్యేక పూజలు

శివ్వంపేట మార్చి 1 జనంసాక్షి:

మండల కేంద్రమైన శివంపేట బగలాముఖి శక్తిపీఠంలో ప్రారంభమైన అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ పూజల ముగింపు కార్యక్రమానికి మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, నిజామాబాద్ ఎమ్మెల్సీ మహేష్ గౌడ్, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు, కార్పొరేషన్ ల మాజీ చైర్మన్లు చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి దంపతులు, ఎర్రోళ్ల శ్రీనివాస్, గోల్డ్ మెన్ చిన్నభాయ్ భగలాముఖి ట్రస్ట్ సభ్యులు, శివ్వంపేట జడ్పీటీసీ పబ్బా మహేశ్ గుప్తా స్వాతి దంపతులు, బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, పట్లోళ్ల తిరుపతిరెడ్డి రమాదేవి దంపతులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, కౌన్సిలర్ బుచ్చెష్, శివంపేట మండల పరిషత్ ఉపాధ్యక్షులు రేవా రమాకాంత్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్, స్థలదాత, శివ్వంపేట మాజీ సర్పంచ్ పబ్బా రమేష్ గుప్తా స్వరూప దంపతులు, మాజీ వైస్ ఎంపీపీ జ్యోతి ఆంజనేయులు, ఎర్రోళ్ల శ్రీనివాస్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ గౌడ్, చంద్రకళ శ్రీశైలం యాదవ్, కల్లూరి వెంకటేష్, కొండల్, పోచాగౌడ్, బిజెపి నాయకులు వాళ్దాస్ మల్లేష్ గౌడ్, బుచ్చేష్, పెద్దపులి రవి, నారాయణ గారి వినోద్, మంజరి శ్యామ్ వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు.

శివాలయంలో హరీష్ రావు రుద్రాభిషేకం

మండల కేంద్రమైన శివంపేట లో ఉన్న పురాతనమైన శివాలయంలో ప్రముఖ వేద పండితులు బగలాముఖీ ఉపసకులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పురాతనమైన మరకత లింగానికి న్యాసపూర్వక రుద్రాభిషేకం చేపట్టారు. ఈ సమయంలో హరీష్ రావు వెంట శివంపేట జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా తదితరులు ఉన్నారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన ముఖ్య కార్యనిర్వాహణాధికారి యాదయ్య

వీపనగండ్ల, మార్చి 1 (జనం సాక్షి)

వీపనగండ్ల మండల ప్రజా అభివృద్ధి కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా పరిషత్ ముఖ్య నిర్వాహక అధికారి యాదయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే వేసవికాలం దృష్ట్యా మొక్కలకు నీళ్లను క్రమం తప్పకుండా పెట్టాలని అదేవిధంగా హరితహారం లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లకు క్రమం తప్పకుండా నీళ్లు పెట్టాలని సలహా ఇచ్చారు. ఉపాధి హామీ పనులలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉపాధి హామీ కూలీలకు పని కల్పిస్తూ వేసవికాలం దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, పి.ఆర్.ఏ మెహర్ తేజ, కార్యాలయ పర్యవేక్షకులు రవి, నారాయణ ఏపీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా శిశుమందిర్ 39వ వార్షికోత్సవ వేడుకలు

- **సంస్కృతి సంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు చూపిన ఆకర్షణీయమైన ప్రదర్శనలు నృత్యాలు**
- **శిశుమందిరాలు సమాజానికి సాంస్కృతిక వారదులు**
- **మఖ్తల్ మున్సిపల్ చైర్మన్ బాల్చేడ్ పావని మల్లిఖార్జున్**
- **సంస్కారాలే తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే అసలైన ఆస్తులు..**
- **తపస్ జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణా రెడ్డి**

మక్తల్ మార్చి 01 (జనం సాక్షి)

సరస్వతి శిశు మందిర్ మక్తల్ పాఠశాల 39వ వార్షికోత్సవ వేడుకలు లైన్స్ క్లబ్ మక్తల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్తల్ మున్సిపల్ చైర్మన్ బాల్చేడ్ పావని మల్లికార్జున్, ముఖ్య వక్తగా షేర్ కృష్ణారెడ్డి తపస్ జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బాల్చేడ్ పావని మల్లికార్జున్ పూజ కార్యక్రమం నిర్వ హించి మాట్లాడుతూ సరస్వతి శిశు మందిరాలు సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలని దేశభక్తి క్రమశిక్షణ మానవీయ విలువలకు మారుపేరని కొనియాడారు. ఈ పాఠశాలలో చదువుకున్న వ్యక్తులు జీవితంలో ఏ రంగంలోనైనా అగ్రగామి గాని నిలిచే దిశగా పయనిస్తారన్నారు. తల్లిదం డ్రుల పట్ల గురువుల పట్ల సమాజం పట్ల ఏ విధంగా మెలగాలో నేర్పించే సదాచారం చాలా అద్భుత మని అన్నారు. అనంతరం ప్రధాన వక్త తపస్ జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేటి సమా జంలో విద్యుత్‌తో పాటు విలువలు సంస్కారం చాలా ముఖ్యమని ఎంత చదువులు చదివినప్పటికీ సంస్కా రం క్రమశిక్షణ లేకపోతే వాటికి విలువ ఉండదని అలాంటి విలువలను ఆధారంగా చేసుకుని విద్యా బోధన చేసే శిశు మందిరాల అవసరం ప్రతి గ్రామానికి ఉన్నదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులు మాత్రమే అందించి మా పిల్లలకు అంతా చేసాం అని గర్వపడుతున్నారని కానీ ఆ ఆస్తిని సంపాదించడం కోసం తాము పడిన కష్టాన్ని శ్రమను పిల్లలకు వివరించాలని అప్పుడే తల్లిదండ్రులపై ఆస్తులపై గౌరవం ఏర్పడుతుందని అన్నారు. ఎంతటి ముఖ్యమైన పనులున్నప్పటికీ రోజుల్లో కొంత సమయాన్ని పిల్లలతో గడపడానికి వెచ్చించాలని మంచి చెడు సంస్కారం ప్రేమ వంటి భావనలను పిల్లలను నింపేందుకు ప్రయత్నం చేయాలని రామాయణం మహాభారతం వంటి మన గ్రంథాల యొక్క నీతి కథలను అందులోని సారాన్ని పిల్లలకు అందజేయాలని వారు అన్నారు. పెరిగిపోతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల పిల్లలు తప్పుదోవ పట్టే అవకాశం ఉందని కాబట్టి నిరంతరం పిల్లలకు మార్గదర్శనం చేయవలసిన అవసరం ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సమాజానికి కూడా ఉన్నదని అన్నారు. స్నేహం చేసే వ్యక్తుల వ్యవహార శైలి కూడా వారి జీవితంపై ప్రభావం చూపిస్తుంది కాబట్టి తాము ఎలాంటి వారితో స్నేహం చేయాలన్న విషయాన్ని కూడా తల్లిదండ్రులు పిల్లలకు బోధించాలని అన్నారు. పిల్లలకు తాము అందించే సంస్కారమే అసలైన ఆస్తిని తల్లిదం డ్రులు భావించినప్పుడు మాత్రమే పిల్లల్లో సంపూర్ణ మూర్తిమత్వం కలగడానికి అవకాశం ఉందని ఆ దిశగా ప్రయత్నం చేస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిరాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంత ఉందని అన్నారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల అభివృద్ధికై తోడ్పడిన వారికి పాఠశాల కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు ఆచార్యులు, తల్లితండ్రులు విద్యార్థులు ప్రేక్షకులు పాల్గొన్నారు.

జనంసాక్షి ఎఫెక్ట్

'కంపుకొడుతున్న బయ్యారం' కథనానికి స్పందన

- జిల్లా పంచాయతీ అధికారుల నుండి ఆదేశాలు
- వెంటనే షాపుల యజమాన్యం కు నోటీసులందించిన పంచాయతీ సెక్రటరీ శ్రీధర్
- డ్రైనేజీలో వ్యర్థాల తొలగింపును దగ్గరుండి పర్యవేక్షించిన బయ్యారం గ్రామపంచాయతీ సెక్రటరీ

బయ్యారం, మార్చి 1 (జనంసాక్షి):
గత నెల 25న బయ్యారం డ్రైనేజీ వ్యవస్థ తీరు ఎలా ఉందో వివరిస్తూ అధికారుల నిర్లక్ష్యంను ఉన్నతాధికారులకు చేరేలా 'కంపుకొడుతున్న బయ్యారం' అనే శీర్షికతో జనంసాక్షి దినపత్రిక లో ప్రత్యేక కథనం వెలువడడంతో జిల్లా అధికారుల నుండి బయ్యారం గ్రామ పంచాయతీకి గ్రామంలో పారిశుధ్యం పై చర్యలు ఎందుకు తీసుకోవడంలేదో వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడంతో బయ్యారం గ్రామపంచాయతీ సెక్రటరీ డ్రైనేజీ ఆక్రమించి ముందుకు వచ్చిన వారికి రెండు రోజుల గడువు విధిస్తూ, వెంటనే డ్రైనేజీలను శుభ్రపరిచేందుకు సహకరించాలని లేని యెడల తామే తొలగిస్తామని నోటీసులు అందజేశారు.ఈ నేపథ్యంలో శుక్రవారం బయ్యారం ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న డ్రైనేజీలోని వ్యర్థాలను పారిశుధ్య కార్మికులతో తొలగించే క్రమంలో బయ్యారం గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీధర్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఇకపై పారిశుధ్య పనులలో ఎలాంటి అలసత్వం ఉండదని, క్రమంతప్పకుండా డ్రైనేజీలలోని వ్యర్థాలను తొలగించేలా చర్యలు చేపడతామని అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి కాకతీయ కళాతోరణం బహూకరించిన భాస్కరాచారి

వరంగల్ ఈస్ట్, మార్చి 01(జనంసాక్షి)
వరంగల్ నగరంలోని రంగసాయిపేటకు చెందిన హస్త కళాకారుడు అయిల భాస్కరాచారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాకతీయ కళా తోరణం తో పాటు మధ్యలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో కూడిన మెమెంటోను తన కుటుంబ సభ్యులు విజయ, శివాని తో కలిసి హైదరాబాదు వెళ్లి ముఖ్యమంత్రి నివాసంలో బహుకరించాడు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాస్కరాచారి తయారుచేసిన కళారూపాన్ని చూసి సంతోషం వ్యక్తం చేసినట్లు భాస్కరాచారి చెప్పారు. ఈ సందర్భంగా తాను ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ 40 సంవత్సరాలుగా హస్తకళలనే ఆధారంగా చేసుకొని జీవిస్తున్న తన కుటుంబానికి ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు భాస్కరాచారి చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి తగిన విధంగా సహాయ సహకారాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు భాస్కరాచారి వివరించారు. తనకు ముఖ్యమంత్రిని కలిసే అవకాశం రావడం సంతోషంగా ఉందని అలాగే మెమెంటోను కుటుంబ సభ్యులతో కలిసి బహుకరించడం మర్చిపోలేనిదని భాస్కరాచారి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. తనతో పాటు తనలాంటి హస్త కళాకారులను ముఖ్యమంత్రి ఆదుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షల నిర్వహణ.

- పరీక్షా కేంద్రాలలో సెల్‌ఫోన్‌లు అనుమతించవద్దు..
- ప్రతి ఎంపిడిఓ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు..
- ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో రివ్యూ నిర్వహించిన సీఎస్..

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి..

ములుగు ప్రతినిధి,మార్చి 01(జనంసాక్షి):
ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజిపి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని దీనికోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. ఇంటర్, 10వ తరగతి పరీక్ష కేంద్రాల లోపలికి ఎవరు సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలులేదని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా సజావుగా పరీక్షలు నిర్వహించాలని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన రూట్లలో బస్సు సర్వీసులు నడపాలని, కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ చిన్న పొరపాటు కూడా జరగకుండా సజావుగా పరీక్ష నిర్వహించాలని సీఎస్ సూచించారు.
ప్రతి ఒక్క అర్హుడికి ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సిఎస్ తెలిపారు.ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు కోసం అవసరమైన మేర డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని, ప్రతి ప్రజా పాలన సేవా కేంద్రంలో అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్ తదితర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని సిఎస్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్ ఫోన్ తీసుకొని రావద్దని, ఈ అంశాన్ని మరోసారి స్పష్టం చేస్తూ ప్రతి పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఇంటర్, 10వ తరగతి పరీక్షలు జిల్లాలో సమర్థవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరగవద్దని తెలిపారు. ప్రభుత్వం మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా పథకాలను అమలు చేస్తుందని, ఇందుకోసం లబ్ధిదారుల ఎంపికకు మార్గదర్శకాలు జారీ చేసిందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ సంఖ్య, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ ప్రజా పాలన దరఖాస్తుల్లో సమర్పించిన వారందరికీ పథకాలు అమలు అవుతాయని, ఇప్పటి వరకు సదరు సమాచారం ప్రజాపాలన దరఖాస్తులలో సమర్పించని వారు ప్రజా పాలన సేవా కేంద్రాలలో తమ వివరాలు అప్డేట్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రతి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పానిని, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, డి ఎస్ పి రవీందర్, జెడ్పి డిప్యూటీ సి ఈ ఓ రమాదేవి, జిల్లా రవాణా అధికారి సిరజ్ ఉర్ రహమాన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించాలి

దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత మోడీదే

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్

స్టేషన్ ఘన్ పూర్ , మార్చి 01 , (జనంసాక్షి) :
వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి గెలిపిం చాలని,దేశాన్ని అన్నివిధాల అభివృద్ధిపథంలో నడిపిం చిన ప్రధాని నరేంద్ర మోడీని ముచ్చటగా మూడోసారి ప్రధానిని చేయాలని బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. బిజెపి విజయ సంకల్ప యాత్రలో భాగంగా డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భాషతోసంబంధంలేకుండా ప్రధానమంత్రి మోడీ ద్వారానే దేశం ఇంత అభివృద్ధి జరిగిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేయడానికి ప్రజ లందరూ సిద్ధంగాఉన్నారని అన్నారు.గ్రామాలను అన్ని విధాల శుభ్రంగా ఉంచుతున్న గ్రామపంచాయతీ కార్మి కుల కాళ్లు కడిగి నెత్తిలో చల్లుకున్న మహానుభావుడు మోడీ అని అన్నారు. కరోనా సమయంలో ఉచిత వ్యాక్సిన్ అందజేసి ప్రజలందరినీ కాపాడడం జరిగింద న్నారు. అంగన్వాడీలకు, ఆశాలకు, ఏఎన్ఎం లకు, ఉపాధి కూలీలకు అండగా నిలిచింది మోడీ ప్రభుత్వం అన్నారు.మహిళాబిల్లు తీసుకువచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని,500 సంవత్సరాలక్రితం ధ్వంసం అయినా రామ మందిరాన్ని నిర్మించిన ఘనత మోడీకే దక్కుతుంద న్నారు. విదేశాల్లోకూడా హిందువు ల కోసం దేవాలయాలు నిర్మించడం జరిగిందన్నారు. ఎరువుల కర్మాగారం ఏర్పాటుచేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చేశారని,కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వడం జరిగిందన్నారు. బిజెపి ప్రభుత్వంలో మత ఘర్షణలు లేవని మోడీ నాయకత్వంలో ఎలాంటి అల్ల ర్లు లేకుండా దేశం ప్రశాంతంగా ఉందన్నారు. దేశాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయ రామారావు, నాయకులు టి రాజేశ్వర్ రావు, కెవిఎల్ఎన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇనుగాల యుగంధర్ రెడ్డి, బొజ్జ పెల్లి సుభాష్, ఐలోని అంజిరెడ్డి,చిలక విజయరావు,ఉడుగుల రమే ష్, సట్ల రమణ, సంపత్ రెడ్డి,పద్మా రెడ్డి, కృష్ణ, కొలను పాక శరత్, నవీన్ రెడ్డి, గుగులోతు మధు, పర్న రాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ హెల్త్ సెంటర్ కు భూమి పూజ

ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకట స్వామి

చెన్నూర్, మార్చి, 01 (జనంసాక్షి)
జైపూర్ మండలంలోని ఇందారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సబ్ హెల్త్ సెంటర్ కు ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి భూమి పూజ చేశారు. గ్రామంలో 20 లక్షల నిధులతో సబ్ హెల్త్ సెంటర్ నిర్మించడం వల్ల గ్రామంలో పేద మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందుబాటులోకి రావడం ద్వారా దూర భారం తగ్గి అందరూ సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండల అధ్యక్షులు మహమ్మద్ ఫయాజుద్దీన్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,మండల నాయకులు, అధికారులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ ఆదిలాబాద్ పర్యటనలు

జయప్రదం చేయండి

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

బైంసా మార్చ్ 01 జనంసాక్షి : నిర్మల్ జిల్లా, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఈనెల 4న అదిలాబాద్ కు ప్రధాని నరేంద్ర మోడీ రానున్న సందర్భంగా బహిరంగ సభను విజయవంతం చేసేలా కార్యకర్తలు పాటుపడాలని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలోఆయన మాట్లాడారు. మూడవసారి ముచ్చటగా మోడీ ప్రధాని కావడం ఖాయం అన్నారు. ఆయన హయాంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. 370 ఆర్టికల్, ట్రిపుల్ తలాక్, అయోధ్యలో రామ మందిర నిర్మాణం చేపట్టి చరిత్రలో నిలిచిపోయారన్నారు. బస్సుల ద్వారా జనాన్ని తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడిన విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేలా నాయకులు కార్యకర్తలు పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా బైంసా మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా ఎన్నికైన దేగాం గ్రామానికి చెందిన సిరం సుష్మారెడ్డిని శాలువాతో సత్కరించి, అభినందించారు. ఆమెతో పాటు పలువురు మహిళలు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో బైంసా ఎంపిపి అబ్దుల్ రజాక్, మాజీ మున్సిపల్ చైర్మన్ బి గంగాధర్,బిజెపి ముధోల్ నియోజకవర్గం కన్వీనర్ తాడేవార్ సాయినాథ్బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్ , బైంసా మండల పట్టణ అధ్యక్షులు భూమేష్, ఏనుపోతుల మల్లేష్, నాయకులసోలాంకే భీమ్రావు, కౌన్సిలర్లు గౌతమ్ పింగ్లె, రావుల సువర్ణ పోశెట్టి, గాలి రవి, బాలాజీ సూత్రవే, తూమొల్ల దత్తాత్రి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్నాం

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలు లాంచనంగా ప్రారంభం

వరంగల్ బ్యూరో, మార్చి 01 (జనంసాక్షి)
తెలంగాణ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు.అభయహస్తం గ్యారెంటీల అమలులో భాగంగా శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 19 డివిజన్ భగతసింగ్ నగర్‌లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అధికారులతో కలిసి కొండా సురేఖ 'మహాలక్ష్మి పథకం' 'గృహ జ్యోతి' పథకాలను లాంఛనంగా ప్రారంభించి లబ్దిదారునికి 200 యూనిట్ల జీరో బిల్లును అందించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత మంగళవారం ముఖ్యమంత్రి చేతులమీదుగా మంత్రులతో కల్సి రాష్ట్ర స్థాయిలో మహాలక్ష్మి పథకం' 'గృహ జ్యోతి' పథకాలను ప్రారంభించుకోగా నేడు జిల్లా కేంద్రాల్లో మంత్రులచే ప్రారంభించుకొంటున్నామని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూపేదల ఇళ్లలో వెలుగులు నింపాలనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, అలాగే మహాలక్ష్మీ పథకం కింద సబ్జిడీతో రూ.500 సిలిండర్ అందిస్తున్నామని అన్నారు.గృహ జ్యోతి పథకం క్రింద వరంగల్ తూర్పు నియోజక వర్షంలోనిని లక్ష 45 వేల మంది, మహాలక్ష్మీ పథకం కింద లక్ష 50 వేల మందికి లబ్ది చేకూరుతున్నదని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వాళ్లకే ఈ పథకాలు వర్తిస్తాయని, ఇది నిరంతర ప్రక్రియ అని, దరఖాస్తు చేసుకొని వారు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఎన్నికల్లో ఇచ్చిన పథకం ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని.. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రెండు హామీలైన 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు చేశామని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. నూటికి నూరు శాతం అన్ని హామీలను అమలు చేస్తామని శ్రీమతి కొండా సురేఖ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఎట్టి పరిస్థితుల్లో ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామన్నారు. రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచేలాగా పాలన చేస్తామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్పిడిసిఎల్ డైరెక్టర్ మోహన్ దాస్, ఎస్ ఈ మధుసూదన్, జిల్లా పౌర సరఫరా, విద్యుత్, రెవిన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- క్యాంపు కార్యాలయం పనులను వేగవంతంగా పూర్తి చేయాలి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి, మార్చి 01 (జనంసాక్షి):
గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లంపల్లి, వావిలాల, దర్దేపల్లి, పాలకుర్తి, గ్రామాల్లో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. బురద మయం లేని గ్రామాలుగా తీర్చి దిద్దడమే తన ముందున్న కర్తవ్యమని, ప్రతి గ్రామంలో సిసి రోడ్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సిసి రోడ్లకు సరిపడా నిధులు ఉన్నాయని మార్చి చివరి కల్లా గ్రామాల్లో రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. క్యాంపు కార్యాలయం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ సెక్రెటరీ బొబ్బల రమణారెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంగాల మల్లారెడ్డి, పాలకుర్తి ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల, నాయకులు పోగు శ్రీనివాస్, మాచర్ల పుల్లయ్య, నలమాస రమేష్, గణేష్, నాయకులు గాదపాక భాస్కర్, పెనుగొండ రమేష్, జలగం కుమార్, గడ్డం యాక సోమయ్య, కారు పోతుల శ్రీనివాస్, పన్నీరు వెంకన్న, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

షాదీముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ,మార్చ్01(జనంసాక్షి)
పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ పున్నం లక్ష్మి అధ్యక్షతన రేగొండ,కొత్తపల్లిగోరి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 151 మంది కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116 విలువ కలిగిన చెక్కులను లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.గత పాలకుల కంటే భిన్నంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజా ప్రభుత్వం అని దళారి వ్యవస్థను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించమని అన్నారు.ఈ కార్యక్రమంలో రేగొండ తహసిల్దార్ సత్యనారాయణ స్వామి,ఎంపిడిఓ ఎం. వెంకటేశ్వరరావు, గొరికొత్తపల్లి ఎమ్మార్వో వీరభద్రమ్ రేగొండ మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల బిక్షపతి మండల యూత్ అధ్యక్షుడు కనకం రమేష్ కాంగ్రెస్ నాయకులు పట్టణ శంకర్ కొలెపాక సాంబయ్య బోయిన వినోద్ కుమార్ తాళ్ల పెల్లి దామోదర్ గౌడ్ ఆయా గ్రామాల ఎంపీటీసీలు మహిళలు పాల్గొన్నారు.

మహా శివరాత్రికి పకడ్బందీ ఏర్పాట్లు

- అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ బ్యూరో, మార్చ్ 1(జనంసాక్షి):
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతం చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ మేరకు భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. అలాగే హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి అనారోగ్యంతో వచ్చే భక్తులకు మందులు అందజేసి, డాక్టర్స్, స్టాఫ్, 108 వాహనాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. అదే విధంగా భక్తులకు తాగునీరు 24 గంటలు అందించాలన్నారు. ఆలయం లోపల, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. అలాగే నిరంతర అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం 24 గంటలు బస్సులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బావుల వద్ద కంచెలు, పెయింట్ వేసి ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. బెల్ట్ షాపులను మూసివేయాలని పేర్కొన్నారు. చలువ పందిళ్ళు, భక్తుల రద్దీ దృష్ట్యా ప్రసాదం కౌంటర్లు అదనంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే మొత్తం 32 సీసీ కెమెరాలతో బ్రహ్మోత్సవాల పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. వీఐపీ దర్శనాల కోసం ఒక్కరికీ 1000 రూపాయలు చెల్లించాలని అన్నారు. అలాగే ఈ బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా జరగాలని ఆమె కోరారు. అనంతరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఈఓ లక్ష్మీ ప్రసన్న, స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ వెంకన్న, ఏసిపి నర్సయ్య, ఎంపీపీ నాగిరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

- నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై క్రమశిక్షణా చర్యలు
- గంజాయి రవాణా, సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయండి
- అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 1 (జనంసాక్షి) :
కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని, ఇందుకు సంబంధించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఈ మేరకు పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి, పీడీఏస్ బియ్యం అక్రమరవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు సైబర్ నేరగాళ్ళ ఖాతాలలో ఉన్న నగదును ఫుట్ ఆన్ హోల్డ్ లో ఉంచడమైనదని అన్నారు. అట్టి నగదును కోర్టు ద్వారా కొన్ని మార్గనిర్దేశాలతో భాదితులకు అందజేయడం జరిగితుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసులు సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయా లన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.
ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఇ.విజయ్ బాబు,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్,ట్రైనీ విక్రాంత్ సింగ్, డిఎస్పీ లు రెహమాన్, వెంకటేష్, చంద్ర భాను, రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి జిల్లాలోని సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల బందు కలేనా?

గ్రామాలలో సంపూర్ణ బెల్ట్ షాపులు బందు అనేది మాట వరసకేనా?

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల హామీ ఉత్తుత్త దేనా?

మర్రిగూడ, మార్చ్ 1, జనంసాక్షి:
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మునుగోడు నియోజకవర్గంలో సంపూర్ణంగా బెల్ట్ షాపులు బంద్ చేస్తానని ఎన్నికలలో ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది, ఎమ్మెల్యేగా గెలిచి విజయోత్సవ సభలలో పలుమార్లు సంపూర్ణంగా గ్రామాలలో బెల్ట్ షాపులు బంద్ అయ్యాయని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్న మాటలు మాట వరసకేనా అనే విధంగా ఉన్నా యని మర్రిగూడ మండల వాసులు ఆరోపిస్తు న్నారు. పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తూ చేతులు చేతులు దులుపుకుంటు న్నారు,, వైన్స్ నిర్వాహకు లతో కుమ్మక్కై చూసి చూడనట్టుగా వివరిస్తున్నా రని ఆరోపణలు వస్తున్నాయి, గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ వారిని మినహాయించి మిగతా పార్టీల వారిని టార్గెట్ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. గ్రామాలలో బెల్ట్ షాపులు సంపూర్ణంగా బంధు వయాయని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పలుమార్లు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయని పలువురు అంటున్నారు, మర్రిగూడ వైన్స్ నిర్వాహకులు యదేచ్ఛగా గుట్టుచప్పుడు కాకుండా బెల్ట్ షాపులు నిర్వాహకులకు మద్యాన్ని అందిస్తున్నారు, పోలీస్ తనిఖీలలో నిత్యం ఏదో ఒక ఊర్లో మద్యం బాటిళ్లు దొరుకుతూనే ఉన్నాయి, అంటే బెల్ట్ షాపులు మద్యం అమ్మడం ఆగలేదు, గ్రామాలలో సంపూర్ణ బెల్టు షాపులు బందు కలేనా? మర్రిగూడ మండల వైన్స్ నిర్వాహకులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ప్రారంభిస్తాం..

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

ముదిగొండ,మార్చి1(జనంసాక్షి)
ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు. 15 రోజుల్లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ద్వారా నిపుణులైన లెక్చరర్లతో పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ప్రారంభిస్తాం. ప్రశ్నాపత్రాలు లీకులు లేకుండా పారదర్శకంగా ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తాంఏబడ్జెట్ పెట్టే సమయంలో పాదయాత్రలో తనకు ఎదురైన అనుభవాలన్నీ గుర్తుచేసుకొని కేటాయింపులు చేశాను.ఏ డిసెంబర్ 7న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. నాటి నుంచి డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే వడ్డీ మాఫీ చెక్కులను అందించేందుకు భారీ సభ నిర్వహించాలని నిర్ణయించాం. మహిళలను మహాలక్ష్మిలుగా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.ఏ మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహించే మహిళలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలకు బకాయి లేకుండా ప్రతినెల వేతనాలు చెల్లిస్తున్నాం అన్నారు.

చట్టసభల్లో బీసీల వాటా సాధన కోసం మహా పాదయాత్ర

నల్గొండ, మార్చి 01 (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర బీసీ కుల జన గణన బిల్లు పెట్టడం తెలంగాణ బీసీ సమాజం యొక్క పోరాట విజయం ఏదైనా రాష్ట్రంలో ఆయా ప్రభుత్వాల బీసీలకు రిజర్వేషన్ల పెంపు కోసం ప్రయత్నిస్తే వెంటనే సంఘపరివార శక్తులు కోర్టులో కేసులు వేస్తుంటాయి. రాజ్యాంగబద్ధంగా బీసీలకు రిజర్వేషన్ లేకపోవడం వల్ల 60 శాతం ఉన్న బీసీలకు చట్టసభల్లో 15 శాతం ఉంటే పరిమితం చేస్తున్నాయి ఇక మిగతా రంగాలలో ఇదే పరిస్థితి కొనసాగుతుంది సుప్రీంకోర్టు విధించిన 50% రిజర్వేషన్ సీలింగ్ మీద కత్తిలా వేలాడుతూ బీసీ ప్రయోజనాలకు దెబ్బతీస్తుంది జరుగుతున్నది ఏమంటే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా వారికి ఇవ్వబడిన హక్కు కనుక వారి జనాభా పెరుగుదలకు అనుగుణంగా వారి రిజర్వేషన్లు పెంచాల్సి ఉంటుంది. ఒకవేళ ఎస్సీ ఎస్టీ జనాభా పెరిగి 50 శాతానికి చేరుకుంటే ఇప్పుడు సుప్రీంకోర్టు విధించిన సీలింగ్ వల్ల బీసీ రిజర్వేషన్లు సున్నాకు చేరుకుంటాయి. కాబట్టి తెలంగాణ బీసీ బంధువులారా చట్టసభల్లో బీసీ వాటా సాధనకై మార్చి నుండి పండు కోళ్ల సాయన్న ముదిరాజ్ గ్రామం మీరుగోనపల్లి నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఖిలాసపూర్ వరకు జరుగు బీసీ మహా పాదయాత్రను విజయవంతం చేయాలనీ కోరుతున్నాం అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర గౌడ్ అన్నారు.అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొండ రామకృష్ణ రాజు మాట్లాడుతూ గత కాలంలో పాలకులుగా ఉన్న బీసీలను నేటి ప్రజాస్వామ్యంలో, కనీస భాగస్వామ్యం లేకపోవడం ఒక విషాదకర పరిణామం.చట్ట సభలలో వాటతో మాత్రమే బీసీ సంక్షేమ ముడిపడి వుందని, ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సీ ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల, మండలాల బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి..

పెండింగ్ డి.ఏ.లను ప్రకటించాలి..

ఈ కుబేర్లో పెండింగ్ బిల్లులను తక్షణమే జమ చేయాలి..

జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి డిమాండ్..

మధిర మార్చి1.(జనంసాక్షి):
ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న మూడు డి.ఏ.లను తక్షణమే ప్రకటించాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులు అన్నిటిని తక్షణమే జమ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్.యుటి.ఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ రావిరాల లక్ష్మణరావు, మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు ఏ.వినోదరావు, వీరయ్య లు డిమాండ్ చేశారు.ప్రాంతీయ కార్యాలయం మధిర (కామ్రేడ్ వి ఎల్ భవన్) నందు జరిగిన మధిర మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పదోన్నతులు తక్షణమే జరుగుతాయని అంతా ఆశించామని కాని అందుకు భిన్నంగా జాప్యం జరగటం పట్ల ఆందోళన వెళ్ళబుచ్చారు. ఇప్పటికైనా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహణ కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సకాలంలో ప్రకటించాల్సిన డిఏలు, పెండింగ్ బిల్లుల జమ ఆలస్యం అవుతూ ఉండటం శోచనీయమని ఇప్పటికైనా తక్షణమే స్పందించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు. రాజ్యాంగం అందించిన సమాఖ్య విధానానికి భిన్నంగా నూతన విద్యా విధానం 2020 పేరుతో ప్రాథమిక పాఠశాలలో నమోదులు ఆరు సంవత్సరాలు నిండిన తర్వాతనే చేయాలని కేంద్రం ఆదేశించటం ప్రభుత్వ విద్యా రంగంలో విద్యార్థుల నమోదులను తగ్గిస్తుందని ఈ దిశగా ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించాలని వారు కోరారు.ఈ మేరకు ప్రకటన విడుదల చేసిన వారిలో టీఎస్ యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు కస్తూరిబాయి, ఇబ్రహీం, కోశాధికారి చెన్నయ్య, కార్యదర్శులు రాణి, లాల్ అహ్మద్, సాదు సమాధానం, భాస్కర రావు, కొండలరావు, రాజు, రమేష్, కళావతి, సునితలు ఉన్నారు.

మా సారు మాకే కావాలి

వేణుగోపాల్ సార్ బదిలీ పై గ్రామస్తుల ఆగ్రహం

చింతపల్లి మార్చి 01(జనంసాక్షి): చింతపల్లి మండలం నెల్వలపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న హెడ్మాస్టర్ వేణుగోపాల్ పై పంతులమ్మ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో ఆయనను అక్కడి నుండి బదిలీ చేసిన అంశం గ్రామస్తుల ఆగ్రహానికి కారణమైంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్వలపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఒకప్పుడు వందలమంది విద్యార్థులతో కళకళలాడేది.2010 లో ఇక్కడి వచ్చిన టీచర్ పంతులమ్మ పాఠశాల అభివృద్ధి,పిల్లల విద్యా బోధనపై శ్రద్ధ పెట్టకుండా రాజకీయాలు చేస్తూ పాఠశాల ప్రతిష్టను పూర్తిగా దిగజార్చింది. ఆమె ఇక్కడికి బదిలీపై వచ్చినప్పుడు స్కూల్లో 150 మంది విద్యార్థులు ఉండేవారు.2018 వరకు 24మందికి పడిపోయారు. పాఠశాల పరిస్థితిపై గ్రామ పెద్దలు,పేరెంట్స్ ఏదైనా అడిగితే వారిని బయటి వ్యక్తులతో బెదిరిస్తూ,గ్రామ ఉప సర్పంచ్ ఇంటిపైకి కొంతమందిని బయటి వ్యక్తులను పంపి రచ్చ రచ్చ చేసింది.స్కూల్లో పిల్లలకు పాఠాలు చెప్పకుండా రాజకీయాలు చేస్తున్న ఈ పంతులమ్మ మాకొద్దని గ్రామస్తులు అనేకసార్లు విద్యా శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది.చివరికి గ్రామ పెద్దలు పాఠశాల హెడ్మాస్టర్ పై వత్తిడి తెచ్చిశాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరగా, వారి కోరిక మేరకు హెడ్మాస్టర్ వేణుగోపాల్ 2024 ఫిబ్రవరి 2 న ఎంఈఓకు వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.దీనితో ఎంఈఓ ఆమెను 2024 ఫిబ్రవరి 3 ఎంఆర్సీకి రావాలని కోరారు.దీన్ని జీర్ణించుకోలేని టీచర్ మరుసటి రోజు ఫిబ్రవరి 4 సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో హెడ్మాస్టర్ వేణుగోపాల్ పై జిల్లా కలెక్టర్ కి తప్పుడు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ విచారణకు ఆదేశించారు.ఎంక్వైరీ ఆఫీసర్ పాఠశాలకు వచ్చినపుడు గ్రామస్తులంతా మా పాఠశాలకు వేణుగోపాల్ సారు కావాలని ముక్తకంఠంతో మద్దతు తెలుపుతూ టీచర్ చేసే రాజకీయాల వల్లనే బడి ఇలా తయారైందని స్కూల్లో జరిగిన,జరుగుతున్న అంశాలను



వివరించారు. ఏం జరిగిందో ఏమో కానీ,తీరా చూస్తే హెడ్మాస్టర్ నే వేరే పాఠశాలకు బదిలీ చేశారు.దీనితో ఇదెక్కడి న్యాయమంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మా హెడ్మాస్టర్ వేణుగోపాల్ మాకు కావాలని డిమాండ్ చేస్తూ గ్రామం మొత్తం ఏకగ్రీవంగా తీర్మానం చేసి,విద్యా శాఖ అధికారులకు,జిల్లా కలెక్టర్ కి వినతిపత్రాలు సమర్పించారు. ఆ సారు రాకముందు బడి పశువుల కొట్టంలా ఉండేది. మా గ్రామ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ వేణుగోపాల్ రాకముందు పిల్లలు లేక,పశువుల కొట్టంలా ఉండేది.ఆయన ఇక్కడి వచ్చిన తర్వాత గ్రామ పెద్దల,యువకుల సహకారంతో ఇంటింటికీ తిరిగి,పేరెంట్స్ ఒప్పించి,మీ పిల్లలకు సర్కార్ బడిలో ఇంగ్లీష్ మీడియంపెడతానని భరోసా ఇచ్చి,దాతల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేసి,24 మంది పిల్లలున్న సర్కార్ బడిని అందంగా తీర్చిదిద్ది,2019 నుండిఇంగ్లీష్ మీడియంలో పాఠాలు బోధిస్తూ పిల్లల సంఖ్యను 240 కి చేర్చారు. దీనితో "మనఊరు- మనబడి"కింద ఎంపికైంది.పాఠశాల అభివృద్ధికి,విద్యార్థుల ఉన్నతికి కృషి చేసిన హెడ్మాస్టర్ వేణుగోపాల్జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కూడా అందుకున్నారు.ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్న వో పంతులమ్మహెడ్మాస్టర్ వేణుగోపాల్ చేస్తున్న మంచి విధానం నచ్చక,పాఠాలు చెప్పడం చేతకాక,విద్యార్థులు బడిలో విద్యా బుద్ధులు నేర్చుకోవడం ఇష్టం లేక, లేనిపోని రాజకీయాలు చేస్తూ పని చేసే స్టాఫ్ కు సహకరించక,హెడ్మాస్టర్ పై అసత్య ఆరోపణలు చేస్తూ సర్కార్ బడికి సర్వనాశనం చేసేందుకు కంకణం కట్టుకున్నట్లు కనిపిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇలాంటి టీచర్ గత సెప్టెంబర్ 5న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నదని తెలిసి అవాక్కయ్యామని,ఇదెలా సాధ్యమైందని అరా తీస్తే కేవలం రాజకీయ పలుకుబడిని ఉపయోగించి అవార్డ్ తెచ్చుకుందని తెలిసిందనిఎద్దేవా చేస్తున్నారు. ఈ టీచర్ 2010 నుండి ఇదే పాఠశాలలో 14 సంవత్సరాలుగా పనిచేస్తూ ఎన్నోసార్లు ట్రాన్స్ఫర్ అవకాశాలు వచ్చినా వెళ్ళకుండా, బడిలో రాజకీయాలు చేస్తూ,సక్రమంగా పనిచేసే వారికి సహకరించక పోగా గొడవలు పెట్టేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పేరెంట్స్ మీటింగ్స్ పెట్టినప్పుడు ఆమె పద్ధతి మార్చుకోవాలని చెప్పినామార్పు రాకపోవడంతో,ఇక్కడ పనిచేయటం ఇష్టం లేకపోతే వెళ్ళిపోండని చెప్పామని,స్టాఫ్ మధ్య గొడవలు పెడితే విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటుందని చెప్పినావినకకుండా మంత్రి మా బాబాయ్ అవుతాడని, చోటామోటాలీడర్స్ చెపితే వినన,పేరెంట్స్ తో దురుసుగా ప్రవర్తిస్తూ,ఉప సర్పంచ్ భర్త పై గొడవకు పంపి,రాజకీయంచేస్తుంటే ఎంఈఓ ఫిర్యాదు చేశామని,గ్రామస్తుల నిర్ణయం మేరకే హెడ్మాస్టర్ కూడా ఎంఈఓ ఫిర్యాదు చేశారని చెబుతున్నారు.అందుకే ఆమె మా పాఠశాలలో ఉండొద్దని, విద్యార్థులకు చదువు చెప్పే ఉద్దేశ్యం లేక, రాజకీయం పలుకుబడితో పిల్లల చదువును నాశనం చేస్తూ,ఫిర్యాదు చేసిన వారి మీదనే అసత్య ఆరోపణలతో ఫిర్యాదు చేసి బడి ఈ స్థితికి రావటానికి కారణమైన ఝాన్సీలక్ష్మి టీచర్ ను వేరే పాఠశాలకు పంపించాలని, పాఠశాల అభివృద్ధికి పాటుపడుతూ పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో చదువులు చెబుతున్న హెడ్మాస్టర్ వేణుగోపాల్

స్వయంగా జీరో కరెంటు బిల్లు తీసిన

మంత్రి భట్టి విక్రమార్క మల్లు

ముదిగొండ, మార్చి 1 (జనంసాక్షి):
కాంగ్రెస్ పార్టీ ఎన్నికలవేళ ఇచ్చిన హామీల్లో భాగంగా. ఇటీవల సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క లు లాంఛనంగా గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఫిబ్రవరి మాసంలో 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించిన వారికి ఈ మార్చి మాసంలో జీరో వస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయంగా విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం తన మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండల కేంద్రంలో ఇద్దరు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి జీరో బిల్ తీసి గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు సిఎండి వరుణ్ రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ డా.జాకిరుల్లాకు ఇంటర్ నేషనల్ షైనింగ్ అవార్డు

రఘునాధపాలెం,మార్చి1(జనంసాక్షి):
స్థానిక ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా కు జెనిసిస్ అల్టిమా - దుబాయ్ సంస్థ, ఇండియన్ సాలిడారిటీ కౌన్సిల్ తో కలిసి 'ఇంటర్ నేషనల్ షైనింగ్ అవార్డు 'ను అందజేసింది.ఇటీవల దుబాయ్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నారు. విద్య, పరిశోధన, అరబిక్ స్టడీస్, పరిపాలన కు సంబంధించిన అంశాలలో అసామాన ప్రతిభ, విశిష్ట సేవలందించిన సందర్భంగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా కళాశాల లో శుక్రవారం నాడు స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకబ్రృందం ప్రిన్సిపాల్ ను ఘనంగా సన్మానించి,వారి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డా.బి.వి.రెడ్డి, జీవన్ కుమార్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా.బి.వెంకన్న, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.ఎన్.గోపి, జువాలజి విభాగాధిపతి డా.శ్రీనివాసులు, అకడమిక్ కోఆర్డినేటర్ డా.జే.రమేష్ , అటానమస్ కోఆర్డినేటర్ డా.ఎం.సుబ్రమణ్యం, హిందీ విభాగాధిపతి ఏ.సాంబశివరావు, డా.శర్మ,ఇతర విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లాలో సమాచార హక్కు చట్టం బోర్డులను సత్వరమే అన్ని శాఖల్లో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని తహశీల్దార్, ఎంపీడీఓ , మున్సిపల్, జిల్లా కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం- 2005 శాశ్వత బోర్డులను మూడు రోజుల్లో ఏర్పాటు చేయాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు.

ప్రధాని మోదీతో మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు

బిల్ గేట్స్ సమావేశం

- ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న బిల్ గేట్స్
- గురువారం మోదీతో సమావేశం, ఏఐ సహా పలు అంశాలపై చర్చ
- మోదీతో సమావేశం స్ఫూర్తిమంతమని ట్విట్టర్ వేదికగా గేట్స్ వ్యాఖ్య
- సమావేశం అద్భుతంగా సాగిందన్న ప్రధాని మోదీ

ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ గురువారం భారత ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. మోదీతో సమావేశం స్ఫూర్తిమంతమని గేట్స్ అన్నారు. అనేక అంశాలు తమ మధ్య చర్చకు వచ్చినట్టు ట్విట్టర్ వేదికగా తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మహిళల నాయకత్వంలో అభివృద్ధి, వ్యవసాయరంగంలో సృజనాత్మక మార్పులు, ప్రజారోగ్యం, వాతావరణ మార్పులు, భారత్ నుంచి ప్రపంచం నేర్చుకోవాల్సిన అంశాలతో పాటు పలు ఇతర విషయాలు ఇరువురి మధ్య చర్చకు వచ్చాయి.

కాగా, సమావేశం అనంతరం మోదీ కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు. గేట్స్‌తో మీటింగ్ అద్భుతంగా సాగిందని వ్యాఖ్యానించారు. పుడమి పరిరక్షణ, సామాన్యులకు సాధికారత వంటి అనేక అంశాలపై చర్చించామని తెలిపారు. అంతకుమునుపు, గేట్స్ విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్‌తో కూడా సమావేశమయ్యారు. మంగళవారం రాత్రి బిల్ గేట్స్ భారత్‌కు వచ్చిన విషయం తెలిసిందే. బుధవారం తొలుత ఆయన ఒడిసా రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌తో సమావేశమయ్యారు. ఆ తరువాత రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి రాజధాని భువనేశ్వర్‌లోని స్లమ్ ఏరియాలను సందర్శించి అక్కడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని కొన్ని మహిళా స్వయం సహాయక బృందాలతో కూడా గేట్స్ సమావేశమయ్యారు. రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ రెండో కుమారుడు అనంత్ అంబానీ వివాహానికి కూడా గేట్స్ హాజరు కానున్నారని తెలుస్తోంది.

సమీపిస్తున్న ఆర్బీఐ డెడ్‌లైన్..

- పేటీఎం మాతృ సంస్థ కీలక నిర్ణయం
- పేటీఎం పేమెంట్స్ బ్యాంకు కార్యకలాపాల నిలివేతకు మార్చి 15 డెడ్‌లైన్
- ఈ బ్యాంక్‌తో ఒప్పందాలు రద్దు చేసుకోనున్న మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్
- ఆర్బీఐ నిబంధనల మేరకు ఒప్పందాలు రద్దు చేసుకుంటున్నట్టు తాజాగా ప్రకటన

ఆర్బీఐ ఆంక్షల డెడ్‌లైన్ సమీపిస్తున్న తరుణంలో పేటీఎం మాతృసంస్థ వన్97కమ్యూనికేషన్స్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌తో అంతర్గతంగా కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసుకునేందుకు నిర్ణయించినట్టు శుక్రవారం వెల్లడించింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కార్యక్రమాలన్నిటినీ మార్చి 15 లోపు ముగించాలన్న ఆర్బీఐ డెడ్‌లైన్ మేరకు సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. పేటీఎం పేమెంట్స్ బ్యాంకుపై ఆర్బీఐ ఆంక్షల కారణంగా పేటీఎం ఒక్కసారిగా ఇబ్బందుల్లో పడ్డ విషయం తెలిసిందే. పర్యవేక్షణ లోపాలు, నిబంధనల అతిక్రమణ తదితర కారణాలతో ఆర్బీఐ..పేటీఎం పేమెంట్స్ బ్యాంకు కార్యకలాపాలు శాశ్వతంగా ముగించేయాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించి తొలుత ఫిబ్రవరి 29ని డెడ్‌లైన్‌గా విధించిన ఆర్బీఐ ఆ తరువాత కస్టమర్ల సౌకర్యార్థం తుది తేదీని మార్చి 15 వరకూ పొడిగించింది. ఈ సంక్షోభం నేపథ్యంలో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ చైర్మన్ విజయ్ శేఖర్ శర్మ తన పదవి నుంచి తప్పుకున్నారు. ఈ క్రమంలో సంస్థ బోర్డును పునర్వ్యవస్థీకరించారు. బోర్డు డైరెక్టర్లుగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ చైర్మన్ శ్రీనివాసన్ శ్రీధర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దేవేంద్రనాథ్ సారంగి, బ్యాంక్ ఆఫ్ బరోడా మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అశోక్ కుమార్ గార్గ్, మాజీ ఐఏఎస్ అధికారి రజనీ శేఖ్రీ సిబల్ నియమితులయ్యారు. ఇక పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌లో విజయ్‌శేఖర్ శర్మకు 51 శాతం వాటా ఉండగగా, మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్‌కు 41 శాతం వాటా ఉంది.

దూసుకుపోయిన స్టాక్ మార్కెట్లు..

- ఏకంగా 1,245 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 356 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- ఐటీ, టెక్ సూచీలకు నష్టాలు
- 6.46 శాతం లాభపడ్డ టాటా స్టీల్ షేర్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు సరికొత్త రికార్డును సృష్టించాయి. సెన్సెక్స్, నిఫ్టీలు ఆల్ టైమ్ హైకి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూలతలు, అమెరికా ఫెడ్ కీలక వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే అంచనాలు ఇన్వెస్టర్లలో జోష్ ను నింపాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,245 పాయింట్లు లాభపడి 73,745కి చేరుకుంది. నిఫ్టీ 356 పాయింట్లు ఎగబాకి 22,339కి పెరిగింది. మెటల్, కన్స్యూమర్ గూడ్స్, బ్యాంకింగ్ సూచీలు భారీ లాభాలను మూటకట్టుకున్నాయి. ఐటీ, టెక్ సూచీలు నష్టపోయాయి.

బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:
టాటా స్టీల్ (6.46%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (4.46%), ఎల్ అండ్ టీ (4.39%), టైటాన్ (3.73%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (3.44%).

టాప్ లూజర్స్:
హెచ్సీఎల్ టెక్నాలజీస్ (-1.36%), ఇన్ఫోసిస్ (-1.19%), సన్ ఫార్మా (-1.11%), టెక్ మహీంద్రా (-0.36%). అమెరికా డాలరుతో పోలిస్తే మన రూపాయి మారకం విలువ రూ. 82.90గా ఉంది.



ఇండెక్సులు పుంజుకోవడానికి కారణాలివి..

అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో భారత వృద్ధిరేటు 8.4 శాతానికి పెంచుకున్నది. గత ఆరు త్రైమాసికాల్లో శరవేగంగా సాధించిన ప్రగతి ఇది. మాన్యుఫాక్చరింగ్, నిర్మాణ రంగ కార్యకలాపాలు పుంజుకోవడం కలిసి వచ్చింది. జూన్ నెలలో అమెరికా ఫెడ్ రిజర్వు, యూరోపియన్ యూనియన్ సెంట్రల్ బ్యాంక్ రుణ ఖర్చులు తగ్గించనుండడంతో యూరప్ స్టాక్స్ 600 పాయింట్లు పుంజుకున్నది. జపాన్ నిక్కీ 1.9 శాతం పెరిగి తాజా ఆల్ టైం గరిష్టానికి చేరుకున్నాయి. గురువారం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.3,568 కోట్ల విలువైన షేర్లు కొనుగోలు చేస్తే, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.230 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు. గత నెలలో ఇండియన్ ఈక్విటీల్లో విదేశీ ఇన్వెస్టర్లు రూ.5,107 కోట్ల షేర్లు కొనుగోలు చేశారు.

ఇన్‌ఫినిక్స్ నుంచి బడ్జెట్ ఫ్రెండ్లీ ఫోన్ 'ఇన్‌ఫినిక్స్ స్మార్ట్ 8 ప్లస్'

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఇన్‌ఫినిక్స్ తన ఇన్‌ఫినిక్స్ స్మార్ట్ 8 ప్లస్ ఫోన్‌ను శుక్రవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఈ ఫోన్ మ్యాజిక్ రింగ్ ఫీచర్, ఏఐ బ్యాక్ డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ తో వస్తున్నది. ఆండ్రాయిడ్ 13 గో ఎడిషన్ వర్షన్ మీద పని చేస్తుంది. గెలాక్సీ వైట్, షైనీ గోల్డ్, టింబర్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో లభిస్తుందీ ఇన్‌ఫినిక్స్ స్మార్ట్ 8 ప్లస్. 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ.7,999 పలుకుతుంది. ఈ నెల తొమ్మిదో తేదీ నుంచి ఫ్లిప్ కార్ట్ ద్వారా సేల్స్ ప్రారంభం అవుతాయి. సెలెక్టెడ్ బ్యాంక్ కార్డులపై రూ.1000 డిస్కౌంట్ కూడా పొందొచ్చు. ఇన్‌ఫినిక్స్ స్మార్ట్ 8 ప్లస్ ఫోన్.. 180 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తోపాటు 6.6-అంగుళాల హెచ్డీ+ (1612ఐ720 పిక్సెల్స్) డిస్ ప్లే కలిగి ఉంటుంది. 500 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటుంది. 12ఎన్ఎం మీడియాటెక్ హెలియో జీ36 ఎస్వోసీ చిప్ సెట్ కలిగి ఉంటుంది. 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ కలిగి ఉంటుంది. వర్చువల్‌గా మరో 4జీబీ ర్యామ్ పెంచుకోవచ్చు. మైక్రో ఎస్డీ కార్డు సాయంతో 2 టిగా బైట్ల వరకూ స్టోరేజీ కెపాసిటీ పెంచుకోవచ్చు. ఆండ్రాయిడ్ 13 గో ఎడిషన్ బేస్డ్ ఎక్స్ఓఎస్ 13 వర్షన్ మీద ఈ ఫోన్ పని చేస్తుంది. 50-మెగా పిక్సెల్స్ ప్రైమరీ సెన్సర్, క్వాడ్ ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్‌తోపాటు అన్ స్పెసిఫైడ్ ఏఐ బ్యాక్డ్ సెన్సర్ కెమెరా ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా ఉంటుంది. ఆపిల్ ఐ-ఫోన్లలో డైనమిక్ ఐలాండ్ తరహాలో మ్యాజిక్ రింగ్ ఫీచర్ ఉంటుంది.

ఇన్‌ఫినిక్స్ స్మార్ట్ 8 ప్లస్ ఫోన్ 18 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ వస్తుంది. 4జీ వోల్ట్, వై-ఫై, బ్లూటూత్ 5.0, జీపీఎస్, గ్లోనాస్, యూఎస్బీ టైప్-సీ కనెక్టివిటీ కలిగి ఉంటుంది.

ఓపెన్‌ఏఐ సీఈఓ తదితరులపై ఎలన్ మస్క్ కేసు..!

టెస్లా కార్లూ 'ఎక్స్ (మాజీ ట్విట్టర్) అధినేత ఎలన్ మస్క్ ఏం చేసినా సంచలనమే. రెండేండ్ల క్రితం టెక్నాలజీ రంగంలో సంచలనం నెలకొల్పిన చాట్‌బోట్ 'చాట్ జీపీటీ' పేరెంట్ సంస్థ ఓపెన్‌ఏఐ లో పెట్టుబడులు పెట్టారు ఎలన్ మస్క్. నాడు 2015లో మానవులకు లబ్ధి చేకూరుస్తుందన్న పేరుతో ప్రారంభించిన నాన్ ప్రాఫిట్ సంస్థ 'ఓపెన్ ఏఐ'.. తనతో చేసుకున్న కాంట్రాక్ట్ ఒప్పందాలను ఉల్లంఘిస్తున్నదంటూ ఎలన్ మస్క్ ఆరోపణలు గుప్పించారు. ఓపెన్‌ఏఐ శామ్ ఆల్టమన్, తదితరులపై శాన్ ఫ్రాన్సిస్కోలో గురువారం పిటిషన్ దాఖలు చేశారు. గతంలో నాన్ ప్రాఫిట్ సంస్థగా రిజిస్టర్ చేసుకున్న ఓపెన్ ఏఐ' ఇప్పుడు లాభాల స్వీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నదని ఆ పిటిషన్‌లో ఆరోపించారు.ఎలన్ మస్క్ ఆరోపణలపై మైక్రోసాఫ్ట్ గానీ, మైక్రోసాఫ్ట్ గానీ స్పందించేదు.2015లో ఎలన్ మస్క్ సహా వ్యవస్థాపకుడిగా ఓపెన్ ఏఐలో పెట్టుబడులు పెట్టిన, 2018లో నిధులను ఉపసంహరించుకున్నారు.

నెక్ గుడ్ల ధరలు	ఫామ్‌గేట్	డజన్
హైదరాబాద్	₹ 534	₹ 64
వరంగల్	₹ 536	₹ 64

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్
₹63,160 (24 క్యారెట్లు)
₹57,900 (22 క్యారెట్లు)

చెన్నై
₹58,400 (22 క్యారెట్లు)
₹47,540 (18 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹76,200

జగన్ ఉన్నంత కాలం వివేకా హత్య కేసు తేలదు

- దోషులను ఆయనే రక్షిస్తున్నారు
- కూతురు సునీతరెడ్డి ఆరోపణ

న్యూఢిల్లీ,మార్చి1 (జనంసాక్షి) : మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తు ముందుకు సాగడం లేదని కుమార్తె సునీత రెడ్డి మరోమారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఉన్నంత కాలం న్యాయం జరగదని అన్నారు. ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తన తండ్రి మృతిపై కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయం కోసం తాను ఐదేళ్లుగా పోరాడుతున్న పట్టించుకోవడంలేదని, తనకు ప్రజా కోర్టులోనే తీర్పు కావాలని ఆమె కోరారు. నా తండ్రికి న్యాయం జరిగే ప్రజా తీర్పు కావాలని కోరుకుంటున్నాను అని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో హత్య రాజకీయాలు ఎక్కువని, మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే తన తండ్రి హత్య కేసుకు న్యాయం జరగదని ఈ సందర్భంగా ఆమె వాపోయారు. వివేక హత్య కేసులో అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ఉన్నారని వాళ్లను రక్షించే పనిలో జగన్ ఉన్నారని ఆరోపించారు. జగన్ పై ఉన్న 11 కేసులు మాదిరిగా వివేక హత్య కేసు కాకూడదని ఆమె పేర్కొన్నారు. తన అన్న సీఎం జగన్ పాత్ర పైన విచారణ జరగాలని, నిర్దోషి అయితే వదిలేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇదే ప్రభుత్వం మళ్లీ వస్తే ఇంకా కష్టాలేనని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. సాధారణంగా హత్య కేసుల్లో నాలుగైదు రోజుల్లోనే నిందితులు ఎవరన్నది తేలిపోతుందని, వివేకానంద రెడ్డి హత్య కేసులో ఐదేళ్లయిన ఇంకా ఎందుకు తేలడం లేదంటూ ఆమె ప్రశ్నించారు. 2017 ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకానంద రెడ్డి పోటీ చేశారని, ఆయన ఓడించాలని కొందరు ప్రయత్నించారని సునీత ఆరోపించారు. సొంత వాళ్లే మోసం చేయడంతో వివేక ఓడిపోయారని, అయినా నిరాశ చెందకుండా మరింత యాక్టివ్ అయ్యారని సునీత రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. ఎంత ప్రయత్నించినా ఆయన్ని అనగదొక్కలేక పోతున్నామని భయం ప్రత్యర్థుల్లో ఎక్కువైందని, అప్పట్లో తమకు ఇదంతా అర్థం కాలేదని ఆమె వెల్లడించారు. హత్య తర్వాత మార్చి 15, 2019 న మార్చురీ బయట అవినాష్ తన వద్దకు వచ్చారని, రాత్రి 11:30 గంటల వరకు పెదనాన్న తన కోసం ఎన్నికల ప్రచారం చేశారని చెప్పారు. సినిమాల్లో చూపించే విధంగా హంతకులు మన మధ్య ఉంటారని, మనం మాత్రం రియలైజ్ కాలేమని సునీతా రెడ్డి వాపోయారు. వివేకానంద రెడ్డి చంపిన వారిని వదిలిపెడితే ఏమి సందేశం వెళుతుందని, సిబిఐ దర్యాప్తు ఎందుకు త్వరగా పూర్తి కావట్లేదని సునీతా రెడ్డి ఈ సందర్భంగా ప్రశ్నించారు. హత్యా రాజకీయాలు ఉండకూడదని, వంచన, మోసానికి పాల్పడిన మా అన్న పార్టీ వైకాపాకు ఓటు వేయవద్దని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. అవినాష్, భాస్కర రెడ్డిని ఇంకా ఆయన రక్షిస్తూనే ఉన్నారని, ఇదే ప్రభుత్వం మళ్లీ వస్తే ఇంకా కష్టాలు పెరుగుతాయని సునీత రెడ్డి పేర్కొన్నారు. జగన్ పాత్ర పైన విచారణ చేయాలని మరోసారి ఆమె స్పష్టం చేశారు.వివేకానంద రెడ్డి హత్య కేసు కు సంబంధించి సిబిఐ దర్యాప్తునకు వెళ్తామని జగన్ ను అడిగానని, అందుకు ఆయన అంగీకరించలేదన్నారు. సిబిఐ కి వెళ్తే అవినాష్ బిజెపిలోకి వెళ్తారని జగన్ తనతో చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా మీడియా ముఖంగా సునీత వెల్లడించారు. అందుకే తానే వెళ్లి సిబిఐకి ఫిర్యాదు చేసినట్లు వివరించారు. సిబిఐకి వెళ్ళిన తరువాత తనతోపాటు భర్తకు వేధింపులు పెరిగాయని, సిబిఐ పైన కేసులు పెట్టడం మొదలు పెట్టారని ఆరోపించారు. కేసు విచారణ ముందుకు సాగకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టించడంతో పాటు కర్నూలు ఆసుపత్రి దగ్గర ఏం జరిగిందో ప్రజలందరికీ తెలుసని ఈ సందర్భంగా సునీత పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల మద్దతు తీర్పు తనకు కావాలన్నారు. వివేకానంద రెడ్డి కేసు విచారణలో ప్రతి ఒక్కరి సహకారం తనకు కావాలని, ఏపీ ప్రజల మద్దతు ప్రజా తీర్పు తనకు అనుకూలంగా అందించాలని ఆమె కోరారు. నేను ఎక్కడికి వెళ్లినా వివేకా హత్య కేసు గురించే అడుగుతున్నారని, ఈ కేసు పోరాటంలో అండగా నిలిచిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, ఎంపీ రఘురామకృష్ణ రాజుకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు.

ఎయిర్‌ఫోర్స్ విమానంలో సాంకేతిక లోపం

రెండుగంటలపాటు ఆకాశంలో చక్కర్లు

హైదరాబాద్,మార్చి1(జనంసాక్షి) :నగరంలో షాకింగ్ పరిణామం చోటుచేసుకుంది. టెక్నికల్ సమస్య తలెత్తడంతో ఓ విమానం ల్యాండింగ్ సంక్లిష్టంగా మారింది. అయితే దాదాపు అరగంట ఉత్కంఠ తర్వాత విమానం సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. బేగంపేట విమానాశ్రయం పరిసరాల్లో దాదాపు అరగంటపాటు చక్కర్లు కొట్టిన తర్వాత సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానానికి ఈ పరిస్థితి ఎదురైంది. విమానం పైలెట్లు ఎమర్జెన్సీ ల్యాండింగ్ కోసం విశ్వప్రయత్నాలు చేసి చివరికి విజయవంత మయ్యారు. కాగా ల్యాండింగ్ కోసం ప్రయత్నిస్తుండగా టైర్లలో ఈ సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో ఫ్లైట్ ల్యాండింగ్ విషయంలో కొద్దిసేపు ఉత్కంఠ కొనసాగుతోంది.

బిఆర్ఎస్‌కు మరో ఎంపి షాక్

బిజెపిలో చేరిన జహీరాబాద్ ఎంపి పాటిల్

న్యూఢిల్లీ,మార్చి1 (జనంసాక్షి) : పార్లమెంట్ ఎన్నికల ముంగిట బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. గులాబీ పార్టీకు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ రాజీనామా చేశారు. ఇప్పటికే నాగర్ కర్నూలు ఎంపి రాములు బిజెపిలో చేరారు. తాజాగా మరో ఎంపి చేరారు. ఢిల్లీలోని బీజేపీ జాతీయ కార్యాలయంలో కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సమక్షంలో ఎంపీ బీబీ పాటిల్ కాషాయ కండువా కప్పుకున్నారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు పంపించారు. ఆయన బీజేపీలో చేరడంతో సంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 2014, 2019 ఎన్నికల్లో రెండుసార్లు పాటిల్ ఎంపీగా గెలుపొందారు. గత కొంతకాలంగా బీఆర్ఎస్ హై కమాండ్‌పై బీబీపాటిల్ అసంతృప్తితో ఉన్నారు. కేసీఆర్ తీరుపై కూడా ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కాషాయ పార్టీలో చేరితేనే తనకు రాజకీయంగా భవిష్యత్తు ఉంటుందని భావించిన బీబీపాటిల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కాగా.. బీబీ పాటిల్ బీజేపీలో చేరడంపై ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్(ఓఖ ఒజీలీపజీని) స్పందించారు. బీబీ పాటిల్ బీజేపీలో చేరడాన్ని స్వాగతిస్తున్నానని లక్ష్మణ్ అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి మోడల్ నచ్చి నేతలు బీజేపీలో చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నుంచి రోజుకో వికెట్ కోల్పోతుందని చెప్పారు. ఆ పార్టీ రెక్కలు తెగిన పక్షిలా తయారైందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు బయటకు కత్తులు దుస్తున్నట్లు నటిస్తూ బీజేపీ బలోపేతన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. రెండు పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బీజేపీ బలోపేతన్ని అడ్డుకోలేవని చెప్పారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో 17 స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని లక్ష్మణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

విదిశ నుంచి లోక్‌సభ ఎన్నికల బరిలో శివరాజ్ సింగ్ చౌహాన్

న్యూఢిల్లీ :మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌ను విదిశ నుంచి రానున్న లోక్‌సభ ఎన్నికల బరిలో దించేందుకు బీజేపీ కసరత్తు సాగిస్తోంది. ఇక మధ్యప్రదేశ్ నుంచి పార్టీ ప్రముఖ నేతలు జ్యోతిరాదిత్య సింధియా, వీడీ శర్మలను వరుసగా గుణ, ఖజరహో నుంచి పోటీలో నిలిపేందుకు సన్నాహాలు చేపట్టింది. శివరాజ్ సింగ్ చౌహాన్ 2023 వరకూ 15 ఏండ్ల పాటు మధ్యప్రదేశ్ సీఎంగా పనిచేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చినా సీఎంగా నాలుగోసారి శివరాజ్ చౌహాన్‌కు బీజేపీ అగ్ర నాయకత్వం అవకాశం ఇవ్వలేదు. ముఖ్యమంత్రిగా చౌహాన్ స్థానంలో మోహన్ యాదవ్ వైపు మొగ్గుచూపింది.ప్రధాని మోదీ అధ్యక్షతన గురువారం రాత్రి జరిగిన బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో 100 మంది లోక్‌సభ అభ్యర్థులతో కూడిన తొలి జాబితాకు ఆమోద ముద్ర వేశారు. ఇక ఈ జాబితా ప్రకారం ప్రధాని మోదీ వారణాసి నుంచి కేంద్ర హోంమంత్రి గుజరాత్‌లోని గాంధీ నగర్ నుంచి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లక్నో నుంచి పోటీ చేయనున్నారు. ఇక 2019 లోక్‌సభ ఎన్నికల్లో స్వల్ప తేడాతో పార్టీ ఓడిపోయిన స్థానాలకూ ఈ జాబితాలో అభ్యర్థుల పేర్లను వెల్లడించనున్నారు.

జాతీయం అంతర్జాతీయం

షిండే, ఫడ్నవీస్, అజిత్ పవార్‌ను విందుకు

ఆహ్వానించిన శరద్ పవార్

ముంబై: నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్‌చంద్ర పవార్) అధ్యక్షుడు శరద్ పవార్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్‌ను విందు కోసం తన ఇంటికి ఆహ్వానించారు. ఈ మేరకు వారికి ఆహ్వానాలు పంపి అందరినీ ఆశ్చర్యపరిచారు. మార్చి 2న పూణే జిల్లా బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ కాలేజీ ప్రాంగణంలో జాబ్ మేళా జరుగనున్నది. 'నమో మహారోజ్‌గర్ మేళవా' కార్యక్రమానికి సీఎం షిండే, డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్, ఇతర మంత్రులు హాజరుకానున్నారు. కాగా, పార్లమెంట్ సభ్యులమైన తాను, తన కుమార్తె సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి హాజరు కావాలనుకుంటున్నట్లు సీఎం షిండేకు రాసిన లేఖలో శరద్ పవార్ పేర్కొన్నారు. విద్యా ప్రతిష్ఠాన్ అధ్యక్షుడిగా ఆ విద్యా సంస్థ ఆవరణలో సీఎంకు స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. అలాగే కార్యక్రమం తర్వాత బారామతిలోని తన నివాసంలో విందు ఆహ్వానాన్ని అంగీకరించాలని సీఎం షిండ్‌తో పాటు ఫడ్నవీస్, అజిత్ పవార్, ఇతర మంత్రులను ఆ లేఖ ద్వారా కోరారు.

మరోవైపు ఎన్సీపీకి కంచుకోట అయిన బారామతి ఎంపీ స్థానం నుంచి శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే గత కొన్నేళ్లుగా పోటీ చేసి గెలుస్తున్నారు. అయితే ఈసారి ఆ స్థానం నుంచి తన భార్యను పోటీకి దించాలని ఎన్సీపీలో తిరుగుబాటు చేసి షిండే ప్రభుత్వంలో చేరిన అజిత్ పవార్ యోచిస్తున్నారు. ఈ విషయాన్ని బహిరంగంగా ఆయన వెల్లడించారు. ఈ పరిణామాల నేపథ్యంలో శరద్ పవార్ ఈ లేఖ ద్వారా విందు రాజకీయానికి ప్రయత్నిస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కాగా, బిజీ కార్యక్రమాల వల్ల శరద్ పవార్ విందుకు రాలేకపోతున్నట్లు డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ శుక్రవారం తెలిపారు. ఈ మేరకు శరద్ పవార్‌కు ఆయన లేఖ రాశారు.

మళ్లీ బీజేపీనే అధికారంలోకి వస్తే వంటగ్యాస్

రూ.2 వేలకు పెరగొచ్చు : మమతా బెనర్జీ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం మళ్లీ గెలిచి కేంద్రంలో అధికారం చేపడితే.. వంట గ్యాస్ సిలిండర్ల ధర అమాంతం పెరిగిపోతుందని హెచ్చరించారు. సిలిండర్ ధర రూ.2వేల వరకు పెరిగినా ఆశ్చర్యపోనవసరం లేదని వ్యాఖ్యానించారు. దేశంలో సార్వత్రిక ఎన్నికల హడావుడి మొదలైన విషయం తెలిసిందే. కేంద్ర ఎన్నికల సంఘం ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్రంలో వరుసగా రెండు సార్లు అధికారం చేపట్టిన బీజేపీ.. ఇప్పుడు హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాలని ఉవ్విళ్లూరుతోంది. కేంద్రంలో మరోసారి అధికారంలోకి వస్తామని ప్రధాని మోదీ కూడా ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి 400 సీట్లకు పైగానే గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ హ్యాట్రిక్‌పై మమతా బెనర్జీ స్పందించారు. ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. జర్‌గ్రామ

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
02. 03. 2024

ఇసుక లారీలను అడ్డుకున్న ముత్తారం రైతులు

పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు

ముత్తారం(జనంసాక్షి):పంట ధ్వంసమవుతున్నాయని ఆందోళన ముత్తారం మండలంలోని మానేరు నుంచి ఇసుకను తరలిస్తున్న లారీలను ముత్తారం రైతులు మండల కేంద్రం వద్ద శుక్రవారం అడ్డుకున్నారు. ఇసుక లారీల రాకపోకల వల్ల తమ పంట పొలాలు ధ్వంసం అవుతున్నాయని ఆందోళనకు దిగారు. వందలాది ఇసుక లారీలు ఉదయం సాయంత్రం వరకు రాకపోకలు కొనసాగించడంతో రోడ్డుపై ఉన్న దుమ్ము, దూళి లేచి పంట పొలాలపై పడి దిగుబడి రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లారీల ద్వారా ఇసుకను తరలించే సమయంలో కనీసం రోడ్లపై వాటర్ స్ప్రే కూడా చేయించడం లేదని మండిపడ్డారు. రైతులు ఇసుక లారీలను అడ్డుకున్న విషయం తెలుసుకున్న ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు అక్కడికి చేరుకొని రైతులకు నచ్చ జెప్పారు. రోడ్లపై వాటర్‌తో స్ప్రే చేయించాలని ఎస్ఐ మధుసూదన్ రావు ఇసుక క్వారీల గుత్తేదారులకు సూచించారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు. అంతేకాకుండా ఇంటర్మీడియట్ పరీక్షలు రాసేందుకు వెళుతున్న విద్యార్థులు అధిక లారీల వలన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్లడానికి అనేక ఇబ్బంది గురవుతున్నారని. పరీక్ష సమయంలోనైనా విద్యార్థులకు ఇబ్బందులు కలవకుండాలారీలను బందు చేయాలనిడిమాండ్ చేశారు.

బిఆర్ఎస్ సభ్యత్వానికి రుద్రవరం ఎంపీటీసీ రాజీనామా

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 1 (జనంసాక్షి)

వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణస్వామి గౌడ్ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అంటి రాజీనామాను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు అందజేశారు. వేములవాడ అర్బన్ మండల వైస్ చైర్మన్ ఎన్నిక ఈనెల 5 న ఉన్న క్రమంలో ఎంపీటీసీ రాజీనామా చేయడంతో కాంగ్రెస్ అభ్యర్థి వైస్ ఎంపీపీగా అయ్యే అవకాశాలు ఉన్నాయి.

ఎమ్మెల్యే సీఎం పదవి ఒకటేనా!

కేటీఆర్ నీకు దమ్ముంటే కరీంనగర్ లేదా నిజామాబాద్ ఎంపీగా పోటీ చేయాలి .. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సవాల్

జగిత్యాల మార్చి 1(జనంసాక్షి ప్రతినిధి): కేటీఆర్ నీకు దమ్ముంటే నిజామాబాద్ లేక కరీంనగర్ ఎంపీ గా పోటీ చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ సవాల్ చేయడం హాస్యాస్పదమన్నారు శుక్రవారం జగిత్యాల ఇందిరా నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేటర్ కు ఎమ్మెల్యే పదవికి సీఎం పదవికి తేడా తెలియక పోవడం విచారకరమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలిచే అవకాశం లేనప్పుడు నాయకులు మాట్లాడే పద్ధతి మార్చుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పదవికి రాజీనామా చేసి రావాలని కేటీఆర్ సవాల్ విసరడం మిడిమిడి రాజకీయ పోకడలకు నిదర్శనం అన్నారు. తుమ్మిడి హెట్టి వద్ద 160 టీఎంసీల నీరు లభ్యత ఉండగా కిందికి దించడం కోసం మరో నివేదిక ఇచ్చారన్నారు. మేడిగడ్డ సందర్శనతో టిఆర్ఎస్ నాయకులకు జ్ఞానోదయం కలగాలన్నారు. 148 మీటర్ల ఎత్తు బ్యారేజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకుందని ఒక్క లిఫ్టుతో ఎల్లంపల్లి కి నీరు చేరేదని అన్నారు. మేడిగడ్డ పిల్లలు కొంగడం టెక్నికల్ లోపం అని పేర్కొంటున్నారు. నాణ్యత లోపం అని ఒప్పుకోవాలని ఇకనైనా అబద్దాలు ప్రచారం చేయడం మానుకోవాలని కేటీఆర్ కు హితవు చెప్పారు . ఇకనైనా

కేటీఆర్ స్థాయికి తగిన విధంగా మాట్లాడాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హితవు పలికారు. కేటీఆర్ తీరుతో మెదక్ కూడా గెలిచే అవకాశం ఉండదన్నారు.కాంగ్రెస్ కు ఓటు వేస్తే ఇల్లు రాదు పెన్షన్ రాదని ప్రచారం చేశారన్నారు ఉచిత బస్సు రవాణా నూరు శాతం విజయవంతమైందన్నారు ఆడబిడ్డలను గౌరవించడం హిందూ సంప్రదాయం అన్నారు ప్రజా పాలంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ 200 యూనిట్ల కరెంటు మాఫీ వర్తిస్తుందన్నారు రేషన్ కార్డు ఉన్నవారు ఎవరైనా ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకొని వారు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు లేని వారికి రెండు నెలల్లో రేషన్ కార్డు జారీ చేస్తామన్నారు. 500 కే గ్యాస్ సిలిండర్ అమలవుతుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ఇలా కేటాయింపు అమలు చేస్తామన్నారు.ఈ సమావేశంలొ నాయకులు మాజీ మున్సిపల్ చైర్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిరాజుద్దీన్ మన్సూర, బండశంకర్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు

అల్ఫోర్స్‌కు ఒలంపియాడ్లో బంగారు పతకాలు

కరీంనగర్ బ్యూరో, మార్చి 01 (జనంసాక్షి)

విద్యార్థులకు పోటి పరీక్షల పట్ల ఆసక్తి కల్గించాలని, విజయం పొందేటట్లుగా ప్రోత్సాహం అందించాలని తద్వారా వారు వివిధ అంశాలలో నిపుణులు అవుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు అస్ట్రోనమి , సైన్స్ పట్ల అవగాహన కల్పించడమే కాకుండా సంబంధిత విషయాలను తెలియజేయడం ద్వారా పట్టు సాధించవచ్చని విద్యార్థులకు ప్రాథమికంగా వివిధ అంశాల పట్ల పట్టు సాధించేవిధంగా ప్రేరేపించాలని భారతదేశ శ్రీనివాస రామానుజన్ , ఆర్యభట్ట, తదితరుల నుంచి స్ఫూర్తిని పొంది నూతన ఆవిష్కరణలకు ప్రేరణ కల్పించాలని కోరారు. విద్యార్థులకు తరగతిగదుల్లో ప్రతి అంశం గురించి చాలా అవగాహన కల్పిస్తామని విషయాలను తెలియపర్చడం జరుగుతుందని తెలి పారు. పాఠశాలలో ఇచ్చిన ప్రోత్సాహంతో వివిద పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో

ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ వారైన నవార్స్ ఎడ్యుటెక్ వారు నిర్వహించిన అష్టనావి సైన్స్ , మ్యాథ్స్ ఒలంపియాడ్ లో పాఠశాలకు చెందిన కె. సుచిత్ రెడ్డి, 5 వ తరగతి , ఎస్.పి.క్రిష్ణ చైతన్యచ, 6 వ తరగతిలు మొదటి దశలో చాలా అద్భుతంగా రాణించారని రెండవ దశకు కూడా ఎంపికైనారని హర్షం వ్యక్తం చేవారు. ఇద్దరు విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలను సాధించాలని శుభాబినందనలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు చాష్టదండి ఎమ్మెల్యే శంకుస్థాపన

బోయిన్ పల్లి మార్చి 01 (జనంసాక్షి)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం ధోని తడగొండ , బోయినిపల్లి , స్థంభంపల్లి, గుండన్నపల్లి, బూర్గుపల్లి, కోరెం, గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణంకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, ప్రారంభించిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, కనకయ్య అంజయ్య ఎండి బాబు ఎంపిటిసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

గులాం అహ్మద్ హుస్సేన్ సేవలు అభినందనీయం

ఎంఐఎం 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వేలాదిగా తరలిరండి

ఎంఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి అహ్మద్ పాషా ఖాద్రి

కరీంనగర్ బ్యూరో, మార్చి 01 (జనంసాక్షి): నేటి ఎంఐఎం పార్టీ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వేలాదిగా తరలిరావాలని శనివారం ఉదయం 10:30 గంటలకు దారుస్సలామ్ లో ఉండేట్లుగా ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలని ఎంఐఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎంఐఎం 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్ దారుస్సలాంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఎగురవేసే గ్యాస్ బెలూన్ల కార్యక్రమాన్ని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ వైసీ ఆదేశాల మేరకు పాషా ఖాద్రి, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పాషా ఖాద్రీ మాట్లాడుతూ... గత 13 సంవత్సరాలుగా నిరాటంకంగా కరీంనగర్ ఎంఐఎం అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ప్రతి ఏడాదికి రెండుసార్లు, పార్టీ ఆవిర్భావ దినోత్సవంనాడు ఓసారి, జల్సా రహమతుల్ లిల్ ఆలమీన్ (మీలాద్ నబీ) సందర్భంగా మరోసారి, తన సొంత ఖర్చుతో ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయంలో దారుస్సలాం హెడ్ క్వార్టర్ లో, ఈ బెలూన్ ఎగరవేసే కార్యక్రమం ఆనవాయితీగా వస్తుందన్నారు. గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎంపార్టీ పట్ల అంకితభావంతో, అధినేత అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీ పట్ల అమితమైన అభిమానంతో, ఉదార స్వభావాన్ని ప్రదర్శిస్తారని, ఎమ్మెల్యే పాషా ఖాద్రీ సంతోషం వ్యక్తం చేస్తూ.. గులాం అహ్మద్ హుస్సేన్ ను ఈసందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం.. అంకిత భావంతో అహర్నిశలు శ్రమించే వారికి పార్టీలో ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. నేడు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎంఐఎం నాయకులు ఘాలేబ్, ఫహీం, షాకిర్ నహ్దీ, అబ్దుల్లా ఖాన్, షకీలోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ, షాధీముబారక్ చెక్కులు పంపిణీ

గోదావరిఖని, మార్చి 1, (జనంసాక్షి) :కళ్యాణలక్ష్మీ, షాధీముబారక్ చెక్కులను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ లబ్దిదారులకు అందించారు.శుక్రవారం గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు.లబ్ధిదారులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి నెరవేర్చలేదన్నారు. కేవలం మోసపూరిత మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించిందన్నారు. ప్రజలు గమనించే కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వం కట్టబెట్టారని మక్కాన్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల రూపాయల వరకు నిరుపేద కుటుంబాలకు ఆరోగ్యభీమా అందించే విధంగా ప్రణాళికలు రూపొందించిందన్నారు. మిగిలిన నాలుగు గ్యారెంటులను రాబోయే వంద రోజుల్లో తప్పకుండా అమలు చేస్తామని, అలాగే ప్రతినిరుపేద కుటుంబం ఆర్థికభారంతో బాధపడకుండా ఉండేందుకు ఆడపిల్లకు పెళ్లి చేసిన సందర్భంలో త్వరలోనే కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకం కింద 1లక్ష రూపాయలతో పాటు ఒక తులం బంగారం అందజేస్తామని ఈ సందర్భంగా మక్కాన్ తెలిపారు. షాదిముబారక్, కళ్యాణలక్ష్మి పథకం కింద 76 చెక్కులు అందించారు.కళ్యాణలక్ష్మి పథకం కింద అందించే 1,00,116 రూపాయలతో మొత్తం చెక్కుల విలువ సుమారుగా 76,08,816 అక్షరాల డెబ్బయి ఆరు లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల పదహారు రూపాయలు అందజేశారు.అనంతరం లబ్ధిదారులకు భోజన వసతి ఏర్పాటు చేసి స్వయంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామగుండం కార్పొరేషన్ కార్పొరేటర్స్, బీసీ సెల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు, మహిళా విభాగం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు, అలాగే లబ్ధిదారులతో పాటు ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బండి.. నీ పేరు బోగస్ సంజయ్‌గా మార్చుకో..

- బోగస్ మాటలు చెప్పడం నీకు అలవాటై పోయింది
- బ్రహ్మోత్సవాల్లో హాజరుకావాడానికి నీకు ఒక్క నిమిషం తీరిక దొరకలేదా!
- బిఆర్ఎస్ నాయకులు భూకబ్జాలలో జైలుకు వెళ్తుంటే ఎందుకు స్పందించట్లేదు
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, మార్చి 01 (జనంసాక్షి) : అనని మాటలు అన్నట్టు చిత్రీకరించి దేవుని ప్రస్తావన తీసుకువచ్చి బోగస్ మాటలు చెప్పడం బండి సంజయ్ కుమార్ కు అలవాటై పోయిందని అందుకే బోగస్ సంజయ్ కుమార్ గా పేరు మార్చుకుంటే బాగుంటుందని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సూచించారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మంత్రి పొన్నం ప్రభాకర్ అక్షింతల విషయంలో రాముడు ఎక్కడ పుట్టిండనే విషయంలో అనని మాటలను అన్నట్టు సృష్టించిన బండి సంజయ్ కుమార్ మంత్రి అన్నట్టు నిరూపించలేకపోతే వెంటనే క్షమాపణ చెప్పాలని లేకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాముని అక్షింతలు మేమంతా తీసుకొని రాముని ఫోటోతో కూడిన జండాను ఇండ్లపైన పెట్టుకున్నామని కానీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గా రాజకీయ జీవితం ప్రారంభించిన బండి సంజయ్ కుమార్ కు ఆ బ్యాంక్ పక్కన గల స్వయంభు శ్రీలక్ష్మీపద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ఏడు రోజులు జరుగుతే ఒక్క రోజు కూడా వచ్చి దర్శనం చేసుకోవడానికి తీరకదొరుకని భక్తుడివి నువ్వు అని ఎద్దేవా చేశారు.

దేవుని పేరుమీదే రాజకీయ లబ్ది పొందాలని చూడడం కాదు దేవుని పై భక్తిని ప్రదర్శించాలని నరేందర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ కార్పొరేటర్లు , కార్పొరేటర్ల భర్తలు భూకబ్జా కేసులలో అరెస్టయితే ఎందుకు మాట్లాడుతలేరని ప్రశ్నించారు. కరీంనగర్ లో ఎన్ని అక్రమాలు కబ్జాలు జరిగినా గంగుల కమలాకర్ తో ఉన్న చీకటి ఒప్పందంలో భాగంగా ఏరోజు మాట్లాడని మీరు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లు అడిగే అర్హత లేదని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దండి రవీందర్, దన్నా సింగ్, జీడి రమేష్, మెతుకు కాంతయ్య, ఎండి చాంద్, మహాలక్ష్మి, మేకల నర్సయ్య, అస్తపురం రమేష్, ముక్క భాస్కర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, మహమ్మద్ భారీ, బషీర్, కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలోని కీలక పదవుల్లోకి ప్రైవేటు రంగ నిపుణులు

ఈ విధానాన్ని తీసుకొచ్చింది.సాధారణంగా జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు, డిప్యూటీ సెక్రటరీ పోస్టులను ఆలిండియా సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్, ఇతర గ్రూప్-ఏ సర్వీసులకు చెందిన వారితో భర్తీ చేస్తారు. కానీ, ప్రభుత్వ పాలనలో కొత్త ప్రతిభను ప్రవేశపెట్టే ఉద్దేశంతో ప్రభుత్వం 25 మంది ప్రైవేటు నిపుణుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. లేటరల్ ఎంట్రీగా వ్యవహరించే ఈ స్కీమ్‌ను 2018లోనే ప్రవేశపెట్టారు. ప్రభుత్వం తీసుకునే విధానపరమైన నిర్ణయాల్లో వీరు కీలకంగా వ్యవహరిస్తారు.ఈ పథకం కింద 2018లో 10 జాయింట్ సెక్రటరీ ర్యాంకు పోస్టులకు తొలుత దరఖాస్తులు ఆహ్వానించారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకాలు చేపడుతుంది. 2021 అక్టోబర్‌లో మరోసారి యూపీఎస్సీ 31 మందిని సిఫార్సు చేసింది. ఇప్పటివరకు 10 మంది జాయింట్ సెక్రటరీలు, 28 మంది డైరెక్టర్లు/ డిప్యూటీ సెకట్రరీలు కలిసి 38 మంది ప్రభుత్వ విధుల్లో చేరారు. ప్రస్తుతం 33 మంది వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తారు. ఈ విధానంలో ఆయా రంగాల్లో నిష్ణాతులైన ప్రైవేటు రంగానికి చెందిన వ్యక్తులు గానీ, రాష్ట్ర ప్రభుత్వ/ స్వతంత్ర వ్యవస్థలు / పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్‌కు చెందిన వ్యక్తులు గానీ నియమితులు కావొచ్చు.

ఎలివేటేడ్ కారిడార్లకు కేంద్రం అనుమతి

ఉన్న ఈ సమస్యకు పరిష్కారం లభించటంతో ఉత్తర తెలంగాణ దిశగా రవాణా మార్గాల అభివృద్ధికి మార్గం సుగమమైంది, హైదరాబాద్ నుంచి శామీర్‌పేట, హైదరాబాద్ నుంచి మేడ్చల్ దిశగా ట్రాఫిక్ ఇబ్బందులు తొలిగిపోనున్నాయి.

నిమిషం నిబంధన సడలింపు

ఉదయం 9గంటల తర్వాత.. 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులనూ పరీక్షకు అనుమతించాలని నిర్ణయించింది.ఇంటర్ పరీక్షల నిర్వహణలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఎస్ శాంతి కుమారి హెచ్చరించారు. ఇంటర్, పది పరీక్షల నిర్వహణ, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్‌కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 1521 పరీక్షా కేంద్రాల్లో సుమారు 9,80,000 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు సహా ఏ ఉద్యోగి పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్‌లు తీసుకెళ్లరాదని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 28నుంచి మొదలైన ఇంటర్ పరీక్షలు.. మార్చి 19వరకు కొనసాగనున్నాయి.

రైతులకు దన్నుగా నిలవడమే ధ్యేయం

రితేష్ చౌహాన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో రైతు కేంద్రిత విధానాల అమలుకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు

- అనుమతి లేని డ్రోన్, డీజే సౌండ్స్‌పై చర్యలు..
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు

గోదావరిఖని, మార్చి 1, (జనంసాక్షి) : సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధి మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని సీపీ పేర్కొన్నారు.మద్యం సేవించి వీధులు, రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని,మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడతో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞల నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల 1నుంచి వచ్చేనెల 1వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా

కాలపరిమితి పొడగించే అవకాశం ఉందని అన్నారు. ఐపీసీ-188,హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

డీజే, డ్రోన్‌లపై నిషేధాజ్ఞలు పొడగింపు..

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లో డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించామని సీపీ రాజేశ్వరి తెలిపారు.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించామని తెలిపారు.వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్స్ వినియోగిస్తున్నారని, అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపిల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్‌సెట్‌లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ నిషేధాజ్ఞలు నెలరోజులపాటు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావంతో పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.ఐసీపీ-188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

కరీంనగర్‌లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్

కరీంనగర్ బ్యూరో, మార్చి 01 (జనంసాక్షి): ఫెమిలైజేషన్ ఎక్సర్సైజ్ లో భాగంగా కరీంనగర్ కు విచ్చేసిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో శుక్రవారం నాడు కరీంనగర్ టౌన్ డివిజన్ లోని గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చినందు ఆర్ఏఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు, స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. కరీంనగర్

తెలంగాణ చౌక్ నుండి ప్రారంభమైన ఈ ఫ్లాగ్ మార్చ్ గీతాభవన్ నుండి గోదాం గడ్డ , కాశ్మీర్ గడ్డ , రైతు బజార్ వరకు తరువాత కిసాన్ నగర్ , హుస్సేనిపుర ప్రాంతాల్లో కొనసాగింది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సేవలు వినియోగించనున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అడిషనల్ కమాండెంట్ బిస్వ రంజన్ సాహు, అడిషనల్ డీసీపీ సి. రాజు, ఏసీపీ నరేందర్, ఇన్స్పెక్టర్ లు రవీంద్ర రోషన్ (ఆర్.ఏ.ఎఫ్) లలితగోప్ నారాయణ్ (ఆర్.ఏ.ఎఫ్), వెంకటేష్ , శ్రీనివాస్, సురేష్ , ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అజాతశత్రువు... దుద్దిల్ల శ్రీపాదరావు..!

నేడు రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ఆయన జయంతి జయంతి వేడుకలు రవీంద్ర భారతిలో జయంతి ఉత్సవాల్లో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఇతర మంత్రులు, ముఖ్య నేతలు

మంథని, (జనంసాక్షి) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, అజాతశత్రువు, స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 87 వ జయంతి వేడుకలను తొలిసారి నేడు శనివారం రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించనున్నారు. హైదరాబాదు లోని రవీంద్ర భారతిల

చరిత్ర సృష్టించిన ఆస్ట్రేలియా క్రికెటర్!

ఆస్ట్రేలియా వెటరన్ స్పిన్నర్ నాథన్ లయన్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్‌ల్లో అత్యధిక వికెట్లు తీసిన ఏడో బౌలర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు తీయడం ద్వారా నాథన్ లయన్ ఈ ఫీట్ సాధించాడు. ఓవరాల్‌గా 128 టెస్ట్‌ల తన కెరీర్‌లో 521 వికెట్లు సాధించాడు. ఈ క్రమంలో వెస్టిండీస్ దిగ్గజ పేసర్ కోర్ట్‌నీ వాల్ష్(519) రికార్డును అధిగమించాడు. న్యూజిలాండ్ బ్యాటర్ స్కాట్ కుగ్లెజిన్(0)ను ఔట్ చేయడం ద్వారా 520వ వికెట్ మైలు రాయిని అందుకున్న లయన్.. వాల్ష్‌ను వెనక్కినెట్టాడు.

రోహిత్ శర్మలోని ప్రతిభను చూసి కెప్టెన్‌గా ఎంపిక చేశాను

ఇంగ్లండ్‌తో జరుగుతున్నఐదు మ్యాచ్ ల టెస్టు సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసం చేసుకుంది టీమిండియా. అలాగే, స్వదేశంలో అజేయంగా కొనసాగుతోన్న భారత్ జట్టుకు ఇది 17వ టెస్టు సిరీస్ విజయం.దీంతో స్వదేశంలో అత్యధిక టెస్టు సిరీస్‌లు గెలిచిన జట్ల జాబితాలో టీమ్‌ఇండియా ఇప్పుడు 2వ స్థానంలో నిలిచింది. ఇదిలా ఉంటే.. టీమిండియాను విజయపథంలో నడిపించిన కెప్టెన్ రోహిత్ శర్మపై భారత జట్టు మాజీ కెప్టెన్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అదే సమయంలో కోహ్లి తర్వాత రోహిత్‌కి కెప్టెన్సీ ఎందుకు ఇచ్చారో గంగూలీ వెల్లడించాడు. వాస్తవానికి, 2021లో విరాట్ కోహ్లీ కెప్టెన్సీ నుంచి వైదొలిగిన తర్వాత అప్పటి బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ కెప్టెన్సీని రోహిత్ శర్మకు అప్పగించాలని నిర్ణయించుకున్నాడు. అయితే మొదట్లో బోర్డు నిర్ణయం రోహిత్‌కు నచ్చలేదు. అయితే రోహిత్‌ను ఒప్పించడంలో గంగూలీ సక్సెస్ అయ్యాడు. ఆ తర్వాత రోహిత్ టీమ్ ఇండియా కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. ఈ విషయాన్ని గతంలో గంగూలీనే స్వయంగా చెప్పాడు. చారిత్రాత్మక టెస్టు సిరీస్ గెలిచిన తర్వాత రోహిత్‌ని కెప్టెన్‌గా ఎందుకు ఎంపిక చేశారో మరోసారి వెల్లడించాడు గంగూలీ. 'రోహిత్ శర్మలోని ప్రతిభను చూసి అతనిని కెప్టెన్‌గా ఎంపిక చేశాను. ప్రపంచకప్‌లో అతను జట్టును నడిపించిన తీరు అద్భుతం. అతని నాయకత్వంలో జట్టు ఫైనల్స్‌కు చేరుకుంది. ఫైనల్‌లో ఓడిపోయినా వరల్డ్‌కప్‌లో భారత్ అత్యుత్తమ జట్టుగా భావిస్తున్నాను. రోహిత్ నిజంగా గొప్ప కెప్టెన్. కెప్టెన్‌గా కూడా ఎన్నో ఐపీఎల్ ట్రోఫీలు గెలుచుకున్నాడు. ఇప్పుడు ఇంగ్లండ్‌పై సిరీస్ విజయం నన్నేమీ ఆశ్చర్యపర్చ లేదు' అని గంగూలీ చెప్పుకొచ్చాడు. ఇక ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్‌లను సెంట్రల్ కాంట్రాక్ట్ నుండి తొలగించడంపై గంగూలీ స్పందించాడు. 'సెంట్రల్ కాంట్రాక్ట్ పరిధిలో ఉన్న ప్రతి ఆటగాడు ఫస్ట్-క్లాస్ క్రికెట్ ఆడాలి. ఇది భారతదేశంలో క్రికెట్ ప్రాథమిక నిర్మాణం. రంజీల్లో ఇషాన్, శ్రేయస్ అయ్యర్ ఆడకపోవడం నన్ను ఆశ్చర్యపరిచింది. ఇది ఒక ముఖ్యమైన టోర్నమెంట్. అందరూ ఇందులో ఆడాలి. ఈ విషయంలో బీసీసీఐ సరైన నిర్ణయం తీసుకుంది'అని గంగూలీ తెలిపాడు.

ఇంగ్లండ్‌తో ఐదో టెస్ట్ ఆడే భారత తుది జట్టు ప్రకటన

ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసం చేసుకున్న టీమిండియా.. చివరి పోరుకు సిద్ధమైంది. మార్చి 7 నుంచి ధర్మశాల వేదికగా జరగనున్న ఈ ఆఖరి మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది.ఈ సిరీస్‌ను ఓటమితో ప్రారంభించిన టీమిండియా.. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో గెలిచి 3-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇదే జోరులో ఆఖరి మ్యాచ్‌ను కూడా గెలిచి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ 2023-25 పాయింట్స్ టేబుల్‌లో తమ స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాలనుకుంటోంది. మరోవైపు ఆఖరి మ్యాచ్‌లోనైనా విజయం సాధించి గెలుపుతో భారత పర్యటనను ముగించాలని ఇంగ్లండ్ భావిస్తోంది. దాంతో ఆఖరి మ్యాచ్ కూడా రసవత్తరంగా సాగనుంది.చివరి మ్యాచ్‌కు కూడా కేఎల్ రాహుల్ అందుబాటులోకి రాకపోవడం.. గత మ్యాచ్‌కు దూరంగా ఉన్న జస్ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వడంతో టీమిండియా కాంబినేషన్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు తీరిక లేని క్రికెట్ ఆడుతున్న రోహిత్ శర్మకు రెస్ట్ ఇస్తారనే చర్చ నడుస్తోంది. ఒకవేళ రోహిత్ శర్మకు రెస్ట్ ఇస్తే.. వైస్ కెప్టెన్ హోదాలో జస్ప్రీత్ బుమ్రా జట్టును నడిపించనున్నాడు. హిత్ శర్మ స్థానంలో దేవదత్ పడిక్కల్ అరంగేట్రం చేయనున్నాడు. అప్పుడు రజత్ పటీదార్ కూడా తుది జట్టులో కొనసాగనున్నాడు. రోహిత్ శర్మ బరిలోకి దిగితే మాత్రం రజత్ పటీదార్ స్థానంలో దేవదత్ పడిక్కల్ అరంగేట్రం చేసే అవకాశం ఉంది. మిగతా బ్యాటింగ్ ఆర్డర్‌లో పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు. ఈ సిరీస్‌లోనే అరంగేట్రం చేసిన సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ సైతం తుది జట్టులో కొనసాగనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్లుగా జడేజా, అశ్విన్ ఆడనుండగా.. భారత్ ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. ధర్మశాల పిచ్ పేస్‌కు అనుకూలంగా ఉంటుంది. జస్ప్రీత్ బుమ్రా సారథ్యంలో సిరాజ్, ఆకాశ్ దీప్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. అయితే ఆకాశ్ దీప్‌కు ముకేశ్ కుమార్ నుంచి పోటీ ఎదురుకానుంది. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను ఆడిస్తే కుల్దీప్ యాదవ్ జట్టులోకి వస్తాడు. రవీంద్ర జడేజాకు రెస్ట్ ఇవ్వాలని భావిస్తే అక్షర్ పటేల్‌కు అవకాశం దక్కుతుంది.

నేపాల్ వేదికగా జరుగుతున్న ట్రై నేషన్ టీ20 సిరీస్‌లో నెదర్లాండ్స్, నమీబియా మధ్య మ్యాచ్ జరుగుతోంది. తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 247 పరుగులు చేసింది. నెదర్లాండ్స్ తరపున 20 ఏళ్ల బ్యాట్స్‌మెన్ మైకేల్ లెవిట్ సెంచరీ చేశాడు. కేవలం 49 బంతుల్లోనే లెవిట్ తొలి టీ20 సెంచరీ పూర్తి చేశాడు. అంతర్జాతీయ టీ20లో సెంచరీ చేసిన నెదర్లాండ్స్‌కు చెందిన రెండో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. అతనికి ముందు, మాక్స్ ఓ'డౌడ్ కూడా 2021లో మలేషియాపై సెంచరీ సాధించాడు. ఇప్పటి వరకు ఇదే రికార్డుగా నిలిచింది. తాజాగా ఈ ప్లేయర్ దెబ్బకు రికార్డులు మారిపోయాయి. మైఖేల్ లెవిట్ 62 బంతుల్లో 135 పరుగులు చేసి ఔటయ్యాడు. అతను 217 స్ట్రైక్ రేట్ వద్ద పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన ఈ యువ బ్యాట్స్‌మెన్ 11 ఫోర్లు, 10 సిక్సర్లు బాదాడు. అంటే లెవిట్ 21 బంతుల్లో ఏకంగా ఫోర్లు, సిక్సర్లతో 104 పరుగులు చేశాడు. లెవిట్‌తో పాటు, సైబ్రాండ్ ఎంగెల్‌బ్రెచ్ట్ కూడా నెదర్లాండ్స్ తరపున హాఫ్ సెంచరీ చేశాడు. 40 బంతుల్లో 75 పరుగులు చేసి ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఇంగ్లెబ్రెట్ 5 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టాడు. చివరి ఓవర్‌లో తేజ నిడమూరు 3 బంతుల్లో 600 స్ట్రైక్ రేట్‌తో 18 పరుగులు చేశాడు. ఎంగిల్‌బ్రెచ్ట్, లెవిట్ మధ్య రెండో వికెట్‌కు 193 పరుగుల భాగస్వామ్యం ఉంది. 15 పరుగుల స్కోరుపై నెదర్లాండ్స్‌కు తొలి దెబ్బ తగిలింది. కానీ, ఆ తర్వాత లెవిట్, ఇంగ్లెబ్రెట్ లు తుఫాను బ్యాటింగ్ చేసి 18వ ఓవర్లో జట్టు స్కోరును 200 దాటించారు. దీని తర్వాత లెవిట్ తన సెంచరీ పూర్తి చేసి 135 పరుగుల ఇన్నింగ్స్ ఆడి అవుట్ అయ్యాడు. నెదర్లాండ్స్ బ్యాట్స్‌మెన్ సాధించిన అత్యధిక స్కోరు ఇదే కావడం గమనార్హం. కాగా, నెదర్లాండ్స్ 247 పరుగులు చేసింది. టీ20లో జట్టుకు ఇదే అతిపెద్ద స్కోరుగా నిలిచింది.అంతకుముందు, నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో నమీబియా బ్యాట్స్‌మెన్ జాన్ నికోల్ లాఫ్టీ ఈటన్ 36 బంతుల్లో 101 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. టీ20 చరిత్రలో ఇదే ఫాస్టెస్ట్ సెంచరీగా నిలిచింది. ఈ ఇన్నింగ్స్‌లో లాఫ్టీ ఈటన్ 8 సిక్సర్లు, 11 ఫోర్లు కొట్టాడు.

49 బంతుల్లోనే ఊచకోత

కేన్ విలియమ్సన్ డకౌట్

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మధ్య రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభమైంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ వెల్లింగ్టన్ వేదికగా జరుగుతోంది. బేసిన్ రిజర్వ్ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ కేన్ విలియమ్సన్ జీరోకే ఔటయ్యాడు. ఖాతా కూడా తెరవలేకపోయాడు. అతని ఇన్నింగ్స్ కేవలం రెండు బంతుల్లోనే ముగిసింది. విలియమ్సన్ అవుట్ కావడం న్యూజిలాండ్‌కు పెద్ద దెబ్బగా మారింది. ఎందుకంటే కివీస్ జట్టు ప్రధాన బ్యాట్స్‌మన్స్ బ్యాటింగ్‌పైనే ఆధారప డింది. విలియమ్సన్ ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఆడలేదు. అదే సమయంలో అతనికి 12 సంవత్సరాలుగా జరగనిది ఇక్కడ ఎదురైంది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 383 పరుగులు చేసింది. అందుకు కామెరాన్ గ్రీన్ 174 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. కానీ, ఈ స్కోరు ముందు న్యూజిలాండ్ జట్టు తడబడింది. ఆ జట్టులోని టాప్-4 బ్యాట్స్‌మెన్స్ రెండంకె ల స్కోరును కూడా అందుకోలేకపోయారు. న్యూజిలాండ్ మొత్తం స్కోరు 12 పరుగుల వద్ద టామ్ లాథమ్ వికెట్ కోల్పోయినప్పుడు, విలియమ్సన్ మైదానంలోకి వచ్చాడు. ఆయన వచ్చిన తర్వాత టీమ్‌ని టేకోవర్ చేస్తారని పించింది. కానీ, ఇది జరగలేదు. విలియమ్సన్ తన సొంత ఆటగాడి చేతిలో రనౌట్ కావడంతో పెవిలియన్‌కు చేరుకోవాల్సి వచ్చింది. ఆరో ఓవర్ వేయడానికి వచ్చిన మిచెల్ స్టార్క్ బంతిని ఫుల్ లెంగ్త్‌లో వేశాడు. విలియమ్సన్ దానిని మిడ్ ఆఫ్‌లోకి తరలించాడు. విలియమ్సన్ ఒక పరుగు తీసుకోవడానికి ప్రయత్నించాడు. అయితే అవతలి ఎండ్‌లో నిలబడిన విల్ యంగ్, విలియమ్సన్ పిలుపును వినకుండా బంతిని చూడటం ప్రారంభించాడు. విలియమ్సన్ అతడిని ఢీకొట్టాడు. ఇంతలో, లాబుస్చాగ్నే బంతిని అందుకొని స్టంప్‌పై నేరుగా త్రో కొట్టాడు. విలియమ్సన్ తన ఖాతా తెరవడానికి ప్రయత్నించాడు. కానీ రనౌట్ కావడంతో.. 2012 తర్వాత విలియమ్సన్ టెస్టులో తొలిసారి ఇలా ఔటవ్వాల్సి వచ్చింది.

ఓటిటిలోకి వస్తోన్న హనుమాన్

టాలీవుడ్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ హనుమాన్ మహా శివరాత్రి కానుకగా మార్చి 08 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ ఎక్స్‌లో ప్రకటించింది.. తేజ సజ్జా కథా నాయకుడిగా నటించిన ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పటివరకు ఈ చిత్రం రూ.300 కోట్లకు పైగా వసూళ్ళను రాబట్టింది. ఇదిలావుంటే ఈ మూవీ ఎప్పుడు ఓటీటీలోకి వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే వారికి గుడ్ న్యూస్ చెప్పారు మేకర్స్. హనుమాన్ మూవీ తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5 వేదికగా ఈ చిత్రం ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అది అంజనాద్రి అనే ఊహ ప్రాంతం. ఆ వూర్లో హనుమంతు (తేజాసజ్జా) ఒక మామూలు కుర్రాడు. చిన్న చిన్న దొంగత నాలు చేస్తూ సరదాగా కాలం గడిపేస్తుంటాడు. అనుకోని సంఘటనతో హనుమంతుకి కొన్ని అతీత శక్తులు వస్తాయి. ఆ శక్తుల గురించి తెలుసుకున్న మైఖెల్ (వినయ్‌రాయ్) అంజనాద్రి వస్తాడు. హనుమంతు వద్ద శక్తులని తన వశం చేసుకొని ప్రపంచంలోనే అత్యంత శక్తివంతుడు కావాలనుకుంటాడు. మరా ఆ శక్తిని వశం చేసుకోవడానికి మైఖెల్ ఏం చేశాడు? మైఖేల్ వలన అంజనాద్రికి ఎలాంటి ముప్పు వాటిల్లింది ? హనుమంతు మైఖేల్‌ని ఎలా అడ్డురుకున్నా డు ? అనేది తెరపై చూడాలి.మరోవైపు ఈ సినిమాకు సీక్వెల్‌గా 'జై హనుమాన్' రానున్న ట్లు ప్రశాంత్ వర్మ ప్రకటించిన విషయం తెలిసిందే. 'హనుమాన్'కు సీక్వెల్‌గా వస్తున్న 'జై హనుమాన్‌కు సంబంధించి ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్ధమయిపోయిందని ప్రశాంత్ వర్మ వెల్లడించాడు.

కలియుగం పట్టణంలో... కొత్త తరం మూవీ

నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయూషి పటేల్ హీరోహీరోయిన్లుగా 'కలియుగం పట్టణంలో' అనే ఓ డిఫరెంట్ మూవీ రాబోతోంది. కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీకి కథ, డైలాగ్స్ ,స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్ రెడ్డి చూసుకుంటున్నారు. రమాకాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు కలిసి సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. మార్చి 22న రాబోతోన్న ఈ మూవీలో చిత్రా శుక్లా ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. ఇక ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఆ నలుగురు సినిమాలో అప్పడాలు అమ్మి పెట్టడంలో నా గురువుగా ఆరేళ్ల వయసులోనే విశ్వ కార్తికేయ నాతో పాటు నటించాడని.. ఇప్పుడు హీరోగా నటించాడన్నారు. కొత్త పాయింట్‌తో ఈ చిత్రం రాబోతోందని అర్థం అవుతోందని.. కలియుగం పట్టణంలో అనే టైటిలే చాలా వినూత్నంగా ఉందన్నారు. మార్చి 22న ఈ చిత్రం రాబోతోందని.. ఈ సినిమాను పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. డైరెక్టర్ త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ.. 'కలియుగం పట్టణంలో టీజర్ నాకు చూపించారు. నాకు చాలా నచ్చింది. ఏదో చిన్న సినిమాలా అనుకున్నా.. కానీ హై స్టాండర్డ్‌లా అనిపించింది.విశ్వ కార్తికేయ, ఆయుషి జంట చక్కగా ఉంది. ఈ చిత్రం పెద్ద హిట్ ఇవ్వాలి. దర్శక నిర్మాతలకు మంచి పేరు రావాలి.' అని అన్నారు. డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మా కలియుగం పట్టణంలో సినిమాను ఆశీర్వదించడానికి వచ్చిన మీడియాకు థాంక్స్. నా సినిమా టీంకు థాంక్స్. మిగతా విషయాలన్నీ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడతాను' అని అన్నారు.

టోక్యోలో రష్మికకు అపూర్వ స్వాగతం

క్రంచీరోల్ అనిమా అవార్డ్స్'లో భారత్ తరపున పాల్గొనేందుకు స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా జపాన్ రాజధాని టోక్యోకి వెళ్లింది . శనివారం టోక్యోలో ఈ అవార్డ్స్ వేడుక జరగనుంది. గ్లోబల్ ఈవెంట్‌గా జరుగుతున్న ఈ అవార్డ్స్ కార్యక్రమంలో భారతదేశం తరపున రష్మిక రిప్రెజెంట్ చేస్తోంది. ఈ గౌరవం దక్కిన ఏకైక నటిగా రష్మికా మందన్నా రికార్డ్ క్రియేట్ చేసింది. అయితే టోక్యో ఎయిర్ పోర్ట్‌లో ఆమెకు జపాన్ ఫ్యాన్స్ సర్‌ప్రైజింగ్ వెల్కమ్ చెప్పారు. రష్మిక ఫొటోస్‌తో డిజైన్ చేసిన ప్లకార్డులు చూపిస్తూ ఆమెను ఆహ్వానించారు. ఎయిర్ పోర్ట్‌లో అభిమానులు ఇచ్చిన వెల్కమ్‌తో రష్మిక ఆశ్చర్యపోయింది. సర్‌ప్రైజ్ అవు తూ వారికి హాయ్ చెప్పింది. 'పుష్ప, డియర్ కామ్రేడ్' వంటి సినిమాలతో నేషనల్ క్రష్‌గా మాత్రమే కాదు.. గ్లోబల్‌గా రష్మిక అభిమానులను సంపాదించు కుంది. జపాన్‌లోనూ ఆమెకు ఫ్యాన్స్ ఉన్నారు. వారు తనపై చూపిస్తున్న ప్రేమకు పొంగి పోతూ.. రష్మిక తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం రష్మిక మందన్నా 'పు ష్ప 2', 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాలతో పాటు ఓ హిందీ ప్రాజెక్ట్‌లోనూ నటిస్తోంది.

వైమానిక దళ ఆపరేషన్ ఆధారంగా ఆపరేషన్ వాలెంటైన్

తెలుగులో ఎయిర్ ఫోర్స్ యుద్ధం నేపథ్యంలో సినిమాలు ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు వరుణ్ తేజ్ ఈ యుద్ధ నేపథ్యంలో 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చాడు. శక్తి ప్రతాప్ సింగ్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాతో వరుణ్ తేజ్ హిందీలో అరంగేట్రం చేస్తున్నాడు. మానుషి చిల్లర్ ఇందులో కథానాయక. ఈ సినిమాలో హిందీ తెలుగు నటులు మిశ్రమంగా కనిపిస్తారు. అర్జున్ రుద్ర దేవ్ అలియాస్ రుద్ర భారత వైమానిక దళంలో స్క్వాడ్రన్ లీడర్, యుద్ధ పైలట్ కూడా. ధైర్య సాహసాలకు పెట్టింది పేరు, దానివలన అప్పుడప్పుడు పై అధికారులతో చివాట్లు కూడా తింటూ ఉంటాడు. అతని ప్రియురాలు అహన (మానుషి చిల్లర్) రాడార్ ఆపరేటర్ గా వైమానిక దళంలోనే పనిచేస్తూ ఉంటుంది. అర్జున్ ప్రాజెక్ట్ వజ్ర సరిగా పని చేస్తోందో లేదో అని టెస్ట్ చేసే సమయంలో అతని మిత్రుడు (నవదీప్) ని కోల్పోతాడు. ఆ తరువాత పాకిస్తాన్ కి చెందిన టెర్రరిస్టులు భారత సైనికులను తీసుకు వెళుతున్న ట్రక్కులపై దాడి చేస్తారు, ఇందులో 40 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోతారు. దీనికి ప్రతిగా భారత వైమానిక దళం ఒక ఆపరేషన్ ప్లాన్ చేస్తుంది. ఏంటి ఆ ఆపరేషన్, అది ఎలా అమలు చేస్తారు, వజ్ర ప్రాజెక్ట్ నేపథ్యం ఏంటివన్నీ 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమాగా మలిచారు. ఈ కథ నిజ సంఘటనల ఆధారంగా తీసిన కథ.

పుష్ప-2 రోజుకో సంచలన వార్త

సమంత తరహాలో జాన్వీ ఎంట్రీ సాంగ్

పుష్ప-2 గురించి రోజుకోవార్త సంచలనం కలిగిస్తోంది. ఇప్పుడీ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో మరోవార్త సంచలనంగా మారింది. అతిలోక సుందరి తనయ జాన్వీ కపూర్ 'పుష్ప-2'లో మెరవనుందని అంటున్నారు. బన్నీతో ఆడిపాడి అలరించనుందా అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. అధికారిక ప్రకటన రాలేదు కానీ ప్రస్తుతం టాలీవుడ్‌లో ఈ వార్త విపరీతంగా వైరల్ అవుతోంది. 'పుష్ప' సినిమాలో 'ఊ అంటావా మావా...' అంటూ పాట ఎంత ఊపు ఊపిందో తెలిసిందే. అందులో సమంత చేసిన అందాల సందడి అంతా ఇంతా కాదు. 'పుష్ప 2'లో కూడా ఆ తరహాలోనే ఓ ప్రత్యేక గీతం ఉంటుందని మొదటి నుంచి టాక్ నడుస్తోంది. ఇప్పటిదాకా పలువురి బాలీవుడ్ తారల పేర్లు వినిపించాయి. తాజాగా జాన్వీ కపూర్ పేరు బలంగా వినిపిస్తోంది. పుష్పరాజ్ పక్కన జాన్వీ కాలు కదపడానికి రెడీ అవుతోందని తెలుస్తోంది. మరి ఈ ప్రత్యేక గీతంలో ఆడి పాడడానికి సై అన్నారా? లేదా అన్న విషయంపై ఇంకా ఎలాంటి స్పష్టత లేదు. ఇప్పటికే జాన్వీ తెలుగులో రెండు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. ఎన్టీఆర్ 'దేవర' చిత్రంతోపాటు రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో కూడా జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోన్న సంగతి తెలిసిందే! చరణ్ సినిమా వేసవిలో ప్రారంభం కానుంది. 'పుష్ప 2'లో ప్రత్యేక గీతానికి జాన్వీ 'ఊ' అంటే టాలీవుడ్ స్టార్స్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు అర్జున్‌లతో కలిసి నటించిన కథానాయిక అవుతుంది జాన్వీ.

విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశు రాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ అప్‌డేట్ ఇచ్చాడు విజయ్ దేవరకొండ. త్వరలోనే టీజర్ రానుంది అంటూ ఎక్స్‌లో రాసుకోచ్చాడు. ఇక ఈ సినిమాలో కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవకొండ ఇందులో కనిపించను న్నారు. కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్, సంగీతం: గోపీ సుందర్. విజయ్ దేవర కొండ మరోవైపు జెర్సీ ఫేం గౌతమ్ తిన్న నూరి డైరెక్షన్‌లో కూడా నటించనున్నాడు పోలీస్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోందగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
02 మార్చి 2024

కార్యకర్తలను వేధిస్తే ఊరుకోం

- అధికారం శాశ్వతం కాదు.. పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించాలి
- జై తెలంగాణ అని నినాదం చేస్తే థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా..?
- పోలీసుల తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం

పరకాల, మార్చి 1 (జనంసాక్షి) : బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు వేధిస్తే ఊరుకోబోమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. పరకాల ఘటనలో గాయపడిన పార్టీ కార్యకర్తలను ఇవాళ చలో మేడిగడ్డ కు వెళుతున్న సందర్భంగా మార్గమధ్యలో కలిసి కేటీఆర్ పరామర్శించారు. పరకాలలో జై తెలంగాణ అన్నందుకు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసుల తీరుపైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పరకాల ఘటనలో గాయపడిన పార్టీ కార్యకర్తలను ఇవాళ చలో మేడిగడ్డ కు వెళుతున్న సందర్భంగా మార్గమధ్యలో కలిసి పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు ఇంత దారుణంగా వ్యవహరించడంపై మండిపడ్డారు. వెంటనే జిల్లా ఎస్పీ అంబర్నాతో ఫోన్ లో మాట్లాడారు. కొంతమంది స్థానిక పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ.. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని తప్పుబట్టారు. కార్యకర్తలను పోలీసు స్టేషన్లకు పిలిపించి వేధిస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోబోమని స్పష్టంచేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని... పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఉద్యమంలో ఇలాంటి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడ్డ పార్టీ మనదని గుర్తుచేశారు. స్థానిక పోలీస్ అధికారిని సస్పెండ్ చేసినా, పార్టీ కార్యకర్తలపైన పోలీసుల దమనకాండ ఆగడం లేదని ఈ సందర్భంగా పరకాల నేతలు కేటిఆర్ దృష్టికి తీసుకొచ్చారు. పరకాలలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షగట్టిన పోలీసులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. ఢిల్లీ వరకు వెళతామని, న్యాయస్థానాలతోపాటు మానవహక్కుల సంఘాలను ఆశ్రయించి వారిపై చర్యలు తీసుకునే వరకూ పోరాటం కొనసాగిస్తామని కేటిఆర్ స్పష్టంచేశారు. పరకాల వంటి సంఘటనలు రాష్ట్రంలో ఎక్కడ పునరావృతమైనా పార్టీ యంత్రాంగం చూస్తూ ఊరుకోబోదమని కేటిఆర్ స్పష్టంచేశారు.

బీఆర్ఎస్ వ్యూహాత్మక విమర్శలు

- తెలంగాణకు బిజెపి చేసిందేమీ లేదన్న వాదన

హైదరాబాద్, మార్చి1 (జనంసాక్షి) : బిజెపి, కాంగ్రెస్‌ల విషయంలో అధికార బిఆర్ఎస్ దూకుడుగా ముందుకు సాగుతోంది. ఈ రెండు పార్టీలను పార్లమెంట్ ఎన్నికల్లో తక్కువ చేసి గెలవాలన్న లక్ష్యంతో సాగుతోంది. పోయిన ఇమేజ్ కాపాడుకోవాలంటే పార్లమెంటులో సీట్లు గెలవాలి. తఇటీవల అవకాశం దొరికితే ఈ రెండు పార్టీలపై విరుచుకు పడుతోంది. అందుకే వాటిని లక్ష్యంగా చేసుకుని మాటల తూటాలు పేల్చుతోంది. కేంద్రం తెలంగాణకు ఏం చేయలేదన్న విమర్శలకు పదను పెట్టింది. 15 లక్షల నగదు.. ఉద్యోగాల భర్తీ ఏమైందని టీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. పనిలో పనిగా ఉద్యోగాల భర్తీపైనే ఎక్కువ ఫోకస్ పెట్టిన గులాబీ దళం బిజెపికి సవాల్ విసురుతోంది. విమర్శలకంటే తమహయాంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రచారం చేస్తున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేసిందీ వివరిస్తున్నారు. అలాగే బీజేపీని లక్ష్యంగా చేసుకుని వేడి పెంచుతున్నారు. విభజన చట్టంలో ప్రస్తావించిన హామీల అమలుపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. వీరందరికీ ఒకటే సమాధానంగా అభివృద్ధి మంత్రాన్ని వల్లె వేస్తున్నారు బిఆర్ఎస్ నేతలు. కేంద్రంలో రాబోయేది సంకీర్ణ యుగమేనని అందులో బిఆర్ఎస్ పాత్ర గొప్పగా ఉండబోతుందని ఆ పార్టీ నేతలు మరోమారు ఇప్పుడు చెబుతున్నారు. కేంద్రంలో రానున్నది సంకీర్ణ ప్రభుత్వమేనన్నారు. బిఆర్ఎస్ దేశంలో కేంద్రంలో కీలక భూమిక పోషిస్తామంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సంకీర్ణ ప్రభుత్వాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గత 25 ఏళ్లుగా కాంగ్రెస్‌కు కేంద్రంలో మెజార్టీ లేదన్నారు. రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్ ఢిల్లీలో చక్రం తిప్పబోతున్నట్లు పార్లమెంట్ ఎన్నికల వేళ పేర్కొన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన హక్కులు, నిధులను సాధించాలంటే ఢిల్లీలో మన బలం చూపించాలనీ పేర్కొన్నారు. మన బలం తెలిసి చక్రం తిప్పగలుగు తామనీ, రాష్ట్ర ప్రయోజనాలు సాధించగలమని పేర్కొన్నారు. కేంద్రంలో మార్పు అన్నది రాజ్యాధికారం కోసమో, పదవుల కోసమో కాదని, దేశ అభ్యున్నతి కోసం అని చెప్పారు. కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టులకు అనుమతుల కోసం అనేక సార్లు కేంద్ర మంత్రులు, అధికారులను కలిశామని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయం వల్ల తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోదా రాలేదని విమర్శించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ టీఆర్ఎస్‌ను గెలిపించుకొని పార్టీని మరింత బలోపేతం చేసుకునే దిశగా కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుందని అన్నారు.

బీసీ ఓవర్సీస్ స్కాలర్షిప్ నిధులు విడుదల చేయాలి

- స్కాలర్‌షిప్‌ల సంఖ్యను పెంచాలి
- టెట్ పరీక్షలు నిర్వహించాలి
- ఫీ రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి రాజ్యసభ సభ్యులు వినతి

హైదరాబాద్, మార్చి 1 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డితో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య శుక్రవారం ప్రజా భవన్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థుల పలు అంశాలపై రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నా రెడ్డికి ఆర్ కృష్ణయ్య వినతి పత్రాలను అందజేశారు. బీసీ విద్యార్థులకు అందజేస్తున్న విదేశీ విద్య స్కాలర్షిప్ సంఖ్యను 300 నుంచి కనీసం 1000 మందికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన చిన్నారెడ్డిని కోరారు. బీసీ ఓవర్సీస్ స్కాలర్షిప్ మంజూరై విదేశాల్లో ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు నిధులను వెంటనే విడుదల చేయాలని ఆర్ కృష్ణయ్య కోరారు. 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసేందుకు డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో బీ.ఇడీ, డీ.ఇడీ పూర్తిచేసిన దాదాపు నాలుగు లక్షల మంది విద్యార్థులకు టెట్ పరీక్షలు నిర్వహించాలని, అందుకు నోటిఫికేషన్ జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన చిన్నారెడ్డిని కోరారు. టెట్ పరీక్ష పాస్ అయితే తప్ప డీఎస్సీ పరీక్షకు అర్హత ఉండదని ఆయన గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఈబీసీ విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం మంజూరు చేయడం లేదని, దీంతో విద్యార్థులకు సొంతంగా ఫీజులు చెల్లించాలని కాలేజీల యాజమాన్యాలు ఒత్తిడి పెంచుతూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆర్ కృష్ణయ్య రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. గత మూడేళ్లుగా పెండింగ్లో ఉన్న 4000 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయించేందుకు చర్యలు తీసుకోవాలని చిన్నారెడ్డిని కృష్ణయ్య కోరారు. ఈ భేటీలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, అనంతయ్య, రాజేందర్, రామకృష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రోజుకు 2.35 లక్షల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాలి

- మాసాంతానికి వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 700 లక్షల టన్నులను అధిగమించాలి
- అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో సంస్థ చైర్మన్, ఎండి ఎన్. బలరాం సమీక్ష
- మూడేళ్ల తర్వాత ఏరియాల జీఎంలతో ప్రత్యక్ష సమావేశం

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

2023- 2024 ఆర్థిక సంవత్సరంలో చివరి నెల అయిన మార్చిలో రోజుకు కనీసం 2.35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే పరిమాణంలో బొగ్గు రవాణా జరపాలని ,తద్వారా ఈ మాసాంతానికి 700 లక్షల టన్నుల వార్షిక లక్ష్యాన్ని అధిగమించాలని సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరాం కోరారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఆయన శుక్రవారం సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్షను నిర్వహించారు. కరోనా కారణంగా మూడేళ్లుగా కేవలం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్న ఈ సమీక్ష సమావేశాలను, ఈసారి కొత్త చైర్మన్ ఆధ్వర్యం లో ఏరియా జీఎంలను హైదరాబాద్‌కు పిలిపించి ప్రత్యక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం లో ఆయన ప్రతి ఏరియా జనరల్ మేనేజర్‌తో సునిశిత సమీక్షను నిర్వహించారు. ఆ ఏరియాలో లక్ష్యాల సాధనకు గల ఇబ్బందులను డైరెక్టర్ల సమక్షంలో చర్చించి తక్షణ పరిష్కార మార్గాలు సూచించారు. ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, రవాణాను సాధించడానికి ప్రతి ఏరియా జిఎం తన కింది అధికారులతోనూ, ఓవర్ బర్డెన్ యజమానులతో సమీక్షిస్తూ, సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆర్థిక సంవత్సరంలో ఇది చివరి నెల అయినందువల్ల ప్రతిరోజు ప్రతి షిఫ్ట్ ఎంతో విలువైందని ఆయన పేర్కొన్నారు.తాను, సంస్థ డైరెక్టర్లు ఎప్పుడు అందుబాటులో ఉంటామని , బొగ్గు ఉత్పత్తి రవాణాకు సంబంధించి ఎటువంటి ఆటంకాలు,అవాంతరాలు లేకుండా సాఫీగా సాగేలా చూడాలని కోరారు. మొత్తం 12 ఏరియాల్లో మణుగూరు, కొత్తగూడెం, ఇల్లెందు ,బెల్లంపల్లి ఏరియాలు లక్ష్యాలు అధిగమించి ముందుకు పోవడంపై ఆయన అభినందనలు తెలియజేస్తూ ఇతర ఏరియాలు కూడా తమ వంతు కృషి చేసి వార్షిక లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు.

గత యేడాదికన్నా భేష్!!!

గత ఏడాది ఇదే కాలంతో పోల్చి చూసినట్లయితే సింగరేణి సంస్థ చాలా మెరుగైనవృద్ధిని కనపరిచిందన్నారు. గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయానికి 601 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయగా ఈ ఏడాది 4.3 శాతం వృద్ధితో ఫిబ్రవరి చివరి నాటికి 627 లక్షల టన్నుల ఉత్పత్తి చేశామని, అలాగే గత ఆర్థిక సంవత్సరం 600 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపగా ఈ ఆర్థిక సంవత్సరంలో 5 శాతం వృద్ధితో ఇప్పటివరకు 631 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిపామన్నారు. ఓవర్ బర్డెన్ తొలగింపులో గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలానికి 371 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించగా ఈ ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి చివరి నాటికి 2.7% వృద్ధితో 381 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించడం జరిగిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్ మరియు పర్సనల్) ఎన్ వి కె శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి.వెంకటేశ్వర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (మార్కెటింగ్) జే .ఆల్విన్ జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎం.సురేష్ జనరల్ మేనేజర్ (సిపిపి) జె.సురేష్, జనరల్ మేనేజర్ (ఎన్విరాన్మెంట్) జేవియల్ గణపతి, జనరల్ మేనేజర్, (మార్కెటింగ్) దేవేందర్, జనరల్ మేనేజర్ (పిపి) సాయిబాబా, జనరల్ మేనేజర్ (ఓసిమైన్స్) డివిఎస్ సూర్యనారాయణ రాజు, జనరల్ మేనేజర్ (సిహెచ్ పి స్) సిహెచ్ నవీన్ కుమార్ ఇంకా కార్పొరేట్ నుంచి వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

దశాబ్ది బీఆర్ఎస్ పాలనలో

తెలంగాణ రాష్ట్రం శతాబ్ది వెనక్కి..

- ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను చక్కబిద్దుతున్నాం
- ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నాం
- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ
- మంత్రి కొండా సురేఖకు అడుగడుగునా జన నీరాజనం

వరంగల్ ఈస్ట్, మార్చి 1 (జనంసాక్షి) : దశాబ్ది బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం శతాబ్ది వెనక్కి వెళ్లిందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఆరోపించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం 19 వ డివిజన్ లోని భగత్ సింగ్ నగర్‌లో ప్రజల హర్షధ్వానాల మధ్య 200 యూనిట్ల ఉచిత్ విద్యుత్, రూ.500 కే గ్యాస్ సిలిండర్ పథకాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టుకుంటూ, ఇచ్చిన హామీలను ఒక్కోటిగా అమలు చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రస్థానాన్ని సాగిస్తున్నదని తెలిపారు. ఆరు గ్యారంటీల ద్వారా ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేడు మరో రెండు పథకాలను ప్రారంభించుకున్నామని మంత్రి తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో అరిగోసను అనుభవించిన ప్రజలు తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తేనే తమ బతుకులు బాగుపడతాయని, ఇందిరమ్మ రాజ్యం వస్తుందనే ధీమాతో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండో రోజే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతూ ప్రజా సంక్షేమం పట్ల చిత్తశుద్ధిని చాటుకున్నదని అన్నారు. తొమ్మిదిన్నరేళ్ళ కాలంలో బిఆర్ఎస్ పార్టీ సాధించలేనిది, రెండు నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ సాధించి చూపించడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక మిగతా పథకాలు ఎప్పుడు అమలు చేస్తారంటూ ప్రజల్ని తప్పుదోవ పట్టించి, పబ్బం గడుపుకోవాలనే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి కోట్లు గడించి, నిరుపేదల జీవితాలను బుగ్గిపాలు చేసిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినట్లేనని, బిఆర్ఎస్ వాళ్ళు బిజెపి అమ్ముడుపోయారనే విషయాన్ని ప్రజలు గమనించాలని హెచ్చరించారు. మేడిగడ్డ ప్రాజెక్టు వ్యవహారంలో బిఆర్ఎస్ నాయకుల తీరు హాస్యాస్పదంగా ఉన్నదని, ప్రజలు వాళ్ళ వేషాలు గమనిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లక్షల కోట్ల రూపాయల కుంభకోణం జరిగి ప్రజాధనం దుర్వినియోగం అయినా, ఒప్పుకోకుండా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ ప్రజల దృష్టిలో ఇంకా చులకన అవుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయుకుడు కెటిఆర్ కు అధికారంలో ఉన్నప్పుడు కండ్లు నెత్తికెక్కి, ఇప్పుడే కండ్ల ముందు మేడిగడ్డ కూలిపోతున్నా తప్పుడు నివేదికలిస్తున్నారంటూ ఇంకా ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీ అమల్లో భాగంగా మిగతా గ్యారంటీలను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి స్పష్టం చేశారు. సోనియా గాంధీ గారి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అహరహం ప్రజా సంక్షేమానికై నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని, వారి జీవితాలను సుసంపన్నం చేసే దిశగా పథకాలను రూపొందించి, అమలు చేస్తున్నదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యాచరణకు సహకారం అందివ్వాలని మంత్రి కొండా సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రాజెక్టులపై కాంగ్రెస్ నేతలకు అవగాహన లేదు

- పిల్లర్లు కుంగితే రిపేర్లు చేయించుకోవాలి: పొన్నాల

హైదరాబాద్, మార్చి 1 (జనంసాక్షి) : కాంగ్రెస్ నాయకులకు ప్రాజెక్టులపై కనీస అవగాహన లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పొన్నాల లక్ష్మయ్య అన్నారు. రాజకీయ లబ్ది కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై అర్ధసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఆ ప్రాజెక్టుతోనే నేడు అనేక జిల్లాలు సస్యశ్యామలమయ్యాయని చెప్పారు. పిల్లర్లు కుంగడం వంటి చిన్న ఘటన జరిగితే మరమత్తు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో అనే ప్రాజెక్టులు నిర్మించినప్పుడు కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయన్నారు. అప్పటికప్పుడు వాటిని మరమ్మతులు చేశారు కానీ రాజకీయాలు చేయలేదని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొడతారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం బరాజ్‌లపై ప్రభుత్వం చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల బృందం మేడిగడ్డను సందర్శించనుంది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి పార్టీ ఎమ్మెల్యేలు, శాసనమండలి, పార్లమెంట్ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు ప్రత్యేక బస్సుల్లో మేడిగడ్డకు బయల్దేరారు. వారితోపాటు సాగునీటిరంగ నిపుణులు కూడా ఉన్నారు. మేడిగడ్డ పరిశీలన తర్వాత అన్నారం బరాజీని పరిశీలించనున్నారు. అన్నారం వద్ద పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బరాజ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టనున్నారు. ప్రజలకు వాస్తవాలను వివరించనున్నారు.

ప్రత్యేకహోదాపై జెడి పోరుబాట

- చలో సెక్రటేరియట్‌ను అడ్డుకున్న పోలీసులు

అమరావతి, మార్చి 1 (జనంసాక్షి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం జై భారత్ నేషనల్ పార్టీ పోరుబాట పట్టింది. ఏపీకి ప్రత్యేక హోదా కోసం అఖిలపక్షం వేయాలని, ఢిల్లీ తీసుకెళ్లాలని సీఎం జగన్‌ను డిమాండ్ చేసింది. సీఎం జగన్ ఇంటిని ముట్టడించేందుకు జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ, ప్రత్యేక హోదా సాధన సమితి నేత చలసాని శ్రీనివాస్ ప్రయత్నించారు. జేడీ లక్ష్మీనారాయణ, చలసాని శ్రీనివాస్‌ను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జేడీ అనుచరులు, పోలీసుల మధ్య వాగ్వివాదం జరిగింది. ఆ తర్వాత జేడీ లక్ష్మీనారాయణ, చలసాని శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి మంగళగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గతంలో సీబీఐ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న సమయంలో జగన్‌కు జేడీ లక్ష్మీనారాయణ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జేడీ లక్ష్మీనారాయణను ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు అవుతుందని, ఇప్పటివరకు హోదా సాధించలేదని జేడీ లక్ష్మీ నారాయణ మండిపడ్డారు. రాష్ట్రానికి హోదా సాధించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం అయ్యిందని విరుచుకుపడ్డారు. హోదా కోసం అఖిలపక్షం వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని జేడీ లక్ష్మీనారాయణ కోరారు. టీడీపీ, జనసేన, కమ్యునిస్టులు అందరం కలిసి ఢిల్లీ వెళదామని, ఏపీకి హోదా కావాలని తాను ప్రధాని మోదీని అడుగుతానని జేడీ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు.

లాస్యనందిత రోడ్డు ప్రమాదం కేసులో

టిప్పర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్న పోలీసులు

హైదరాబాద్, మార్చి1 (జనంసాక్షి) : కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదం కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. గత నెల 23వ తేదీ తెల్లవారుజామున పటాన్‌చెరు సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో లాస్య ప్రయాణిస్తున్న కారు రోడ్డు పక్కన ఉన్న రెయిలింగ్‌ను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన లాస్య.. ఘటనా స్థలంలోనే మృతి చెందారు. అయితే, ఆమె ప్రయాణిస్తున్న కారు ముందుగా టిప్పర్‌ను ఢీకొని ఆ తర్వాత రోడ్డు పక్కన ఉన్న రెయిలింగ్‌ను ఢీకొన్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. తాజాగా, ఓఆర్ఆర్‌పై ఆమె వాహనాన్ని ఢీకొన్న టిప్పర్‌ను పటాన్‌చెరు పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలిలో రికార్డయిన సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఆ టిప్పర్‌ను గుర్తించి, సీజ్ చేశారు. దానిని నడిపిన డ్రైవర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లాస్య కారును ఆమె పీఏ ఆకాశ్.. నిద్రమత్తులో నడిపినట్టు తెలుస్తుంది. ముందుగా టిప్పర్.. కారును ఢకొొందా లేదా కారు టిప్పర్‌ను వెనక నుంచి ఢీకొట్టడం వల్ల ప్రమాదం జరిగిందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు లోతుగా విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105